RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 20.05.2024 | సంపుటి : 10 సంచిక : 311 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







శరతులు వర్తిస్తాయి

## మంత్రివర్గ సమావేశానికి

# ఈసీ అనుమతి



తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారు

నేడు మధ్యాహ్నం 3గంటలకు నిర్వహణ

అత్యవసర విషయాలపై మాత్రమే చర్చించాలి

- జూన్ 4వ తేదీ లోపు చేపట్టాల్సిన అంశాలపై మాత్రమే నిర్ణయాలు
- లోక్‌సభ ఎన్నికలతో సంబంధం ఉన్న అధికారులు హాజరుకావొద్దు
- భేటీకి షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన ఎలక్షన్ కమిషన్



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ భేటీకి ముహూర్తం ఖరారైంది. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ భేటీకి ఎన్నికల సంఘం(ఈసీ) అనుమతి ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారమే మంత్రివర్గ భేటీ నిర్వహించాల్సి ఉండగా.. ఈసీ అనుమతి ఇవ్వలేదు. దీంతో సమావేశాన్ని వాయిదా వేశారు.ఆదివారం మధ్యాహ్నం షరతులతో కూడిన అనుమతి లభించింది. జూన్ 4లోపు చేయాల్సిన అత్యవసర విషయాలపై మాత్రమే చర్చించాలని.. రైతు రుణమాఫీ, ఉమ్మడి రాజధాని అంశాలపై చర్చించవద్దని ఈసీ పేర్కొంది. ఈ మేరకు సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.కాగా అంతకుముందు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహణకు ఎన్నికల సంఘం(ఈసీ) షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. జూన్ 4లోపు చేయాల్సిన అత్యవసర విషయాలపై మాత్రమే చర్చించాలని..రైతు రుణమాఫీ, ఉమ్మడి రాజధాని అంశాలపై చర్చించవద్దని పేర్కొంది. రాష్ట్ర సచివాలయంలో శనివారం జరగాల్సిన మంత్రిమండలి సమావేశం వాయిదా పడిన విషయం తెలిసిందే.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శనివారం సమావేశంలో పాల్గొనేం దుకు సచివాలయానికి వచ్చి మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎదురు చూసినా ఈసీ నుంచి అనుమతి రాలేదు. దీంతో రాత్రి 7 గంటలకు సమావేశం

మిగతా 2లో..

## ఐదో విడత లోక్‌సభ ఎన్నికలకు

# సర్వం సిద్ధం

ఆరు రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాల్లో పోలింగ్

బరిలో 695మంది అభ్యర్థులు • ఎన్నికల బరిలో మహామహులు



న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల ఐదో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఇందు కోసం కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఐదో విడతలో ఉత్తర్‌ప్రదేశ్‌లో 14 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మహారాష్ట్రలో 13, బిహార్‌లో 5, జమ్మూకశ్మీర్, లద్ధాఖ్‌లో చెరొకటి, ఝార్ఖండ్ 3, ఒడిశా 5, బంగాల్‌లో 7 లోక్‌సభ స్థానాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు.ఐదో విడతలో పలువురు కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బీజేపీ అగ్రనాయకులు రాజ్?నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పీయూష్ గోయల్, ఒఎఖ అధినేత చిరాగ్ సహా పలువురు అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుం టున్నారు. రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే రాయ్‌బరేలీలో పోటీ చేస్తున్నారు. 1999 నుంచి అక్కడ హస్తం పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తూ వచ్చారు. 2004 నుంచి 2024 వరకూ రాయ్‌బరేలీ నుంచి ప్రాతినిధ్యం వహించిన సోనియా గాంధీ ఈసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఫలితంగా ఆ స్థానంలో ఆమె కుమారుడు రాహుల్ పోటీకి దిగారు. వయనాడ్ సిట్టింగ్ ఎంపీ అయిన రాహుల్ అక్కడి నుంచి రెండోసారి బరిలో ఉన్నారు.బీజేపీ సీనియర్ నేత, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లఖ్‌నవూ నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో విజయభేరి మోగించారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రవిదాస్ మెహ్రోత్రా రాజ్‌నాథ్‌తో తలపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మరో కంచుకోట అయిన అమేథీని 2019 ఎన్నికల్లో బద్దలుకొట్టిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ రెండోసారి అక్కడి నుంచి పోటీలో ఉన్నారు. గాంధీ కుటుంబానికి సన్నిహితునిగా ముద్రపడిన కిషోరీలాల్ శర్మ ఈసారి కాంగ్రెస్ తరపున అమేథీలో పోటీ చేస్తున్నారు. ౖఖ నుంచి నన్నే సింగ్ చౌహాన్ బరిలో ఉన్నారు. ఐదో విడతలో అందరి దృష్టిని

మిగతా 2లో..

## మళ్లీ కరోనా కలకలం



విజృంభిస్తున్న మహమ్మారి

మాస్క్ ధరించాలంటున్న ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ (జనంసాక్షి):కొన్ని నెలలుగా కొవిడ్ శాంతించింది. తాజాగా మరోసారి విజృంభిస్తున్నది. రోజు రోజుకు కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల వ్యర్థ నీటిలో కొవిడ్ ఆనవాళ్లను గుర్తించారు. ఈ విషయాన్ని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ నివేదిక వెల్లడించింది. దీనికి 'ఫ్లిర్ట్' నామకరణం చేశారు. అమెరికా, సింగపూర్ సహా అనేక దేశాల్లో ఈ కొత్త

మిగతా 10లో..

## ఆప్‌ను అంతమొందించేందుకు

# మోదీ కుట్ర

అందుకోసమే 'ఆపరేషన్ ఝాడు'

బీజేపీ కార్యాలయ ముట్టడి ర్యాలీలో కేజ్రీవాల్



దిల్లీ(జనంసాక్షి): భాజపా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలపై ఆమ్‌ఆద్మీపార్టీ కన్వీనర్, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆప్ నేతలను అరెస్టు చేసి జైళ్లకు పంపించేందుకు 'ఆపరేషన్ ఝాడు' కార్యక్రమాన్ని మొదలుపెట్టారని ఆరోపించారు.బిభవ్ కుమార్ అరెస్టుకు నిరసనగా భాజపా ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించేందుకు పార్టీ కార్యకర్తలతో బయలుదేరిన వేళ కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు."ఆమ్‌ఆద్మీ పార్టీని మట్టికరిపించాలని ప్రధాని నిర్ణయించుకున్నారు. ఆప్ గురించి విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఆప్‌ను ముప్పుగా భావిస్తోన్న భాజపా.. నాకు బెయిల్ వచ్చినప్పటి నుంచి ఆపరేషన్ ఝాడు పేరుతో కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఆప్ నేతల అరెస్టులు, పార్టీ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేయడం, ఆప్ కార్యాలయాలను మూసివేయించడం వంటివి అందులో భాగమే" అని కేజ్రీవాల్ ఆరోపించారు. భాజపా కార్యాలయాన్ని ముట్టడించేందుకు

మిగతా 2లో..

## బీజేపీని గద్దెదింపేందుకు

# సిద్ధం



అందుకోసం కాంగ్రెస్-ఎస్పీ శ్రేణులు సమరోత్సాహంతో ఉన్నాయి: రాహుల్ గాంధీ

ప్రయాగ్‌రాజ్ (జనంసాక్షి):కాంగ్రెస్-ఎస్పీ కూటమికి యూపీ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాయ్‌బరేలి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ అన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. కాంగ్రెస్-ఎస్పీ కూటమిని ఆశీర్వదించేందుకు పెద్దసంఖ్యలో ఇరు పార్టీల కార్యకర్తలు ఇక్కడకి తంరలివచ్చారని అన్నారు.పోలింగ్ కేంద్రాల్లో బీజేపీ- ఆరెస్సెస్ కార్యకర్తల దౌర్జన్యాలను నిలువరించి పార్టీ అభ్యర్థిని 5 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచేలా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. బీజేపీని మట్టికరిపించేందుకు సమరోత్సాహంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి ఉజ్వల్ రమణ్ సింగ్‌ను భారీ మెజారిటీతో విజయం సాధించేలా పార్టీ శ్రేణులు శ్రమించాలని కోరారు. ఇక కాంగ్రెస్, ఎస్పీ సహా విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే వారసత్వ పన్ను విధించి ప్రజల ఆస్తుల్లో సగాన్ని ముస్లింలకు పంచివేస్తారని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ అన్నారు.అయోధ్యలో 500 ఏండ్ల తర్వాత రామాలయం నిర్మాణం చేసుకున్నామని,

మిగతా 2లో..



# చల్లని కబురు

అండమాన్‌ను తాకిన నైరుతి.. 31న కేరళకు..

2024లో సాధారణ స్థాయిలోనే వర్షాలు

తెలంగాణలో మరో 3 రోజుల పాటు వర్షాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): నైరుతి రుతుపవనాలు నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ- ఐఎండీ ప్రకటించింది. మాల్దీవులు సహా నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ ప్రాంతాలను ఆదివారం తాకాయని వెల్లడించింది. మే 31వ తేదీకి నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకనున్నట్లు మరోసారి అంచనా వేసింది.భారత

మిగతా 2లో..

## రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వర్షం

పిడుగుపాటుకు ముగ్గురి మృతి



## కుప్పకూలిన ఇరాన్ అధ్యక్షుడి హెలికాప్టర్

ప్రతికూల వాతావరణమే కారణం

అజర్‌బైజాన్(జనంసాక్షి): ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ప్రయాణిస్తోన్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే అది కూలిపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్‌లోని జోల్ఫా సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ఆ సమయంలో

మిగతా 2లో..



కరోనా తరువాత

## రాయ్‌బరేలీని సోనియా ఒక్కసారైనా సందర్శించారా!



అక్కడి కార్యకర్తల సమస్యలు పట్టని కాంగ్రెస్

ఇప్పుడెలా రాహుల్ కోసం ఓట్లడుగుతున్నారు?

ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ విమర్శలు

జంషెడ్‌పూర్(జనంసాక్షి): కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలీ నుంచి ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీకి దిగడంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. తన కుమారుడి కోసం ఆ ప్రాంత ప్రజలను ఓట్లు అడిగిన సోనియా గాంధీ పై విమర్శలు గుప్పించారు. ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. "సోనియా గాంధీ రాయ్‌బరేలీని వదిలి వెళ్లిపోయారు. కొవిడ్

మిగతా 2లో..

## కొంపముంచిన పుల్వామా దాడి

ఘటన తర్వాత భారత్‌తో వాణిజ్య బంధం తెగిపోయింది :పాకిస్తాన్

ఇస్లామాబాద్(జనంసాక్షి): పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాక్ దిగుమతులపై భారత్ అధిక సుంకాలు విధించడం ప్రారంభించిందని ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దర్ తెలిపారు. అందుకే ఇరు దేశాల మధ్య వాణిజ్య బంధం నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆ దేశ నేషనల్

మిగతా 2లో..



రేపిస్టు రేవణ్ణపై

## అరెస్ట్ వారెంట్

బెంగళూరు(జనంసాక్షి): మహిళలపై లైంగిక దౌర్జన్య ఆరోపణలు ఎదుర్కొంటున్న హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది.ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక న్యాయస్థానం వారెంట్ జారీ చేసింది. ఈ కేసుపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ముందు వి చారణకు హాజరు కాకపోవటంతో

మిగతా 2లో..





## పదేళ్ల మోదీ పాలనలో దేశానికి పెద్దగా ఒరిగిందేమీ లేదు

- సామాన్యుడు ఇంకా పేదవాడయ్యాడు
- పట్టభద్రులారా ఆలోచించి ఓటు వేయండి
- బీఆరెస్సే తెలంగాణ భవిష్యత్ : కేటీఆర్

భువనగిరి(జనంసాక్షి): వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి విజయం కోసం కృషి చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు.భువనగిరిలోని సాయి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు."ఓటు వేసే ముందు పార్టీతో పాటు అభ్యర్థి గుణగణాలనూ పరిశీలించండి. తెలంగాణలో ఇప్పటి వరకు జరిగిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భారాస విజయం సాధించింది. మేం గుడి పేరుతో ఓట్లు అడగలేదు. ప్రాజెక్టులు కట్టాం.. వాటికి దేవుళ్ల పేర్లు పెట్టాం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మూడు మెడికల్ కళాశాలలు ఇచ్చాం. అసెంబ్లీ ఎన్నికల్లో

మిగతా 2లో..



# బీజేపీని గద్దెదింపేందుకు సిద్ధం

అయితే కాంగ్రెస్, ఎస్పీలు యాత్రా స్థలాలను పట్టించుకుంటాయా అని ఆయన ప్రశ్నించారు. ఇది వారి అజెండాలో కూడా లేదని అన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో యోగి ఆదిత్యానాథ్ మాట్లాడారు. పాకిస్తాన్‌కు మేలు చేయడం, ఉగ్రవాదులకు ఆహ్వానం పలకడం, హిందూ విశ్వాసాలతో చెలగాటమాడటం, పేదల ఆస్తులు కొల్లగొట్టడమే వారి అజెండా అని ఆరోపించారు.

## రాయ్‌బరేలీని సోనియా ఒక్కసారైనా సందర్శించారా!

తర్వాత ఆమె తన నియోజకవర్గాన్ని ఒక్కసారి కూడా సందర్శించలేదు. ప్రస్తుతం తన కుమారుడిని రాయ్‌బరేలీ ప్రజల చేతుల్లో పెడుతున్నానంటూ.. ఓట్లు అడుగుతున్నారు. ఇక్కడ పోటీలో దింపడానికి ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ అభివృద్ధి కోసం పని చేసిన ఒక్క కార్యకర్త కూడా మీకు కనిపించలేదా? వారంతా (గాంధీ కుటుంబం) ఈ స్థానాన్ని తమ కుటుంబ ఆస్తిగా భావిస్తున్నారు" అని మోదీ విమర్శలు గుప్పించారు. వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. ఆ తర్వాత రాయ్‌బరేలీ నుంచి సిద్ధమవ్వడంపై ప్రధాని మండిపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ యువరాజ్ వయనాడ్ నుంచి ఇప్పుడు రాయ్‌బరేలీకి పారిపోయారని ఎద్దేవా చేశారు. "స్కూలుకు వెళ్లే ఎనిమిదేళ్ల పిల్లాడు.. తన తండ్రి అక్కడ చదువుకున్నప్పటికీ.. అలా చెప్పుకోడు. రాయ్‌బరేలీ వెళ్లిన రాహుల్ మాత్రం ఇది తన తల్లిది అని చెబుతూ తిరుగుతున్నారు. ఈ కుటుంబ నేపథ్యం ఉన్నవారు ఎంపీ స్థానాలకు వీలునామా రాస్తున్నారు. ఇలాంటి కుటుంబ పార్టీల నుంచి ఝార్ఖండ్‌ను కాపాడాలి" అని పిలుపునిచ్చారు.

# ఈసికి అంత ధైర్యం లేదు

### ప్రధాని మోదీ ఉల్లంఘనలపై చర్యలకు ఆదేశించకపోవడంపై సీతారాం ఏచూరి ఆగ్రహం



**దిల్లీ(జనంసాక్షి):** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రధాని మోదీ పదే పదే ఉల్లంఘిస్తున్నారని, వాటిపై తాము పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎన్నికల సంఘం (ఈసీ) చర్యలు తీసుకోవడం లేదంటూ సీపీఎం తీవ్ర స్థాయిలో ఆక్షేపించింది.తప్పు చేసిన వ్యక్తులు ఉన్నత పదవుల్లో ఉన్నవారైనా సరే ధైర్యంగా చర్యలు తీసుకునే డీఎన్‌ఏ ప్రస్తుత ఈసీలో లేదంటూ విమర్శించింది. 'ఇండియా కూటమి అధికారంలోకి వస్తే సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్‌లు అయోధ్య రామాలయాన్ని బుల్డోజ్ చేస్తాయ'ంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా పరిగణించాలని కోరుతూ తాము ఫిర్యాదు చేశామని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. ఇలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని సీతారాం ఏచూరి మండిపడ్డారు.

# పార్లమెంటు భద్రత ఇకపై 'సీఐఎస్‌ఎఫ్' చేతుల్లోకి..

**దిల్లీ(జనంసాక్షి):** పార్లమెంటు సమగ్ర భద్రత బాధ్యతలు ఇక పూర్తిస్థాయిలో 'సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ నిర్వహించనుంది. సీఐఎస్‌ఎఫ్ ఉగ్రవాద నిరోధక భద్రత విభాగానికి చెందిన 3300 మందికిపైగా సిబ్బంది సోమవారం నుంచి విధులు నిర్వహించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు సీఆర్పీఎఫ్‌కు చెందిన పార్లమెంట్ డ్యూటీ గ్రూప్ (ఖఆఉ), దిల్లీ పోలీస్, పార్లమెంటు సెక్యూరిటీ స్టాఫ్ (ఖూూ)లు పార్లమెంటు భవన సముదాయంలో ఉమ్మడిగా ఈ బాధ్యతలు నిర్వహించాయి.గతేడాది డిసెంబరులో శీతాకాల సమావేశాల సమయంలో పార్లమెంటులో అలజడి ఘటన తీవ్ర కలకలం రేపడంతో స్థానికంగా భద్రతపై అనేక సందేహాలు తలెత్తాయి. దీంతో కాంప్లెక్స్‌లో సమగ్ర భద్రత బాధ్యతలను సీఐఎస్‌ఎఫ్‌కు అప్పగించాలని కేంద్రం నిర్ణయించింది.

# మంత్రి వర్గసమావేశానికి ఈసీ అనుమతి

వాయిదా వేసి వెళ్లిపోయారు. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలు, జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల నిర్వహణ, రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతుండగా.. పునర్విభజన చట్టంలో ఇప్పటివరకు ఏపీ, తెలంగాణల మధ్య పెండింగ్‌లో ఉన్న అంశాలను మంత్రిమండలి భేటీలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కానీ, ఈసీ తాజా ఆదేశాలతో పలు అంశాలపై చర్చ ఉండబోదని తెలుస్తోంది.అయితే అత్యవసర విషయాలపై మాత్రమే చర్చించాలని షరతులు విధిస్తూ సమావేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూన్ 4వ తేదీ లోపు చేపట్టాల్సిన అత్యవసర అంశాలపై మాత్రమే చర్చించాలని కేంద్ర ఎన్నికల సంఘం షరతు విధించింది. అలాగే ఏజెండాలోని రైతు రుణమాఫీ, హైదరాబాద్ ఉమ్మడి రాజధానికి సంబంధించిన అంశాలను జూన్? 4వ తేదీ వరకు పక్కన పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న అధికారులు కేబినెట్ భేటీకి హాజరుకావద్దని ఆదేశించింది. రైతు రుణమాఫీ, ఏపీ-తెలంగాణ మధ్య విభజన అంశాలతో పాటు ధాన్యం కొనుగోళ్లు,ఖరీఫ్ పంటల ప్రణాళిక, ఇంకా రైతులకు సంబంధించిన అనేక అంశాలు, పాఠశాల విద్యాసంవత్సరం ప్రారంభానికి సన్నాహకాలపైన శనివారం కేబినెట్? సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. అలాగే మరోవైపు జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల నిర్వహణపై కూడా సీఎం చర్చించాలని చూశారు. అయితే సార్వత్రిక ఎన్నికల కోడ్, వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో మంత్రిమండలి సమావేశ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం ఈసీని కోరింది. ఈసీ నుంచి అనుమతి వస్తుందని భావించి శనివారం రాత్రి 7 గంటల వరకు సీఎం రేవంత్? రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు సచివాలయంలోనే వేచి చూశారు. కానీ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కేబినెట్? భేటీని వాయిదా వేశారు. సోమవారం వరకు ఈసీ స్పందించకపోతే దిల్లీకి వెళ్లి కలవాలని సీఎం రేవంత్? రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కేబినెట్? సమావేశానికి షరతులతో కూడిన అనుమతిని ఇస్తూ నేడు కేంద్ర ఎన్నికల కమిషన్ గ్రీన్? సిగ్నల్? ఇచ్చింది. ఈ నేపథ్యంలో కేబినెట్ సమావేశం ఎప్పుడనేది రేపటిలోగా తెలిసే అవకాశముంది. –

# ఐదో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

ఆకర్షిస్తున్న మరో నియోజకవర్గం నార్త్ ముంబయి. బీజేపీకి కంచుకోటగా భావించే ఈ స్థానంలో కేంద్రమంత్రి పియూష్ గోయల్ బరిలో ఉన్నారు. గత రెండు ఎన్నికల్లో గోపాల్ శెట్టి కమలం పార్టీ తరఫున గెలుపొందారు. కాంగ్రెస్ తరఫున భూషణ్ పాటిల్ పోటీ చేస్తున్నారు. ముంబయి నార్త్ సెంట్రల్‌లో బీజేపీ నుంచి ప్రముఖ లాయర్ ఉజ్వల్ నిఖమ్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ తరఫున వర్ష గైక్వాడ్ ఆయనతో తలపడుతున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లా నుంచి పోటీ చేస్తున్నారు. జమ్ముకశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి ఫయాజ్ అహ్మద్ మీర్ అబ్దుల్లాకు పోటీగా బరిలో నిలిచారు.సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఇప్పటివరకు 379 లోక్‌సభ స్థానాల్లో పూర్తయింది. ఐదో విడతలో 49 నియోజకవర్గాలకు సోమవారం పోలింగ్ జరగనుంది. ఆరో విడత ఈనెల 25న, ఏడో విడత పోలింగ్ జూన్ ఒకటిన జరగనుండగా జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.




# చల్లని కబురు



వాతవరణ శాఖ ప్రకారం, కేరళలో రుతుపవనాలు ప్రవేశించే సమయం గత 150 సంవత్సరాలుగా మారుతూనే ఉంది. మొదటిసారి ముందుగా 1918లో మే 11నే ప్రవేశించాయి. అత్యంత ఆలస్యంగా 1972 జూన్ 18న ప్రవేశించాయి. ఇక గతేడాది జూన్? 8న, 2022లో మే 29న, 2021లో జూన్? 3న, 2020లో జూన్?1న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి.అయితే ఈ ఏడాది సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుందని ఇటీవల ఐఎండీ అంచనా వేసింది. దీర్ఘకాల సగటు ఒఖంతో పోలిస్తే వచ్చే రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని తెలిపింది. వచ్చే సీజన్‌లో ఒఖం 87 సెంటీమీటర్లగా అంచనా వేసింది. లానినా పరిస్థితులు వర్షాలకు అనుకూలంగా ఉండడం వల్ల ఆగస్టు-సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది.వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. 1951 నుంచి 2023 వరకు ఎల్ నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్?లో 9 సార్లు సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని తెలిపింది. లానినా ప్రభావంతో ఈసారి ఆగస్టు-సెప్టెంబరు కాలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు కావొచ్చని పేర్కొంది. అందుకు అనుగుణంగానే రుతుపవనాల కదలిక ఉందని తెలిపింది.మరోవైపు దేశంలో సాధారణ వర్షపాతం నమోదు అవుతుందని ప్రైవేట్ వాతావరణ సంస్థ ఇటీవలే అంచనా వేసింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నాలుగు నెలలకు దీర్ఘ కాల సగటు 868.6 మిమీలో 102 శాతం వర్షపాతం నమోదు అవుతుందని చెప్పింది.తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.నైరుతి రుతుపవనాలు ఈరోజు మాల్దీవులులో కొంత వరకు, కోమరిన్ ప్రాంతంలో కొంతమేర, దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాల వరకు విస్తరించాయని వాతావరణ కేంద్రం సంచాలకులు వివరించారు. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో కొనసాగిన ఆవర్తనం ఈరోజు బలహీన పడిందని పేర్కొన్నారు.



# రాష్ట్రంలో పలుచోట్ల వర్షం..

**– పిడుగుపాటుకు ముగ్గురి మృతి**

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో పలు చోట్ల వర్షం కురుస్తోంది. వికారాబాద్ జిల్లాలోని యాలాల మండలం పరిధిలో రెండు చోట్ల పిడుగులు పడటంతో ముగ్గురు మృత్యువాత పడ్డారు.జంటుపల్లిలో పిడుగుపడి శ్రీనివాస్, లక్ష్మమ్మ మృతి చెందారు. బెన్నూరులో వెంకప్ప ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు సికింద్రాబాద్ పరిధిలోని బేగంపేట, ప్యారడైజ్, చిలకలగూడ, అల్వాల్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, జవహర్‌నగర్, సుచిత్ర, జీడీమెట్ల, కొంపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది

## కుప్పకూలిన ఇరాన్ అధ్యక్షుడి హెలికాప్టర్

రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌తోపాటు కాన్వాయ్‌లో మరో రెండు హెలికాప్టర్లు ఉన్నట్లు తెలిపింది. అధ్యక్షుడితోపాటు విదేశాంగ మంత్రి హోసేన్ అమిరాబ్దొల్లాహియన్, తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్స్ గవర్నర్, ఇతర అధికారులు ప్రయాణిస్తున్నట్లు చెప్పింది. ఒక స్థానిక అధికారి అది కూలినట్లు పేర్కొనగా.. దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన లేదు. సహాయక బృందాలు ఘటనాస్థలానికి బయల్దేరాయని, అయితే.. భారీ వర్షం, గాలులతో అక్కడ ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం.

## రేపిస్టు రేవణ్ణపై అరెస్ట్ వారెంట్

అధికారులు కోర్టును ఆశ్రయించారు.మూడు వారాలుగా పరారీలో ఉన్న ప్రజ్వల్ జర్మనీ నుంచి లండన్‌కు రైల్లో వెళ్లాడని సిట్ ధ్రువీకరించుకుంది. ఇప్పటికే పలుసార్లు భారత్‌కు టికెట్లు బుక్ చేసుకొని రద్దు చేసుకున్నట్లు గుర్తించింది. దీంతో చేసేది లేక కోర్టును ఆశ్రయించి సిట్ అరెస్టు వారెంటును జారీ చేసింది. ఇప్పటికే ప్రజ్వల్‌పై ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు జారీ అయిన విషయం తెలిసిందే. ఆయన్ని మరింత కట్టడి చేసేందుకు బ్యాంక్ ఖాతాలపై అధికారులు దృష్టి సారించారు.ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్ తండ్రి హెచ్.డి.రేవణ్ణ ప్రస్తుతం బెయిల్‌పై బయటకొచ్చారు.

# కొంపముంచిన పుల్వామా దాడి

అసెంబ్లీకి శనివారం ఆయన రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. "పుల్వామా ఘటన తర్వాత పాక్ నుంచి వచ్చే దిగుమతులుపై 200 శాతం సుంకం విధించాలని భారత్ నిర్ణయించింది. కశ్మీర్ బస్సు సేవలను నిలిపివేసింది. సరిహద్దు వెంట వాణిజ్య కార్యకలాపాలను ఆపేసింది" అని ఇషాక్ పేర్కొన్నారు. భారత్ సహా పొరుగు దేశాలతో పాక్ ఎదుర్కొంటున్న సవాళ్లేంటని ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా సమాధానం ఇచ్చారు. భారత్‌తో వాణిజ్య సంబంధాలను పునరుద్ధరణ విషయంలో పాక్ (ఖజీనతిబబిజీని) వ్యాపార వర్గాలు ఆతృతగా ఉన్నాయని మార్చిలో లండన్‌లో జరిగిన ఓ సమావేశంలో ఇషాక్ అన్నారు. అనంతరం భారత్‌తో వాణిజ్యాన్ని పునరుద్ధరించే ప్రణాళికలేవీ లేవని ఆయన కార్యాలయం మరో ప్రకటన విడుదల చేయడం గమనార్హం.పుల్వామా ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే విధానానికి స్వస్తి పలకాలని భారత్ డిమాండ్ చేస్తోంది. తద్వారా ఇతర సమస్యల పరిష్కారానికి సానుకూల వాతావరణాన్ని కల్పించే బాధ్యత పాక్‌పైనే ఉందని స్పష్టం చేస్తూ వస్తోంది. దాయాది దేశం మాత్రం ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు తీసుకోవడం లేదు. పైగా తమ భూభాగం నుంచి ఉగ్రకార్యకలాపాలు కొనసాగడం లేదంటూ వితండవాదం చేస్తోంది.

# పదేళ్ల మోదీ పాలనలో దేశానికి పెద్దగా ఒరిగిందేమీ లేదు



మా ఓటమికి రెండు కారణాలున్నాయి. ఒకటి.. మేం చేసిన పనిచెప్పుకోలేదు.. రెండు.. కొన్ని వర్గాలను దూరం చేసుకున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ వైపు బిట్స్ పిలానీలో చదువుకున్న అభ్యర్థి.. మరోవైపు బ్లాక్ మెయిలర్, లాబీయింగ్ చేసే అభ్యర్థి ఉన్నారు. ఎవరు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి" అని కేటీఆర్ అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులదే కీలకపాత్ర అని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీతో పాటు అభ్యర్థి గుణగణాలను కూడా ఓటర్లు పరిశీలించాలని ఈ సందర్భంగా చెప్పారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి విజయం కోసం అందరం శ్రమించాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి విజయం కోసం అందరం శ్రమించాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. భువనగిరి బీఆర్‌ఎస్‌నేతలు రాకేశ్‌రెడ్డి విజయం కోసం కష్టపడాలని కోరారు. రాకేశ్‌రెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చారని తెలిపారు. బిట్స్ పిలానీలో చదివిన ఉన్నత విద్యావంతుడని కొనియాడారు. సొంత గడ్డపై ప్రేమతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. ఈ శాసనమండలి ఎన్నిక ఐదు రకాలుగా జరుగుతుందని పార్టీ శ్రేణులకు వివరించారు. అనంతరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌ండ్డిని అందరికీ కేటీఆర్ పరిచయం చేశారు.

పదేళ్ల మోదీ పాలనలో పెద్దగా జరిగిందేమీ లేదు : అనంతరం ప్రధాని మోదీపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గతంలో మోదీ అన్నారని గుర్తు చేసి, అనంతరం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ఎన్నో చెప్పారన్నారు. కానీ చేసిందేమీ లేదని విమర్శించారు. మోదీ పదేళ్ల పాలనలో పెద్దగా జరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. అలాగే సామాన్యులకు ఒరిగిందేమీ లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా కేటీఆర్ ఖమ్మం-వరంగల్-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలపై పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు మీటింగ్‌లు నిర్వహిస్తూ, నేతలను సమీకరిస్తూ, ఎక్కడైనా పొరపాట్లు లాంటివి జరిగితే వాటిని సరిదిద్దుకునే విధంగా ముందుకు పోవాలని నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. తెలంగాణ భవన్?లో వరుస సమీక్షలు నిర్వహిస్తూ ఎమ్మెల్సీ స్థానాన్ని కాపాడుకోవాలని చూస్తున్నారు."ఈనెల 27 పోలింగ్, ఈనెల 25నాడు ఎన్నికల ప్రచారానికి చివరి రోజు. రాకేశ్ రెడ్డి అభ్యర్థిగా మూడు జిల్లాల పరిధిలో 34 నియోజకవర్గాల పరిధిలో ఎన్నిక జరుగుతుంది. 4.73 లక్షల మంది ఓటర్లు పాల్గొననున్నారు. ఒక్కొక్క ఓటరును కొలవడం సాధ్యం కాదు. విద్యావంతుల సమస్యలను, గ్రాడ్యుయేట్ల సమస్యలను తెలుసుకోవడానికి ఒక ఎమ్మెల్సీ ఉండాలి. మనం ఎవరికి ఓటేస్తున్నాము చూసుకుంటూ పార్టీతో పాటు అభ్యర్థి గుణగణాలను కూడా ఓటర్లు పరిశీలించాలి. ఒకసారి ఆలోచించి ఓటేయాలన్నారు.

# బీఆర్‌ఎస్‌లానే కాంగ్రెస్

### ప్రభుత్వం మారినా పాలన మారలేదు : ఈటల రాజేందర్

**హైదరాబాద్(జనంసాక్షి):** గత రాష్ట్ర ప్రభుత్వం తీరుగానే కాంగ్రెస్ సర్కార్ పాలన కొనసాగిస్తుందని, మార్పు ఎక్కడ కనిపించట్లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. అమలు కానీ అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసి విస్మరిస్తుందని మండిపడ్డారు. కానీ ప్రధాని మోదీ దేశం ముఖ్యం అని భావించి, ప్రపంచంలో దేశాన్ని మంచి స్థానంలో పెట్టాలని కృషి చేస్తున్నారని పవర్ ఓరియెంటెడ్ కాకుండా పీపుల్స్ ఓరియెంటెడ్ పాలన అందిస్తున్నారన్నారు. అందువల్లే పదేళ్ల పాలన తర్వాత కూడా ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అని దేశ ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మేధావులంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎవరి క్యారెక్టర్ ఏమిటి? ఎవరి కమిట్‌మెంట్ ఏంటో చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోదీ సంకీర్ణ రాజకీయాలకు స్వస్తి పలికారని, భారత్ ఇప్పుడు ఐదవ ఆర్థిక వ్యవస్థకు తీసుకు వచ్చారన్నారు. దీనిని మూడో స్థానానికి తీసుకురావడమే లక్ష్యంగా మోదీ పని చేస్తున్నట్లు చెప్పారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న విధంగా గోకుల్ చాట్ బాంబు దాడులు, సరిహద్దుల్లో సైనికుల మృతులు నేడు ప్రధాని పాలనలో లేవని తెలిపారు.నాడు సంకీర్ణ రాజకీయాల్లో ఎన్ని స్కామ్‌లు జరిగాయో అందరికీ తెలుసు. కోల్ స్కాం, 2జీ స్కాం, భోపాల్ స్కాం మొదలగు అవినీతి చర్యలన్నీ సంకీర్ణ రాజకీయాలు దేశాన్ని పాలించినప్పుడు జరిగినవే. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీనే ప్రధాన పార్టీ.పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు ఊహించని, ఏ సర్వే సంస్థలు చెప్పలేని రిజల్ట్ వస్తుందని ఈటల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ జిల్లా ఆ జిల్లా అంటూ తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కమలానికే ఓటు వేశారని అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లాకు వచ్చిన ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రజలందరూ ఒక్కటే ఆలోచనతో దేశ రక్షణ కోసం, దేశ పురోగతి, అంతర్గత భద్రత, దేశాన్ని ప్రపంచ పటంలో చూపించాలంటే మళ్లీ మోదీనే ప్రధాని కావాలని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఆరు నెలలకే ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు తప్ప ఇంకేమైనా చేసిందా అని ప్రశ్నించారు. మహిళలకు రూ.2500, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదని, కనీసం రూపాయి ఖర్చు లేని రేషన్‌కార్డు కూడా ఇవ్వలేక పోయిందని హస్తంపై మండి పడ్డారు.ముఖ్యమంత్రికి తనపై తనకే విశ్వాసం లేక దేవుళ్లపై ఒట్టేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా బీజేపీ అభ్యర్థినే గెలవనునట్లు జోస్యం చెప్పారు. కాషాయ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

# ఆప్‌ను అంతమొందించేందుకు మోదీ కుట్ర

### అందుకోసమే 'ఆపరేషన్ ఝాడు' కేజ్రీవాల్ ఆగ్రహం

కేజ్రీవాల్ తన పార్టీ కార్యకర్తలతో సహా బయలుదేరారు. ఈ సమయంలో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆప్ కార్యాలయం ముందు దిల్లీ సీఎం కేజ్రీవాల్ బైఠాయించి నిరసన చేపట్టారు. ఫలితంగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు డీడీయూ మార్గ్‌లో పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఐటీవో మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. భాజపా కేంద్ర కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యాలయం ఎదుట ఉద్రిక్తత నెలకొంది. తమ పార్టీ నేతల అరెస్ట్?కు నిరసనగా బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ఆప్ యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో దిల్లీ సీఎం కేజ్రీవాల్, ఇతర నేతలు ఆప్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. ఫలితంగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఆప్ ఆందోళన పిలుపుతో దిల్లీలోని పండిట్ దిన్‌దయాల్ ఉపాధ్యాయ మార్గ్‌లో పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఐటీవో మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బీజేపీ కార్యలయానికి వచ్చిన ఆప్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. కాగా ఆమ్ ఆద్మీ పార్టీ తలపెట్టిన నిరసనను ఉద్దేశించి ఎంపీ స్వాతీ మాలీవాల్ తీవ్ర విమర్శలు చేశారు. 'ఒకప్పుడు నిర్భయకు న్యాయం చేయాలని మనమంతా వీధుల్లోకి వచ్చాం. 12 ఏళ్ల తర్వాత ఈరోజు సీసీటీవీ ఫుటేజీని మాయం చేసి, ఫోన్‌ను ఫార్మాట్ చేసిన నిందితుణ్ని కాపాడేందుకు వీధుల్లోకి వస్తున్నామా? ఈ మాత్రం చొరవ మాజీ మంత్రి మనీశ్ సిసోదియా విషయంలో చూపి ఉంటే పరిస్థితులు మరోలా ఉండేవి. ఆయనే బయట ఉంటే ఈరోజు నాకు ఈ దుస్థితి వచ్చి ఉండేది కాదు' అని మాలీవాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు
- అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్ష
- నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం
- నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం
- సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట, మే 19 (జనంసాక్షి) :** ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ డీజీపీ గారి ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సిద్దిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.

# మల్లారెడ్డి భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**కుత్బుల్లాపూర్ మే 19 (జనం సాక్షి) :** మాజీ మంత్రి, మేడ్చల్ న్ఎమ్మెల్యే మల్లారెడ్డి భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. జీడిమెట్ల గ్రామం సర్వేనెంబర్ 82/1/ఈఈలోని స్థల వివాదంపై ఆదివారం కొంపల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 సంవత్సరంలో నాతో పాటు 8 మంది మీ కలిసి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. కొడుకులు చేసిన వారిలో తనతో పాటు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తమ పేరు మీద ఉన్న 3393 చదరపు గజములు స్థలమును 2021 లో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తికి విక్రయించినట్లు ఆయన పేర్కొన్నారు. చట్ట ప్రకారం కొనుగోలు చేసిన వ్యక్తి స్థలంలోకి వెళితే దౌర్జన్యం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఈ భూ వివాదంపై మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో పంచాయతీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ భూవివాదంపై ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఆయన సవాల్ చేశారు. తమది తప్పు అని తేలితే క్షమాపణ చెప్పి వెళ్ళిపోతామని అదేవిధంగా మల్లారెడ్డి తప్పు అని తేలితే ఏ శిక్షకు సిద్ధంగా ఉంటాడో తేల్చుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, కొలను శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాకర్స్‌తో మల్లన్న



**వరంగల్ ఈస్ట్, మే 19 (జనం సాక్షి) :** వరంగల్ – ఖమ్మం – నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్,పబ్లిక్ గార్డెన్, వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ నీ కలుస్తూ వారితో ముచ్చటిస్తూ కాసేపు షటిల్,వాలీ బాల్ ఆడుతూ సరదాగా వారితో ముచ్చటించారు తీన్మార్ మల్లన్న.అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు పట్టభద్రులు అందరు అండగా నిలిచి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఎమ్మెల్సీ గా గెలిపించాలని మల్లన్న వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇన్చార్జి గుండెబోయిన స్వామి,తీన్మార్ మల్లన్న టీం మాలత్ శివ,గంగారం మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

# కల్లాల వద్ద రైతుల కష్టాలు సర్కార్‌కు పట్టవా?

- తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లను ఎందుకు కొనడం లేదు?
- అన్ని రకాల వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాల్సిందే
- పంట నష్టపరిహారం ఎందుకివ్వడం లేదు?
- రేపటి కేబినెట్ లో రైతులను ఆదుకునేలా నిర్ణయాలు తీసుకోండి
- రైతుభరోసా, రుణమాఫీతో రైతన్నను ఆదుకోండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ డిమాండ్



**హైదరాబాద్, మే 19 (జనంసాక్షి) :** కల్లాల వద్ద రైతుల కష్టాలు సర్కారుకు కన్పించడం లేదా? అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న దాఖలాలే లేకపోవడం విచారకరమన్నారు. తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ఇచ్చిన హామి ప్రకారం కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాలుకు రూ.200 నుండి రూ.500 ల వరకు రైతులు నష్టపోతున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తే, సీఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని తెలిసిపోయిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పేపర్ పై రాసిచ్చిన హామీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ గెలిచాక, కల్లాలకు రెండో పంట వచ్చినా... క్వింటాలుకు రూ.500ల బోనస్ హామీకి దిక్కు లేదన్నారు. బోనస్ ఇవ్వకపోగా సన్న వడ్లకే రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఇటీవల వార్తలు రావడం, దొడ్డు రకం వడ్లనే పండించిన అత్యధిక శాతం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోందని, దీనిపై రైతాంగానికి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో వడ్ల కొనుగోలు సగానికిపైగా పూర్తయినట్లు తమ దృష్టికి వచ్చిందని, కొనుగోలు చేసిన వడ్లకు సైతం సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న సమస్యల్ని దృష్టిలో పెట్టుకుని వడ్లు కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలి. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేసి కనీస మద్దతు ధర చెల్లించాలని, తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధరకు వడ్ల కోనుగోలు చేయాలని చేశారు. మరో ముఖ్యమైన అంశమేమిటంటే యాసంగిలో అకాల వర్షాలతో ప్రతిఏటా రైతులు నష్టపోతూనే ఉన్నా నష్ట పరిహారం అందించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యాసంగి సీజన్‌లో కురిసిన అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న, మామిడి పంట నష్టం జరిగినా నేటికీ పరిహారం అందనేలేదన్నారు. ఒక్కో రైతు సగటున ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెట్టారన్నారు. కౌలు రైతులపై అదనంగా మరో రూ.10 వేల భారం పడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఒక్కో ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి సుమారు 6 నెలలైనా రైతు భరోసా కింద రైతుకు సాయం అందలేదన్నారు. వ్యవసాయానికి పెట్టుబడి లేక, బ్యాంకుల నుండి కొత్త అప్పులు పుట్టక రైతులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. సోమవారం జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతోపాటు వారికి ఉపశమనం కలిగేలా నిర్ణయాలు తీసుకుని యుద్ధ ప్రాతిపదికన వాటిని అమలు చేయాలి. ముఖ్యంగా రాబోయే నాలుగైదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో కల్లాల వద్ద ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలిచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# టెట్ పరీక్ష కేంద్రాలు దూర ప్రాంతాల్లో కేటాయించడం సరికాదు

- సొంత జిల్లాలో పరీక్షా కేంద్రాలు కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు

**హైదరాబాద్, మే 19 (జనంసాక్షి) :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) అప్లై చేసే సందర్భంలో సోంత జిల్లాలో సెంటర్లు కేటాయింపు కోసం ఆప్షన్లు ఇచ్చిన ఆన్ లైన్ పరీక్ష పేరుతో హైదరాబాద్ లో పరీక్ష కేంద్రాలు కేటాయించడం సరికాదని,అభ్యర్థులు సోంత జిల్లాలో పరీక్ష కేంద్రాలు కేటాయించి అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు డిమాండ్ చేశారు. గతం కంటే పరీక్ష ఫీజును 400/- రూపాయలు నుండి 1000/- ఫీజులు పెంచిన ప్రభుత్వం సెంటర్లు దూరప్రాంతాలు కేటాయించడం వల్లన ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పడుతున్నారు ప్రభుత్వం సెంటర్లు కేటాయింపుపై పునారలోచణ చేయాలని కోరారు.

# ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి




- టెన్త్, ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం
- రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్

**మల్హర్, మే 19(జనంసాక్షి) :** అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుతూ ఒక శాస్త్రవేత్తగా,ఒక అంబెడ్కర్ గా ఎదగాలని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆకాంక్షించారు. ఆదివారం ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఆధ్వర్యంలో మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితులుగా జాతీయ అధ్యక్షురాలుగా వేముల జ్యోతి, కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య హాజరై మాట్లాడారు విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి,ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన చింతల తేజోరాం,చాందిని, స్ఫూర్తి, అమూల్య, నక్షత్ర, సాగర్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించి రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను,గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అనుబంధ సంఘాల నాయకులు రావుల మొగిలి, కొండ రాజమ్మ, కొండ్ర సారయ్య, కేశారపు సురేందర్, కొండూరి మమత, రణదీర్ రావు, రాజ్ కుమార్, రాకెష్, రాజమ్మ పాల్గొన్నారు.

# శ్రామికభవన్ నిర్మాణానికి సహకరించండి

- ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్





**నస్పూర్, మే 19 (జనం సాక్షి) :** గత 40 సంవత్సరాలుగా కార్మికుల పక్షాణ పోరాటాలు చేస్తున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) శ్రీరాంపూర్ ఏరియాలో నిర్మిస్తున్న శ్రామికభవన్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు ఆర్థికంగా,వస్తు రూపంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఐఎఫ్టీయు జాతీయ ప్రదాన కార్యదర్శి టి.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం కొరకు కార్మిక వర్గ రాజ్య స్థాపనే లక్ష్యంగా ఐఎఫ్టియు యూనియన్ పనిచేస్తుందని తెలిపారు.బొగ్గు గనుల కేంద్రమైన శ్రీరాంపూర్ ఏరియాలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం జివిఎల్బికెఎస్ ఆధ్వర్యంలో కార్మికుల మౌలిక సౌకర్యాలైన విద్య, వైద్యం, మంచినీరు, ఇండ్ల స్థలాలకై దీర్ఘకాలిక సమ్మె పోరాటాలను చేసిందని,గని కార్మికుల వేతన ఒప్పంధాలకై సమ్మె,సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కొరకు ప్రైవేటికరణకు వ్యతిరేకంగా జరిగిన దేశవ్యాప్త సమ్మెలలో క్రియశీలకంగా పాల్గొందని తెలియజేశారు. అలాగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, సౌకర్యాల కొరకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సంఘాన్ని ఏర్పాటుచేసి రెండు దశాబ్దాలుగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కొరకు పోరాడి కనీస వేతనాలు బ్యాంకు ద్వారా చెల్లించే విధంగా సీఎంపీఎఫ్, పెన్షన్, హాస్పిటల్, బోనస్, పని భద్రత, కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ కొరకు,మొదటి కేటగిరి వేతనం కొరకు,కోల్ ఇండియాలో అమలవుతున్న వేతనాలు సింగరేణిలో అమలు చేయాలని రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం, యాదగిరి, శంకర్, శోభ, జ్యోతి, అశోక్, సదానందం, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసీ వైద్యశాలకు కామిడి సతీష్ రెడ్డి శరీర దాన అంగీకారం




**రేగొండ, మే 19(జనం సాక్షి) :** సమాజ హితం కోరి గొప్ప సంకల్పంతో తన మరణానంతరం వైద్య విద్యార్థుల వైద్య విద్య నిమిత్తం తన పార్థీవ దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందిస్తున్నట్లు మండలంలోని రామన్న గూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ప్రతినిధులకు సమాచారం ఇవ్వగా వారు సతీష్ రెడ్డి నుండి అంగీకార పత్రం సేకరించారు.ఈ శరీర దాన అంగీకార పత్రమును వైద్య కళాశాలకు అందించి, తగిన ప్రశంస పత్రాలను వారికి అందజేస్తామని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొండ్రేడ్డి మల్లా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కరేటి శంకర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని పౌర సమాజం, సామాజిక బాధ్యతగా భావించి, నేత్ర శరీర దానాలు చేయడానికి ముందుకు రావలసిందిగా అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.సతీష్ రెడ్డి గొప్ప కార్యం కు పూను కోవడం పట్ల మండలం లోని టీచర్లు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పుష్పరథ సేవలో భద్రకాళి అమ్మవారు



**వరంగల్ ఈస్ట్, మే 19 (జనం సాక్షి) :** కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈరోజుతో పదవరోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం నాలుగు గంటలకు నిత్యాహనికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత ఉదయం అమ్మవారికి శరభవాహనసేవ సాయంకాలం పుష్పరత సేవ పై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో ఈరోజు ఉభయ దాతలుగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం మరియు వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ లాలుకోట వెంకటాచారి, బ్రహ్మశ్రీ చొల్లేటి కృష్ణమాచారి, పద్మశ్రీ అవార్డు గ్రహీత జాతీయ గ్రంథాలయోద్యమ నేత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యులు, తెలంగాణ తొలి శాసనసభాపతి బ్రహ్మ సిరికొండ మధుసూదనాచారి, బ్రహ్మశ్రీ అలుగోజు కృష్ణమూర్తి, బ్రహ్మశ్రీ తూముగంటి హరినాథ్, బ్రహ్మశ్రీ వీణవంక సదానందం, డాక్టర్ పొడి శెట్టి విష్ణువర్ధన్, బ్రహ్మశ్రీ కొక్కొండ రాజేంద్రప్రసాద్, ప్రొఫెసర్ కొక్కొండ విజయబాబు తదితరులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు అభిషేక ద్రవ్యాలు శిరస్సు మీద పెట్టుకొని మేళ తాళాలతో వేద స్వస్థితో గుడిలోకి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి షోడశోపచార పూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి ఆలయానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ మహిళా మణులచే కుంకుమార్చన జరుపబడిన తర్వాత పూర్ణాహుతిని నిర్వహించారు. అనంతరం బలిహరణ జరిపి శరభవాహన సేవ నిర్వహించారు. ఈ వాహన సేవలో భక్తులు వందలాదిగా భద్రకాళీ శరణం మమ, శరభ శరభ అంటూ జరిపిన నామస్మరణతో ఆలయం మారుమోగింది. తర్వాత దాదాపు 3,000 మంది భక్తులకు విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ ప్రముఖులలో శ్రీరామోజు నాగ సోమేశ్వర చారి, మహారాజ భరత్, మామిళ్ళపల్లి సోమేశ్వర చారి, గజ్జల వీరన్న, శ్రీ పెండోట సురేష్, తంగళ్ళపల్లి జనసేన, మండలోజు జగన్, నీలోజు శ్రీనివాస్, తుమ్మెన పెల్లి శ్రీనివాస్, కట్కోజుల సత్యానారాయణ, మడుపు సత్యానారాయణ, అఖిల్, శ్రీ బండ్లుజు నరసింహ చారి, డాక్టర్ పోలాస రమేష్, ఆకోజు సురేందర్, మహేశ్వరం బిక్షపతి, కత్రోజు లింగాచారి, బొల్లోజు బ్రహ్మం, డాక్టర్ వలబోజి మోహన్రావు, వేములవాడ ద్రోణాచారి, గజ్జలు చక్రపాణి, సుధాకర్, హైకోర్టు న్యాయవాది డాక్టర్ పొలాసగిరి కృష్ణ, గుగ్గిళ్ళ శశిరేఖ, కర్ణ కంటి భారతి, కొక్కొండ అమల, మహబూబాద్ జనగామ భూపాలపల్లి ములుగు వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల సంఘ ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
20 మే 2024

# పతనమవుతున్న కులవృత్తులు

### కళ తప్పుతున్న పల్లెలు



కొన్నివందల సంవత్సరాల నుంచి గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అనేది వాడుకలో ఉంది.గ్రామాలలో చక్కటి వాతావరణం అందరూ అన్యోన్యంగా ఉండేవాతావరణం వుండేది. ప్రజలు ఒకరికష్టాలను మరోకరు పంచుకునే వాతావరణం. ఒకే కుటుంబంలా కలిసి,మెలిసి ఇరుగుపొరుగువాళ్ళతో ఉండటం జరిగేది. కులాల తో సంబంధం లేకుండా జీవించే వారు.రకరకాల కులాలు, మతాలవారు ఉన్న వారంతా కలిసి,మెలిసి అన్యోన్యంగా జీవించేవారు.పూర్వాకాలంలో గ్రామాల్లో కులవృత్తులు చాలా బలంగా వుండేవి. వాటికి ఆదరణ ఎక్కువ ఉండేది. చాకలి, మంగలి, గొల్లకురువ, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, సాలే, తెలుగు, గౌడ, వడ్డేరులు దూదేకుల, పింజర, బుడ బుక్కల,ముదిరాజ్, బెస్త,స్వర్ణకారులు, మాల,మాదిగ,ఇలా చాలాకులవృత్తులవాళ్ళు వీటిపై ఆదారపడి జీవించేవాళ్ళు. మరి ఈరోజు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది.తక్కువసమయంలో ఎక్కువ ఉత్పత్తి చేయగలుగుతున్నారు. శ్రమ తక్కువ ఆదాయాలు ఎక్కువ. అందుకొరకు కులవృత్తులకొరకు ఎవరు చూడటం లేదు. వాటిని ఇష్టపడటం లేదు. గ్రామాలలో ఒకపుడు కులవృత్తులకు ఎంతో ఆదరణ ఉండేది.కేవలం వాటిని మనుషులు తమతమ చేతులతో తయారు చేసేవారు. వాటికీ వివిధ ఆకృత్తులతో పలురకాల మాడల్స్ తో వస్తువులను తయారు చేశారు.అప్పట్లో వాటికి డిమాండ్ ఎక్కువగా ఉండేది. వాడుకాలు కూడ ఎక్కువగా చేసేవారు. తరాలు దాటిపోయినవి.కులవృత్తుల ఆదరణ తగ్గిపోయింది.చాలామంది కులవృత్తులకు దూరమౌతున్నారు. కారణం ఆదరణలేక ఆదాయము లేక ఆరోజుల్లో ప్రజలు మామ, అత్త, తాత, నానమ్మ, అమ్మమ్మ, అక్క, చెల్లి, అన్న, తమ్ముడు, బాబాయ్, పిన్నిఎంతో మర్యాదగా గౌరవంగా పిలచుకునేవారు. ఈరోజు ఆపిలుపులు లేవు ఆమంచి మనస్సులు మట్టిబుర్రలు .ఉన్నవారే ఎక్కువగా ఉన్నారు. ఈరోజు కాలం మారింది. ఎంతో చైతన్య వంతులు అయిన మనం మనపిల్లలకు ఎవరు ఏమౌతారో నేర్పడంలేదు. వాడికి మనం ఏమౌతామో తెలియదు.ఆనాడు కులవృత్తులు ఎంతో వైభవంగా వెలుగువెలిగాయి.ఆరోజుల్లో వృత్తిచేసేవారికి ఎనలేని గౌరవం పేరు మర్యాదలు ఉండేవి. ఈరోజుల్లో కులవృత్తులు గోసపెడుతున్నాయి. ఆదరణకు నోచుకోవడంలేదు. కులవృత్తి పై ఆదారపడితే బతుకు బారంగా మారుతుంది. వృత్తిచేసేవారూ వారి జీవితం దుర్భరంగా ఉంటుంది. కులవృత్తులు అడుగంటిపోయాయి. ప్రతివాటికి మిషన్లు వచ్చాయి.తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తులను చేయటం సులభంగా ఉంటుంది.ఖర్చుతక్కువ ఆదాయం ఎక్కువ. అందుకే ఏకులం వారు ఆవృత్తి చేయడంలేదు.ఎవరు ఏకులవృత్తినైన చేయగలుగుతున్నారు. కులవృత్తులను నమ్ముకుంటే కూడుపెట్టలేని పరిస్థితులు ఉన్నాయి.వృత్తినే నమ్ముకున్న వాళ్ళు పస్తులతో జీవిస్తున్నారు. గ్రామాలో రకరకాల కులాల వారు అన్నదమ్ములుగా కలిసి మెలిసి జీవించేవారు. ఈరోజు ఉపాదిలేక చేయపనిలేక ఆత్మహత్యలు చేసుకున్నవారేందరో. ఈరోజు పచ్చని పల్లేలు మండే కొలిమిలా సెగలు కక్కుతున్నాయి. కారణం మద్యం ఏరులై పారుతున్నది. ప్రశాంత వాతావరణం దెబ్బతిన్నది. ఎవరికివారే మిగిలారు. ఆప్యాయతలు ఆవిరైయ్యాయి. మంచితనం మసకబారి పోయింది. నీతినియమాలు, మంచి మర్యాదలు మచ్చుకైనాలేవు. ప్రభుత్వాలు కులాల ఓటుబ్యాంకుగా చూస్తు అవసరాలకుటిల ప్రేమను చూపుతు స్వార్థపు బుద్ధిని చూపుతున్నాయి. కొన్ని కులాలకే న్యాయం జరిగుతుంది. మిగతతకులాలకు కాని కులవృత్తులను పట్టించుకోవడంలేదు. కులవృత్తులు చేయుటకు యువకులకు ప్రోత్సహం కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించాలి.ఇప్పటికైనా ప్రభుత్వం కులవృత్తులకు బుణసదుపాయం కల్పించాలి.అపుడే కులవృత్తులను కాపాడుకునే అవకాశాలు ఉంటాయి.కుల వృత్తులను గౌరవించాలి.



**కామిడి సతీష్‌రెడ్డి,**
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

# ఏపీలో మళ్లీ జగన్‌కే పట్టం?

***ఆంధ్రప్రదేశ్ లో ఈనెల 13 ననే నాలుగవ విడుత పార్లమెంట్ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తి అయిపోయింది. ఫలితాలు జూన్ 4 న రానున్నవి. ఇప్పటికే ఈ ఎన్నికల ఫలితాల పైన అంచనాల తో బెట్టింగులు కూడ జరుగుతున్నాయి అనే ప్రచారం జరుగుతుంది.ఎన్నికల నేపథ్యంలో ఏపీ రాజకీయాలు చాలా అధ్వ న్నంగా తయారు అయ్యాయి.వైఎస్ఆర్సిపి అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్కడు, పది మంది ఇతర పార్టీ ల ఉద్దండులు అంతా ఒక్కటై ఎన్నికల్లో కలిసీ జగన్ ను ఓడించడానికి పోరాడారు.***



టిడిపి అధినేత,మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, బీజేపీ, జనసేన నేత నటుడు పవన్ కళ్యాణ్ లు ఎన్డిఎ కూటమి గా ఒక్కటి అయి పోటీ పడ్డారు. షర్మిల నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు ఒక దిక్కు, వీరంతా సీఎం జగన్ ను ఓడించే పనిలో పడినప్పటికీ తగిన ఫలితాలు వచ్చే పరిస్థితి లేదు. ఎందుకంటే పోలింగ్ సరళి అలా కనిపించింది.బీజేపీ తో, పొత్తు కారణంగా మైనారిటీలు దాదాపు టిడిపి నుంచి ఎపి లో దూరం అయిపోయారు. దేశంలో బీజేపీ మతోన్మాద రాజకీయాలు, ముస్లింలు, క్రిస్టియన్స్ పట్ల ఓపెన్ గా పీఎం మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా విద్వేషం వెళ్ళగక్కుతున్న తీరు, మరో వైపు ఆదివాసీలు, దళితులు కూడ బీజేపీ, ఆపార్టీ ప్రభుత్వం కారణంగా పది ఏండ్లలో ఎదురుకున్న ఇబ్బందులు, సైతం వారిని బీజేపీ నుంచి దూరం చేసేసాయి. బడుగు, బలహీన వర్గాలకు, మైనారిటీలకు సీఎం జగన్ ఐదు ఏండ్ల పాలనలో గంతంకన్నా, కొంత మేలే జరిగింది, రాజకీయంగా కూడ సీఎం జగన్ వారికి ప్రభుత్వం లో స్థానం కల్పించి గౌరవించారు.పార్టీ టిక్కెట్లు కూడ ఇచ్చారు.అభివృద్ధి, సంక్షేమం లో కూడ కొంత మంచి పేరునే జగన్ సంపాదించారు, అంటున్నారు.ఎపి లోని సీఎం జగన్ ప్రభుత్వం పట్ల జనంలో కొంత మీడియా ప్రచారం జరుగుతున్నంతగా వ్యతిరేకత లేదు.అలా కనిపించ లేదు. ఆ వ్యతిరేకత అంతా క్రీయేటెడ్ లాగే కనిపిస్తున్నది. కొన్ని మీడియా లలో వచ్చిన కదనాలు నేల మీద పరిస్థితికి భిన్నంగా ఉన్నవి. బీజేపీ తో టిడిపి జత కట్టడం వల్ల ఏపీ లో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ను చంద్రబాబు నాయుడు ఎదురుకున్నారు.సీఎం జగన్ ఒక్కడే అయినా,ఎన్ డిఏ,టీడీపీ,చంద్రబాబు నాయుడు కోసం ప్రచారానికి పీఎం మోడీ స్వయంగా వచ్చినా, ఆయన సభలు, రోడ్ షో లకన్నా జగన్ సభలు, రోడ్ షో లకే జనం ఎక్కువ వచ్చారు. బహిరంగంగా మద్దతు పలికారు. జగన్ ఒక్కడే ఇంతమందిని తట్టుకుని నిలబడడం, విజయం వైపు,ఆ దిశన దూసుకెళ్లడం రికార్డే!ఎవరు ఏమనుకున్నా, ఏం ప్రచారం చేసినా, ప్రజలు ఎటు వైపు ఉంటే అటే విజయం సిద్దిస్తుంది!ఔర్ ఏక్ బార్, జగన్ ఏపి కి సీఎం కాబోతున్నారు!ఇది బండ మీద రాత అంటున్నారు, ఏపీ లోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు!బీజేపీ, టిడిపి, జనసేన కూటమి కి అపజయం ఖాయం అంటున్నారు.షర్మిల నాయకత్వం లో ఏపీ లో కాంగ్రెస్ పరిస్థితి చెప్పొకొదగినంత ఆరోగ్యకరంగా లేదు లా పరిస్థితి కనిపిస్తున్నది.కొంత పోలింగ్ లో విషయం తేలింది. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలనే సాధించే పరిస్థితి ఉన్నది. బీజేపీ పట్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల తో పాటు దేశంలోనూ సానుకూలత కనిపించడం లేదు!ఏపీ లో అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ నే అత్యధిక స్థానాలు సాధించే పార్టీ గా రెండోసారి అధికారం లోకి వచ్చే అవకాశం ఉందని ఇటీవల బీబీసీ నిర్వహించిన సర్వే స్పష్టం చేస్తున్నది. పార్లమెంట్‌కు సంబంధించి కూడ వైసీపీ కే అత్యధిక స్థానాలు వస్తాయని ఆ సర్వే తేల్చింది. తెలంగాణ లో పార్లమెంట్‌కు సంబంధించి 17లో 10 నుంచి 12 ఖాయం అంటున్నారు! టీడీపీ పరిస్థితి ఈ ఎన్నికల ఫలితాల అనంతరం కొంత ఇబ్బందికరమే అనక తప్పదు!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# అభివృద్ధికి ఆటంకమైన ఎన్నికల నియమావళి!

***ఎన్నికల ప్రవర్తన నియమావళి విషయమై చాలామంది రాజకీయ నాయకులు, ముఖ్యమంత్రులు అభ్యంతరాలు లేవదీస్తున్నారు నియమావళి పేర ఎన్నికల సంఘం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రవర్తన నియమావళి అంటే ఎన్నికల ప్రక్రియ మొదలై, ముగిసేంతవరకు పోటీలో ఉన్న రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వ్యవహరించాల్సిన తీరుతెన్నులే అయి ఉండాలి. అంతకుమించి ఉండడం భావ్యం కాదేమో, కానీ మన ఎన్నికలు ఏడూ దశలుగా తతంగమంతా నెలల ప్రక్రియ ఎన్నికల ముగిసిన చాలాకాలం వరకు ఫలితాలు ప్రకటించరు, ఎన్నికల అయిపోయిన తర్వాత కూడా ఇది మాట్లాడవద్దు అది చేయవద్దు అంటూ షరతులు విధించడం సమంజసం కాదేమో. వివిధ పార్టీల ఎన్నికల ప్రసంగాలను సాకుగా చూపి ఉన్నదానికి, లేనిదానికి అభ్యంతరాలు లేవదీసి నోటీసులు ఇవ్వడం పరిపాటయింది. మొన్న రిజర్వేషన్స్ మీద ఏదో వ్యాఖ్యలు చేశాడని ఏకంగా తెలంగాణ సీఎంనూ హాజరు కావాలని నోటీస్ ఇవ్వడం దుమారం లేపింది. ఎన్నికలు ముగిసిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను అధికారిక మంత్రిమండలి సమావేశం నిర్వహించవద్దని ఆంక్షలు విధించింది. ఉదాహరణకు ఇటీవల తెలంగాణలో వచ్చిన అకాల వర్షాలతో రైతన్నలకు అపారం నష్టం జరిగింది. ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలను ఆగమాగం చేసింది. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం నీటి పాలైంది. తెలంగాణలో ఎన్నికలు ముగిసిన ఎన్నికల నియమాలు కఠినంగా అమలు చేయడం, అభివృద్ధికి ఆటంకంగా మారిందనే అభిప్రాయం ఏర్పడింది.***



తొలిసారిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కేరళలో 1960ఫిబ్రవరిలో శాసనసభ ఎన్నికల సందర్భముగా అమల్లోకి వచ్చింది. అన్ని రాజకియ పార్టీలు ఏకగ్రీవంగా ముసాయిదా నియమావళిని రూపొందించాయి.ఇది స్వయం క్రమశిక్షణ, అందులో ఎన్నికల ప్రచారానికి, ఉపన్యాసాలకు సంబందించిన ఆంక్షలు పొందుపరిచారు.1962లో రాష్ట్రాల శాసనసభ, లోకసభ ఎన్నికల సందర్భంగా ఇదే ముసాయిదాను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపడం జరిగింది.1968,1969లో వివిధ రాష్ట్రాల మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఈ ముసాయిదాను ఎన్నికల సంఘం ఒక డాక్యుమెంట్ ను తయారుచేసింది. అందులో రాజకీయ పార్టీల బాధ్యతలను వివరించింది. ప్రస్తుత ప్రవర్తనా నియమావళి కొన్ని మార్పులు,చేర్పులతో అమలు జరుగుతున్నది.ఈ నేపథ్యంలో ఉత్పన్నమయ్య మౌలికమైన ప్రశ్న ఎన్నికల తతంగం ముగిసేంతవరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ఏం చేయవచ్చు, ఏం చేయకూడదు అనేదే. ఎన్నికల ప్రక్రియ పూర్తయి కొత్త ప్రభుత్వం వచ్చేదాకా ఏ ఆంక్షలు లేకుండా విధులు నిర్వహించడానికి అవకాశం ఉండాలి, అంతర్లీనంగా గాని, బహిర్గతంగా గాని రాజ్యాంగంలో నైనా, మరెక్కడైనా ఫలానా విధాన నిర్ణయమైనా, ఆర్థికపరమైన నిర్ణయమైనా తీసుకురాదని చెప్పలేదు. ప్రజాస్వామ్యంలో నిరంతర పాలన కొనసాగడానికి పేద వర్గాల లబ్ధికి, అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరాటంకంగా అమలవడానికి ఆర్థిక భారంతో నిమిత్తం లేకుండా నిర్ణయాలు తీసుకోవడానికి ఆంక్షలు ఉండకూడదు. కాలం చెల్లిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా అభివృద్ధి, సంక్షేమ బాటలు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

కొత్తగా ఏర్పాటు చేసిన రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలపై ఫోకస్ పెట్టడం, నాలుగు నెలలు గడవక ముందుకే ఎన్నికల నోటిఫికేషన్ రావడం, ప్రచారంలో నిమగ్నం కావడం వల్ల ప్రజా సంక్షేమం కొంత కుంటూబడింది. 13వ తేదీ ఎన్నికలు ముగియడంతో నియమావళి సాకుతో సమీక్షలు నిర్వహించకపోతే ఎన్నికైన ప్రభుత్వానికి అర్థమే లేదనే భావంతో వివిధ శాఖలపై సమీక్షలు సీఎం రేవంత్ నిర్వహిస్తున్నారు. అకాల వర్షాల కారణంగా తెలంగాణలో కకావికలమవుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి, ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకునేందుకు రైతు రుణమాఫీ,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వచ్చే సమస్యలు, సహాయక చర్యల కోసం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మంత్రిమండలి ఏర్పాటు చేయాలనుకున్న సీఎం రేవంత్ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి కోరితే ముందుగా పర్మిషన్ ఇవ్వలేదు.చెరువుగా మారిన రైతన్న గుండె బరువు కాకుండా ఆదుకోవాలని మంత్రులతో రేవంత్ సమీక్షలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అత్రుతను గమనించిన ఎన్నికల సంఘం షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. పోలింగ్ ముగిసినందున, రేవంత్ లేవనెత్తిన అంశాలు ఎన్నికల సంఘం భావిస్తున్నట్లుగా ఓటర్లను ప్రభావితం చేయడం అనే సమస్య తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో తలెత్తే అవకాశం లేదు. అయితే ముఖ్యమంత్రి వివిధ స్థాయిల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించడం సర్వసాధారణం.ఎన్నికల కోడ్ ఉన్నా,లేకపోయినా సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు బాధ్యత అధికారులదే. పాలనాపరమైన విధాన నిర్ణయాల్లో మంత్రికి, ముఖ్యమంత్రికి రాజ్యాంగపరంగా గురుతరమైన బాధ్యత ఉందో , సివిల్ సర్వెంట్లకూ అంతే బాధ్యత ఉంటుంది. అధికారికి,మంత్రికి మధ్య పరస్పర అవగాహన ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రక్షాళన చేయకల్గుతుంది. భారతదేశ సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియలో రెండు నెలల తరబడి ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటే ప్రభుత్వాలు పనిచేసేదెలా? సంక్షేమాన్ని అడ్డుకోవడం ఏమిటని, ఎన్నాళ్ళీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అంటూ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**డాక్టర్ సంగని మల్లేశ్వర్**
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

## జీవితంలో డబ్బు కన్న విలువైనవి

సంతోషం, స్నేహం, సమయం
సంకల్పం, మనోధైర్యం, కలలు
ఆనందం, ఆరోగ్యం, ప్రేమ
విశ్వసనీయత, గౌరవం
ఆత్మాభిమానం, ఆత్మీయత
ఆప్యాయత, బందాలు
అనుబంధాలు, అనురాగం
అభిమానం, ఆర్ధత
అణుకువ, మమత
మానవీయత, సౌహార్దత
సమన్వయం, సమరసత
సమన్వయం, సహనం
సంఘీభావం, సమతాభావం
సౌభ్రాతృత్వం, మనోశాంతి
ఇవ్వి మార్కెట్లో లభించవు
మనిషి 'మనసే' వీటికి చిరునామ
ధనం కన్న విలువైనవి
కొంటె దొరకనివి
ప్రకృతి ప్రసాదించినవి
ప్రతి మనిషి జీవితచరిత్రలో
చిరస్థాయి ప్రభావిత శక్తి
కిరణాలు మానవునిలో
దైవత్వం మానవ జాతికి
కావాలి దర్పణం


**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**ఫ్రీలాన్స్ జర్నలిస్టు రచయిత, కవి**
**9440245771**

## ఆ బేంచికి

పార్కులోని బేంచి మా మిత్రుత్వాన్ని పిలుస్తుంది
రహస్యంగా కన్పించి మౌనంగా మేమాడే మాటల్ని
రికార్డ్ చేస్తుంది
ఏళ్లకొద్దీ మగ్గిన అత్తరులాంటి స్నేహానికి సాక్ష్యం
ఆ బేంచి
ఆలోచనల్లో సారుప్యంతో గుసగుసల
గుభాళింపుల్ని ఊసుల పరిమళాల్ని ఆస్వాదించి
ఎండకి వానకి పాడైన ఆ బేంచి అంటే
మాకు చాలా ఇష్టం
నెలైంది
కనపడకపోయే సరికి రమ్మని కబురు పెట్టింది
చైతన్యశీల భావాలతో యవ్వనం లోకి ప్రవేశించి
సమున్నత ఆదర్శాలతో వృత్తి జీవితాన్ని ముగించి
వ్యక్తిత్వ ఔనత్యంతో సంపూర్ణంగా వికసించి బి
వీళ్ళకి పనిపట్రాలేదని కాలం కుట్ర చేసిందని
ఎవరు చెప్పెదరు ఆ బేంచికి

**కోటం చంద్రశేఖర్**
**9492053348**

## సైలెంట్ కిల్లర్ థ్రెట్




ఈ ఆధునిక యుగంలో
అధిక రక్తపోటు రక్కశి
మానవాళిని పీడిస్తుంది
చడి చప్పుడు లేకుండా
రక్తనాళాలోకి చొరబడి
విషాన్ని చిమ్ముతుంది
దేహంగాల ఛిద్రంచేసి
వ్యాదులు అంటగట్టి
ప్రాణాల తోడేస్తుంది
ఒత్తిడి ధూమపానం
మద్యం ఊబకాయం
నిశ్చల జీవన రీతులే
ముప్పుకు హేతుకం
ఇంకా నిర్లిప్తంగుంటే
అస్తిత్వం ప్రశ్నార్థకం
ప్రపంచం వ్యాదిగ్రస్థం
అందుకే ఇకనైనా
ఆరోగ్య నియమాలు
నిష్ఠగానే ఆచరిద్దాం
ఫైబర్ గల పదార్థాలు
మితంగానే బుజిద్దాం
నడక వ్యాయామాలు
క్రమం తప్పక చేద్దాం
యోగా ధ్యానం వంటి
క్రతువు కొనసాగిద్దాం
రక్తపోటు స్థితిగతులు
దినము పర్యవేక్షిద్దాం
స్వస్థ జీవన ప్రస్థానం
ఉల్లాసంగా సాగిద్దాం
ఆరోగ్యమే మహాభాగ్యం
నానుడిని నిజం చేద్దాం

**కోడిగూటి తిరుపతి**
**9573929493**

## ఓట్ల అక్షయ పాత్ర ఈవీఎం

ఒకడు విశాఖ అంటాడు
ఒకడు అమరావతి అంటాడు
ఫలితం ఒకటే అని అందరికీ తెలుసు
ఈ హంగామా అంతా అయోమయపు పులుసు...
ఒకడు సంక్షేమం అంటాడు
ఒకడు అభివృద్ధి అంటాడు
రెండు సమానంగా ప్రజలు ఆశీస్తున్నారని అందరికీ తెలుసు
ఈ మాటల మంత్రాంగమంతా ఊరించే దినుసు...
ఒకడు ప్రజలు నమ్మకం నేనంటాడు
ఒకడు ప్రజల భవిష్యత్ నేనంటాడు
ప్రజలే మీ జీవనాధారమని అందరికీ తెలుసు
రాజకీయమంటేనే ప్రజల వెన్నుపై పన్ను వేసి వెలిగే ఖర్చు...
బ్రద్దలయ్యో అగ్ని పర్వతం మౌనంగా ఉన్నట్లు...
దూసుకువచ్చే సముద్రం నిశ్శబ్దంతో నవ్వినట్లు
రాజకీయ రాపిడి రవ్వలతో
ఓట్ల బియ్యంతో
ఈవీఎం పాత్రలలో కుతకుత ఉడుకుతున్నది ప్రస్తుతం....
ఫలితం ప్రజల కడుపు నింపే అన్నంగా వస్తుందో...
మాడిన వాసనతో మరో ఐదేళ్ళో
ఆకలి కేకలతో అంధకారం చేసేలా వస్తుందో
జూన్ 4న లెక్కింపు గంజిని వార్చితేనే తెలుస్తుంది...

**అభిరామ్**
**9704153642**


# పిల్లలలో కంటి క్యాన్సర్‌పై అవగాహన

- అవగాహన, నిధుల సేకరణకు 'వైటథాన్ రన్' నిర్వహణ
- డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వినీత్

**హైదరాబాద్, మే 19 (జనం సాక్షి):**
పిల్లలలో కంటి క్యాన్సర్‌పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని మాదాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జీ వినీత్ తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో పిల్లలలో రెటినోబ్లాస్టోమా (కంటికాన్సర్)పై నిర్వహించిన 'వైటథాన్ రన్'ను గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో మాదాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జీ వినీత్ జెండా ఊపి ప్రారంభించారు. 'వైటథాన్' రన్ ఇది ఆరో ఎడిషన్. ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం ప్రారంభమవుతుంది. ఏడు రోజులపాటు జరుగుతుంది. ఈ రన్ ద్వారా సేకరించిన నిధులతో రెటినోబ్లాస్టోమాతో బాధపడుతున్న పేద పిల్లలకు ఉచితంగా చికిత్స చేయడానికి, పరిశోధనకు వినియోగిస్తారు. ఈ సందర్భంగా వినీత్ మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా రోగులకు సహాయం చేసే ఉదాత్తమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దీని ద్వారా సేకరించిన నిధులు చికిత్స ఖర్చును భరించలేని రోగులకు ఉచితంగా చికిత్స అందించడానికి ఉపయోగించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ఐ ఇనిస్టిట్యూట్ ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ఐ క్యాన్సర్ హెడ్ డాక్టర్ స్వాతి కలికి మాట్లాడుతూ




'రెటినోబ్లాస్టోమా' కంటి క్యాన్సర్పై అవగాహన కోసం ఈ రన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లల కళ్లలో కనిపించే వైట్ రిఫ్లెక్స్ కంటి క్యాన్సర్ సంకేతం కావచ్చన్నారు. రిఫ్లెక్స్ ఉన్న పిల్లలను వెంటనే కంటి స్క్రీనింగ్ కోసం తీసుకెళ్లాలన్నారు. రెటీనాలో కణితి ఏర్పడటం ఈ వైట్ రిఫ్లెక్స్కు దారి తీస్తుందన్నారు. ప్రారంభ దశలో రెటినోబ్లాస్టోమాను గుర్తించడం చాలా కీలకమన్నారు. ఎందుకంటే, ఇది దృష్టిని, కంటిని సంరక్షించడంలోనూ ప్రాణాలను రక్షించడంలోనూ సహాయపడుతుందని తెలిపారు. రెటినోబ్లాస్టోమా వంశపారంపర్యంగా వస్తుందన్నారు. ఆయా కుటుంబాలలో తరువాతి తరం పరీక్షలు చేయించుకోవాల న్నారు. రెటినోబ్లాస్టోమా అనేది అరుదైన కంటి క్యాన్సర్ అన్నారు. ఇది ప్రధానంగా మూడేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. చికిత్సలో సాధారణంగా అనేక ఖరీదైన విధానాలు, శస్త్రచికిత్సలు ఉన్నాయని చెప్పారు. అనేక నెలల పాటు నిశిత పర్యవేక్షణ ఉంటుం దన్నారు. గత దశాబ్దంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 2500 పైగా రోగులకు చికిత్స చేసిందన్నారు. వీరిలో 60 నుంచి 65 శాతం మంది రోగులకు ఉచితంగా చికిత్స అందించామన్నారు. ప్రతి సంవత్సర రెటినోబ్లాస్టోమాతో బాధపడే 150 నుంచి 200 కొత్త కేసులకు చికిత్స చేస్తుందన్నారు. వీటిలో 40 శాతం తరువాతి దశలలో.. 10 శాతం చివరి దశలో ఉన్నాయన్నారు. ముందుగా గుర్తించడం, చికిత్స చేయ డం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ కంటి క్యాన్సర్ లేదా రెటినోబ్లాస్టోమా అనేది అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఆరేళ్ల పిల్లల వరకు కనిపించే విషయమన్నారు. ఈ వ్యాధి ఉన్నవారిలో 90 శాతం మందికి నయమయ్యే అవకాశం ఉందన్నారు. అయితే, ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స పొందడం చాలా అవసరమన్నారు. ఈ రన్లో 2200 మంది పాల్గొన్నారు.



## కాలువ కాదు ఇది రోడ్డు

**కాప్రా, మే 19 (జనం సాక్షి)**
ప్రతినిత్యం వేల సంఖ్యలో పాదచారులు, వాహనదారులు సంచరించే చక్రిపురం హై టెన్షన్ రోడ్డు, అటు సాకెట్, ఇటు దమ్మాయిగూడకు కలిసే ప్రధాన రహదారి. సాయి కృష్ణ నగర్ హై టెన్షన్ రోడ్డు సాకేత్ నుంచి సోనియాగాంధీ నగర్ దగ్గర పెద్ద కాలువలో కలిసే నాలాకు అడ్డంగా చెత్త అడ్డు పడడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు. అక్కడ నివసించే వ్యక్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇంట్లోకి వెళ్ల లేరు, బయటికి రాలేరు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతం నుండి చెత్తాచెదారం కొట్టుకు వచ్చి ఇలా జరిగి ఉండవచ్చు. వారం రోజులైనా పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది. ఇప్పటికైనా స్పందించి ఈ ప్రాంతంలోని ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రానున్న వర్షాలు కాలాన్ని దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు కోరుతున్నారు.



## సోనియా గాంధీ నగర్ ఫేస్ -1 కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

**కాప్రా, మే 19 (జనం సాక్షి)**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఆదివారం సోనియాగాంధీ నగర్ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్యామల బిక్షపతి, పలుగుల గోపాల్, తాండ్ర యాదగిరి, మైలారం బాల నరసింహ, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు సంక్షేమ సంఘం ప్రతినిధులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, పావని మణిపాల్ రెడ్డి, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, వంశరాజ్ మల్లేష్, సీతారాం రెడ్డి, రాములు యాదవ్, పలుగుల మహేందర్, బాల నరసింహ గౌడ్, సిద్దు గౌడ్, షాబాద్ దామోదర్ రెడ్డి, పలుగుల రమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.



## పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం:సిపిఎం

**మల్కాజిగిరి, మే19 (జనం సాక్షి)**
పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని సీపీఎం మౌలాలి డివిజన్ కార్యదర్శి మంగ పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం లోని మౌలాలి డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పుచ్చలపల్లి సుందరయ్య భూసామ్య విధానాలతో పాటు దళితవాడలలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వ్యవస్థ,అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహా వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. సుందరయ్య చివరి శ్వాస వరకు ప్రజల కోసమే జీవించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య వైశ్యమ్యాలు పెంచుతున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, కళావతి, నరసమ్మ, దేవమ్మ, పద్మ, లక్ష్మి, పృథ్వి, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఎంఆర్-ఎన్ఐఐహెచ్ నిమ్స్ ఆధ్వర్యంలో సదస్సు

**ఖైరతాబాద్, మే 19 (జనం సాక్షి):**
జాతీయ అరుదైన బ్లడ్ గ్రూప్ నమోదు కార్యక్రమం(నేషనల్ రెడ్ బ్లడ్ డోనర్ నమోదు) అవగాహన, బాంబే బ్లడ్ గ్రూప్ దాతల సత్కారం కొరకు ఐసీఎంఆర్-ఎన్ఐ ఐహెచ్ డా.మనీష, డా. బి.శాంతి నిమ్స్ బ్లడ్ సెంటర్ విభాగాధిపతి ఐసీఎంఆర్-ఎన్ఐఐహెచ్ నిమ్స్ ఆధ్వర్యంలో అరుదైన రక్త గ్రూప్, రక్త దాతల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ముఖ్య అతిధులుగా నిమ్స్ డైరెక్టర్ నగరి డా.బీరప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డా. లిజా రాజశేఖర్, రిజిస్ట్రార్ డా. శాంతి వీర్, మెడికల్ సూపరింటెండ్ నిమ్మ సత్యనారాయణ పాల్గొని బాంబే బ్లడ్ గ్రూప్ దాతలను సత్కరించి వారి ఆవశ్యకతను తెలియజేశారు. వారి సేవ స్ఫూర్తిని కొనియాడారు. ఈ అవగాహన సదస్సులో వివిధ బ్లడ్ సెంటర్స్ నుంచి ట్రాన్సఫ్యూ షన్ మెడిసిన్ స్పెసలిస్ట్ పాల్గొని అరుదైన బ్లడ్ గ్రూప్స్ గురించి వారి అనుభవాలను తెలియజే శారు. డా. స్వాతి కులకర్ణి ఐసీఎంఆర్-ఎన్ఐఐ హెచ్ అరుదైన బ్లడ్ గ్రూప్స్ నమోదు కార్యక్రమాన్ని, మాలిక్యులర్ టీసింగ్ గురించి తెలియజేశారు. డా. బి.శాంతి హెచ్ఓడీ బ్లడ్ సెంటర్ నిమ్స్ మాట్లాడు తూ అరుదైన బ్లడ్ గ్రూప్స్ కలిగిన బాంబే గ్రూప్దా తలను సత్కరించి, నమోదు కార్యక్రమం చేపట్టడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సదస్సు విజయవంతం చేసిన నిమ్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది డా.మహేష్, డా. మురళి, ట్రాన్సఫ్యూషన్ మెడిసిన్ వైద్య విద్యార్థులకు, టెక్నికల్ నర్సింగ్ సిబ్బందికి, వివిధ ప్రాంతాల నుండి హాజరైన డాక్టర్లకు ధన్యవాదములు తెలియజెశారు.



## సుందరయ్య ఆశయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి




సిపిఎం నాయకులు

**తాండూరు మే 19(జనం సాక్షి)**
దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ భారత పార్లమెంట్ కు సైకిల్ పై వెళ్లిన మొట్ట మొదటి ప్రతిపక్ష నేత సుందరయ్య అని తన జీవితం మొత్తం నిరడంబరంగా గడిపిన వ్యక్తి సుందరయ్య అన్నారు. అదే విదంగా అగ్రకులంలో పుట్టి దళిత, బహుజనుల కోసం చివరి వరకు పోరాటం చేసి, కుల వివక్షను రూపు మాపడం కోసం సహపంక్తి భోజనాలు చేయించి, భూమి లేని పేదలకోసం కూలి సంఘం పెట్టి తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి సైరాన్ ఊదిన వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అన్నారు. సింహపూరి (నెల్లూరు)నుండి బయలుదేరి దేశ రాజకీయాలను ప్రజల కోసం ఏమి చేయాలో చెప్పిన నేత సుందరయ్య, కడదాకా సిపిఎం పార్టీ కోసం పేద ప్రజల కోసం పోరాటం చేసిన దక్షిణ భారత దేశ కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సుందరయ్య అన్నారు.కామ్రేడ్ సుందరయ్య ఆశయల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్, యు.బుగ్గప్ప, లాలప్ప, రాములు, అంజిలప్ప, నరేష్, అమృతప్ప, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

- రాజ్యంగ ఫలాలు అందరికి అందేలా చూడడమే ఆయనకు మనమిచ్చే ఏకైక నివాళి
- మాల సంఘ మహిళ నేతలు నర్మద పరుశురాం, రూప చంద్రమౌళి

**కీసర, మే 19 (జనం సాక్షి)**
నవభారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా నిలిచారని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా చూడటమే మనము అయనకిచ్చే ఘన నివాళి అని మాల సంఘ మహిళ నేతలు గుజ్జుక నర్మద పరుశు రాం, పాడుగుల రూప చంద్రమౌళి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతీ ఆదివారం అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం 111వ అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమంలో ముఖ్యతిధులుగా పాల్గొనీ, జ్ఞాన మాల సమర్పించి, అనంతరం వారు మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అన్ని కూడా ఆయన రాసిన రాజ్యాంగం నుండి అందించిన ఫలాలేనని అన్నారు. ఆకలి, అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహెూ రాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారని అన్నారు. ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా నాయకులు గుజ్జుక పరుశురాం, మాల సంఘం పెద్దలు అబ్బులు, ఆర్జికె కాలనీ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, కార్యనిర్వక అధ్యక్షుడు నాగరాజు, సలహాదారులు యాటా రాజు, కోశాధికారి చెన్నయ్య, సభ్యులు చంద్రమౌళి, వెంకటేష్, గౌతమ్, తరుణ్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ లేకున్నా ప్రజల మధ్యనే ఉంటా

**నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ డి. రేఖ యాదగిరి**

**రాజేంద్రనగర్, మే19 (జనం సాక్షి)**
పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలపై ప్రతిఘటిస్తానని నార్సింగి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దార్గుపల్లి రేఖ యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జనం సాక్షి విలేకరితో మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా నార్సింగి మున్సిపాలిటీ నీ పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలతో అభివృద్ధి మున్సిపాలిటీ గా తీర్చిదిద్దానని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో అన్ని సౌకర్యాలు అనుభవించి బీఆర్ఎస్ పార్టీ డబ్బులకు అమ్ముడుపోయిన కౌన్సిలర్లకు తగిన బుద్ధి చెప్పాలని, ప్రజల సేవకి అంకితమైన నాపై వెన్నుపోటు పొడిచిన నార్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన కౌన్సిలర్లకు నార్సింగి ప్రజలు, పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.



## బీరప్పా చౌడేశ్వరి పండుగల మహెూత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో మే19 (జనం సాక్షి)**
ఘనపూర్ మండలంలోని మానాజీపేట గ్రామంలో జరిగిన బీరప్ప చౌడేశ్వరి పండుగల మహెూత్సవంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాదాన్యత ఇచ్చి సాగుతాగు నీళ్ళు సమృద్ధిగా అందించినందుకు పల్లెలలో ప్రజల అదాయామార్గాలు పెరిగి సుఖసంతోషాలతో పండుగలు జరుపుకుంటున్నారని అది రైతుల పట్ల కెసిఆర్‌కి ఉన్న చిత్తశుద్ధి అని కొనియాడారు. పండుగలవల్ల ప్రజలలో భక్తిబావాలు పెరిగి ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఈ సంబురాలను నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, కురుమూర్తి యాదవ్, పార్టీ అధ్యక్షులు రాళ్ళ.కృష్ణయ్య, జెడ్పిటిసి సామ్య నాయక్, ఎంపీటీసి నాగన్న యాదవ్, వెంకట్ నారాయణ రెడ్డి, శివన్న, సుక్క.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి

**బాధితుడు రమేష్‌కి ఎల్ఓసీ ఆందజేస్తున్న ఎమ్మెల్యే**

**ఎల్బీనగర్, మే 19 (జనం సాక్షి)**
హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనంకు చెందిన రమేష్ మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి ఆర్థికస్థితులు బాగలేక వారు వారి కుటుంబసభ్యులు ఎల్‌బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్‌కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాబై వేల రూపాయలు) ఎల్ఓసీ చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ..పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అనిత, మున్నా యాదవ్ పాల్గొన్నారు.



## న్యూరో విజన్ సెంటర్ ప్రారంభించిన కార్పొరేటర్

**ఎల్బీనగర్, మే 19 (జనం సాక్షి)**
బియన్‌రెడ్డి నగర్ డివిజన్ ఎస్‌కేడి నగర్‌లో డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో నూతన స్వర్ణ న్యూరో విజన్ సెంటర్ ను ముఖ్య అతిథులుగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో న్యూరో విజన్ సెంటర్ ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందని మరియు నూతన హాస్పిటల్ ప్రారంభించిన సందర్భంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు మరియు వచ్చే ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని,వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యజమాని కర్నాటి అనంతము, డాక్టర్ సుభాష్, కాలనీ మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం సెక్రటరీ సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు

**బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్**

**తాండూరు మే 19(జనం సాక్షి):**
రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తాండూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో సమగ్ర కులగణన చేపడుతామని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కులగణన పై ఏకగ్రీవ తీర్మానం చేశారు.జీవో 26ను విడుదల చేయడంతో పాటు150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసారని గుర్తు చేశారు .పార్లమెంట్ ఎన్నికల వలన బ్రేక్ పడింది కావున ఎన్నికలు ముగిసినందున జీవో 26 ప్రకారం బీసీ కులగణన ప్రక్రియను ప్రారంభించలని విజ్ఞప్తి చేసారు.కులగణన చేయకుండా బీసీ రిజర్వేషన్లు పెంచకుండా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ,మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.గత జరిగిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు ఆర్థికంగా లేరనే నేపంతో టికెట్లు ఇవ్వలేదని కనీసం స్థానిక సంస్థల ఎన్నికలో అయిన బీసీలు పోటీ చేసే అవకాశం రావాలంటే జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.





## రాయల్ ఇవి బైక్ షోరూం ప్రారంభం

**కాప్రా, మే 19 (జనంసాక్షి)**
డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆదివారం రాయల్ ఇవి బ్యాటరీ బైక్ షోరూం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సాయి జన్ శేఖర్‌లతో కలిసి అతిథులుగా హాజరై షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యజమాని జయకృష్ణ ను అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆటోమొబైల్ రంగంలో ముందు తరం మొత్తం ఎలక్ట్రిక్ వెహికల్ లదే అని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ వెహికల్ లకు మంచి డిమాండ్ ఉందన్నారు. ముందు చూపుతో ఇవి బైక్ షోరూం ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. వ్యాపారంలో లాభాలు పొందడంతో పాటు, వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందించాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని బ్రాంచీలు ప్రారంభించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు.



## ఎస్ఎస్‌కే పుత్రులు అన్ని రంగాల్లో రానించాలి

### ఎస్ఎస్‌కే సమాజ్ జాతీయ నాయకులు నామ జీ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
సోమవం శియ క్షత్రియ సమాజ్ ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్-ఎస్‌కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నాగురావు నామా జీ,రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ రవీందర్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం సహస్త్రార్జున క్షత్రియ సమాజ్ (ఎస్ఎస్‌కే) ఆధ్వర్యంలో పేదరికం, నిరక్షరాస్యత ,నిర్మూలన పై జరిగిన మిషన్ ఉద్ధాన్ సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. క్షత్రియ సమాజంలో ఉన్నతులు పేదలు ఉన్నారని అన్నారు.ప్రధానంగా నిరక్షరాస్యులను విద్యావంతులుగా చేయడానికి సమాజ్ సభ్యులు సహకరించాలని కోరారు. సమాజంలో నిరక్షరాస్యత తొలిగితే అన్ని రంగాల్లో రాణించదానికి అవకాశం ఉంటుందనీ అన్నారు. ప్రత్యేకంగా పెదాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. సమాజ్ సభ్యులు అప్పుడే అన్ని రంగాల్లో రాణించదానికి అవకాశం ఉంటుందనీ అన్నారు. ఈ సదస్సులో నారాయణపేట దూల్ పెట్, మది ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షులు నారాయణరావు, విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతా..!



- పుట్టిన గడ్డను, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేస్తా
- గురుకుల పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేస్తా
- ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి


**చిన్నంబావి మే 19 (జనం సాక్షి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారు, పెద్దదగడ గ్రామాలలో ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మించిన గ్రామం, అలాగే చదువుకున్న గ్రామాన్ని మొదట రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అందులో భాగంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణ రావు అన్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పిస్తు న్నామని పేర్కొన్నారు. ప్రతి మధ్య తరగతి మరియు పేదవారు స్థాయిని మించి కార్పొరేట్ స్కూల్ లక్షల కు పైగా ఫీజులు కట్టి అప్పుల పాలు అవుతున్నారని ఉన్నత విద్యను ఉచితంగా అభ్యసించి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయల కల్పనకు పటిష్ట చర్యలు చేపట్టామని, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థపై ప్రత్యేక దృష్టి సాధిస్తుందన్నారు. ఆయా పాఠశాలలో నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, కిచెన్‌లు ఏర్పాటు డైనింగ్ హాళ్లు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూంలు ఏర్పాటు చేయడం, డిజిటల్ విద్య వంటి వాటిని అమలు చేస్తోందన్నారు. విద్య, ప్రతి పేదవానికి ఉచితంగా అందాలని ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దదగడ ఎంపిటిసి పుష్పా వతి, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మ తేజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చం ద్రశేఖర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, మందడి చిదంబర్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, మాజీ సర్పంచులు సురేంద్ర సింగ్, రంజిత్ కుమార్, ఈదన్న యాదవ్, మందడి కృష్ణ, నరేందర్ గౌడ్, వద్దేమాన్ బిచ్చన్న, బొల్లి కురుమయ్య, బొల్లి శ్రీను, కరాల వెంకటేష్, శంకర్, మధు గౌడ్, మద్దిలేటి, యుగేందర్ గౌడ్, గంగారి శ్రీను, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడద్దు అండగా ఉంటాం

### చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే

### శ్రీరంగాపూర్ జెడ్పిటిసి యం రాజేంద్రప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపూర్ మే 19 (జనం సాక్షి)**



గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వనపర్తి జిల్లా అధ్యక్షుడు యం, రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ జెడ్పిటిసి సభ్యులు అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం తడిసిందని రైతులు ఆందోళన చెందరాదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యత లోపం పేరుతో రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కటింగులు చేయరాదని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# విత్తన కంపెనీల తీరు మారాలి..!

### రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**వనపర్తి బ్యూరో మే 19 (జనం సాక్షి)**



కల్తీ విత్తనాలు అమ్మే కంపెనీలు, డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని రైతు సమన్వయ అధ్యక్షులు డి. రామారావు,డి. శంకర్రావు వి.చంద్రయ్యలు డిమాండ్ చేశారు.ప్రతి యాడాది తెలంగాణ రైతులు విత్తన కంపెనీలు అమ్మే నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టపోతున్నామని, పత్తి, మిర్చి, సోయాబీన్,వరి లాంటి విత్తనాలను కంపెనీలు నకిలీవి రైతులకు అమ్మడం వలన తెలంగాణ వ్యాప్తంగా గతంలో రైతులు నష్టపోతున్నామని,విత్తన కంపెనీల వాళ్ళు మన రాష్ట్రంలో విత్తనోత్పత్తి కోసం సాగు చేసే విధానంలో పాటించాల్సిన పద్ధతులలో జరుగుతున్న లోపాలను పట్టించుకోకపోవడం ఒక ప్రధాన కారణం. 85 శాతం ఉండాల్సిన జర్మినేషన్ 60 శాతం ఉంటే కూడా రైతులకు కంపెనీలు విత్తనాలు అమ్ముతున్నాయి. ఇలా అమ్మడం రైతులను మోసం చేయడమే అవుతుందని వాపోతున్నారు.తెలంగాణ లో అవసరం ఉన్నప్పటికీ ఎఫ్ 1 విత్తనాలు ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు అమ్ముకొని ఎఫ్ 2 విత్తనాలు తెలంగాణ రైతులకు అమ్ముతున్నారు ఈ పద్ధతి ని విత్తన కంపెనీల వాళ్ళు మానుకోవాలని. నాణ్యమైన విత్తనాలు స్థానిక రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు.గత కొన్ని సంవత్సరాలుగా కొందరు పత్తి విత్తనాలు మహబూబునగర్ జిల్లా భుత్పురు, హైదరాబాద్ నగరంలో రామంతపూర్, వికారాబాద్, వరంగల్ లాంటి ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు అమ్మి రైతుల నష్టానికి కారణం అవుతున్నారు. ఇలాంటి వాళ్ళు తమ తీరు మార్చుకోవాలని రైతులు హెచ్చరించారు.రైతులు ఏ విత్తనం కొనుగోలు చేసిన విత్తనాలు అమ్మిన డీలర్ నుండీ అన్ని వివరాలతో తప్పకుండా రసీదు తీసుకోవాలి. కేవలం కంపెనీల ఆకర్షించే ప్రకటనలు, విత్తన కంపెనీల ఆర్గనైజరుల మాయ మాటలకు మోసపోయి రైతులు విత్తనాలు కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.గత ప్రభుత్వ హయంలో నకిలీ విత్తనాల వలన పంట నష్టపోతే అధికారులు విత్తన కంపెనీల మీద కాకుండా విత్తనాలు అమ్మిన డీలర్ ల మీద కేసులు పెట్టి చేతులు దులుపుకొన్నారు. 2022 లో టైయో గోల్డ్ అగ్రి బయోటెక్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వాళ్ళు మహబూబాబాద్ జిల్లా కే సముద్రంలో కల్తీ మిర్చి విత్తనాలు రైతులకు అమ్మితే రైతులు పంట నష్టపోయారు. దీనిపై రైతులు కోర్టుకు వెళ్ళితే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు.వరి విత్తనల కంపెనీలు పుట్ట గొడుగుల్లా పెట్టుకొని విత్తనం ఒకటే అయినా రకరకాల పేర్లు పెట్టుకొని ఎక్కువ ధరలకు అమ్ముతూ, రైతులను మోసం చేస్తున్నారని. విత్తనాల కంపెనీలు తమ తీరు మార్చుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కఠిన చర్యలు తీసుకోనెల చేస్తామని హెచ్చరించారు



## భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఉన్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ అన్నారు. ఆదివారం పాలమూరు యూనివర్సిటీలో వివిధ విభాగాల భవనాల్లో మహబూబ్ నగర్ పార్లమంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీస్ భద్రతను, సిసి కెమెరాల పనితీరును, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత కట్టుదిట్టంగా ఉండాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎంఎల్‌సి ఉప ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచిన స్ట్రాంగ్ రూంలను, సిసి కెమెరాల పని తీరు, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

## పేట లైన్స్ క్లబ్ అధ్యక్షుడుగా రఘుబాబు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్యక్షుడుగా ఎచ్.రఘుబాబు ఎన్నికయ్యారు. ఆదివారం లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట టౌన్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట టౌన్ 2024-25వ సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికను స్థానిక సీనియర్ లయన్ సభ్యులు కే సుదర్శన్ రెడ్డి, గందె రవికాంత్, మధుసూదన్ రెడ్డి, క్లబ్ డైరెక్టర్లు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోన్నారు. వచ్చే సంవత్సరానికి గాను క్లబ్బు అధ్యక్షుడిగా లయన్ హుల్సూర్ రఘుబాబు, కార్యదర్శిగా లయన్ మహేష్ గౌడ్, కోశాధికారిగా లయన్ సంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన కమిటీకి క్లబ్ సభ్యులందరూ జనరల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ కృపాకర్ రెడ్డి, క్లబ్బు ప్రస్తుత అధ్యక్షులు సంపత్ కుమార్ ధరక్ ,సభ్యులు కోనా వెంకటేష్, రాము సింగ్ ,రామాంజనేయులు ,మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులుగా యాదవులు రానించాలి

### యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



జిల్లాలో యాదవులు స్థానిక ప్రజా ప్రతినిధులుగా రాణించాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి అన్నారు. ఎమ్మెల్యే,ఎంపి నందమూరి ఎన్నికలు పూర్తి అయినవి త్వరలో రాష్ట్రంలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవ బందువులు ప్రజాప్రతినిధులుగా రనించాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి యాదవ్ అన్నారు. నారాయణపేట్‌లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆధ్యాత్మిక పరంగా గాని, రాజకీయంగా గాని సమాజానికి మార్గదర్శనం చేసిన వారసులుగా యడవజాతి ఉందని అయొక్క మూలాలు ప్రతి యొక్క యాదవునిలో ఉన్నాయని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన జాతిగా యాదవ సమాజం నిలిచిందని అందుకు ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవచేసే భాగ్యం మనకు దక్కేటట్లు ప్రజలలో భాగస్వాములు కావాలని అందుకు స్థానిక సంస్థలో జరిగే వార్డు మెంబర్ నుండి మొదలు ఉపసర్పంచ్, సర్పంచ్ ఎంపిటిసి, జడ్పీటిసి ఇతర ఎన్నికల్లో మనము తప్పక రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమం కోసమే భీమా

- కార్యకర్తలే నా కుటుంబ సభ్యులు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మే19 (జనం సాక్షి)**



కార్యకర్తల సంక్షేమం కోసమే భీమా పథకం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పార్టీ బిఆర్ఎస్ అని కార్యకర్తలే నా కుటుంబ సభ్యులని వారి శ్రేయస్సుయే నాకు ముఖ్యం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలం కాశింనగర్ గ్రామానికి చెందిన బీశం.సతీష్ ఇటీవల మరణించారు.సతీష్ గ్రామములో క్రియాశీల నాయకునిగా ఉండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. అతని మరణం పార్టీకి తీరని లోటని నిరంజన్ రెడ్డి అన్నారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ ద్వారా వచ్చిన కార్యకర్తల భీమా 2లక్షల రూపాయల చెక్ ఆయన భార్య బీసం భానుప్రియకి అందజేశారు. కుటుంబానికి తాను అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,గొఱ్ఱెల పెంపకం దారుల మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘు వర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నరేష్, దేవర్ల నరసింహ, జాత్రూ నాయక్, సంపత్ కుమార్, శంకర్ బి నాయక్, చాంధాపూర్ కురుమూర్తి, చిట్యాల రాము, గ్రామ నాయకులు రాము, మహేష్, తిరుపతి, మోతిలాల్, గోవిందు, చందు నాయక్, నరసింహ, వెంకటయ్య, నీలేష్, నాను నాయక్ తదితరులున్నారు.

# కళ్యాణలక్ష్మి సరేగానీ..తులం బంగారం ఏమైంది?



రాష్ట్ర బిఆర్ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల శారద

**వనపర్తి బ్యూరో మే19 (జనం సాక్షి)**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి కోసం 725కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు అట్టహాసంగా ప్రకటించి మహిళలను మభ్యపెట్టడాన్ని నందిమల్ల.శారద తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ..కెసిఆర్ ఇచ్చిన పథకాలకు మించి ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని అవే పథకాలను యధావిధిగా అమలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. మీరు ఇచ్చిన మాటప్రకారం కళ్యాణలక్ష్మితో పాటు తొలం బంగారు ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు 2500రూపాయలు ఇస్తామని, అర్హులైన మహిళలకు స్కూటీలు ఇస్తామని, మహిళలకు కెసిఆర్ కిట్టు పథకాన్ని కొనసాగిస్తామని, గ్యాస్ సబ్సిడీ ఇస్తామని, స్వయం ఉపాధి క్రింద సబ్సిడీ ఋణాలు ఇస్తామని చెప్పి మోసం చేసింది అని అన్నారు. ఇప్పుడు ప్రధానంగా కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం ఇస్తామని కోత పెట్టడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా మహిళలు చైతన్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు.

## ఉపాధ్యాయ బృందాన్ని అభినందించిన జిల్లా విద్యాధికారి

**వీపనగండ్ల, మే 20 (జనం సాక్షి)**




వీపనగండ్ల మండల కేంద్రంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన కోసం వచ్చిన జిల్లా విద్యాధికారి గోవిందరాజులు మరియు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ జిల్లా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందాన్ని పదవ పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీ చరణ్ పదవ తరగతిలో 9.5 జి.పి.ఏ సాధించి జిల్లా మూడో ర్యాంకు సాధించడం మరియు 9.0 జిపిఏ పైగా ఏడుగురు విద్యార్థులు సాధించడం, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ కృషి ఉపాధ్యాయ బృందం సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. ఉపాధ్యాయ బృందాన్ని అభినందించిన జిల్లా విద్యాధికారి గోవిందరాజులును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రంగాల అభివృద్ధి అధికారి యుగంధర్, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

### మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుడానికి ఎంతో దోహదపడతాయని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు . ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా న్యూ టౌన్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కబడ్డీ, బాస్కెట్ బాల్ వేసవి క్యాంపులను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థి దశనుండే విద్యతోపాటు క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, నేటి తరం యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని , క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల సహకరించేందుకు సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కురుమయ్య, కోచ్‌లు పాపారాయుడు, జనార్దన్ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు, బాస్కెట్ బాల్ కోచ్‌లు ఎండి ఖలీల్, ఎండి ఇలియాస్, వైఏ వాహిత్‌షా ఇతర సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాలమూరులో అరుణ గెలుపు ఖాయం

### నగర బిజెపి ప్రధాన కార్యదర్శి రాము

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



కేంద్రంలో మళ్ళీ మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీ కావడం ఖాయమని పాలమూరులో డికె అరుణ ఎంపిగా గెలువడం అంతే ఖాయమని నారాయణపేట బిజెపి ప్రధాన కార్యదర్శి అపిరెడ్డి పల్లి రాము ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. పోలి ంగ్ సరళి బిజెపికి అనుకూలంగా ఉందని అన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మో డీ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఈ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాబోతున్నారన్నారు. గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.

# నీలి రంగు నీడలో...

ఒరే రోహితూ.. వీలేంట్రా.. నువ్వేదో యిప్పుడే కొత్తగా వురితాడు మెడకేసుకొని వూయలేదో వూగుతున్నట్టు చెపుతున్నారు? నీ మెడలో నా మెడలో మనవాళ్ళందరి మెడలో వురితాడు లేనిదెప్పుడు చెప్పు? నువ్వు మీ అమ్మ కడుపులో పడినప్పుడు నీకు పేగుతాడు పడకముందే వురితాడు పడిందని వీళ్ళకు తెలీదు! పుట్టినప్పుడు బొడ్డుతాడు కోస్తారుగాని మెడలో వురితాడు కొయ్యరని కొయ్యలేరని వీళ్ళకు తెలీదు! తాడులేకుండా మనకి తనువుండదని కూడా వీళ్ళకు తెలీదు! ఒరే గుర్తుందిరా.. నువ్వు చిన్నప్పుడు నా మెడలో ఈ తాడేమిటీ అని అడిగేవాడివి! అమ్మ యేమంది? బ్రామ్మర్లకి జంద్యమెలాగో మనకి యీ వురితాడు అలాగ అనేది! మూతికి ముంత – ముడ్డికి తాటాకు కట్టుకోడం కన్నా మెడలో తాడుంటే తప్ప కాదంది! తప్పు చేసినప్పుడు తప్ప దానితో ప్రమాదం లేదంది!

ఏదయినోరే.. నువ్వు తప్పు చేసావురా.. ఆల్లు యిదము అంటే యిదము.. పదము అంటే అదే పదము.. అలా అని వుంటే యిప్పటికి బతికిపోదువు కదరా.. లోకమెలా చచ్చి బతికిపోతోందో చూస్తున్నావు కదరా.. నువ్వెందు కురా బతికి చచ్చిపోదామనుకున్నావ్?

కొత్తేట్రా నీకు.. నువ్వు అద్దంలో చూసుకుంటే మసిబొగ్గు అని నవ్వినోల్లని యేమన్నావ్? నలుపు కూడా వొక రంగే అన్నావ్! నువ్వు చదివితే కలక్టర్ దిగాడండీ అని బడిలో నవ్వినట్టే యూనివర్సిటీలోనూ ఆమాట అనకుండా నవ్వినోల్లని యేమన్నావ్? నానవ్వు నాదన్నావ్! నిజమేరా.. నీ నవ్వు యెవరూ కాపీ కొట్టలేరు! నువ్వు వాళ్ళలాగ నవ్వనందుకు వాళ్ళు యెంతో యేడ్చారు! నువ్వు ఆకాశంలో నక్షత్రాలను చూస్తుంటే వాళ్ళు నీ పాదాల బురదని చూసారు! నీ నీలిరంగు జుబ్బా వాళ్ళకి నచ్చలేదు! వాళ్ళు కాషాయపు గోచీ కట్టమన్నారు! కట్టనన్నావు! కట్టిందే కట్టడం నాకు నచ్చదన్నావ్! పైగా గోచీ కనపడితే చింపుతానన్నావ్! కాషాయానికి అంటిన రక్తపు మరలు నీకు నచ్చలేదు! దాని మాంసపు వాసన వొంట్లో తిప్పుతోందన్నావ్! తోడేలుగా మారలేనన్నావ్! వాళ్ళంతా విడిచిన బట్టలే తొడుక్కున్నారు.. వాడిన చెప్పులే వేసుకున్నారు.. వాడేసిన కళ్ళజోడే వాడుతున్నారు.. నా కళ్ళజోడు నాదన్నావ్! మీ కళ్ళజోడుతో చూడనన్నావ్.. చూడలేనన్నావ్! వాళ్ళు తాగి వదిలిన తీర్థమే తాగుతున్నారు. యెంగిలి తింటూ ప్రసాదమన్నారు.. పెట్టినబొట్టే పెట్టుకున్నారు. నెత్తికి కాషాయం చుట్టుకున్నారు. నంది అంటే నంది అన్నారు.. పంది అంటే పంది అన్నారు.. ఆ పాతాలే ప్రొఫెసర్ల నుండి వీసీ దాక పాడుతుంటే అరిగిన రాగం అందుకోనన్నావ్! ఆ రాగంలో ఆర్తనాదాలు వున్నాయన్నావ్! వాళ్ళ పలుకు పలకలేక పోయావ్! ఊపిరి సలపడం లేదన్నావ్! ఉరితాడు తడుముకున్నావ్! యూనివర్సిటీలో చేరినరోజు మెడలోని వురితాడు తీసి నాకింక దీనితో పనిలేదని తీసి విసిరి పారేసావ్! వీసీతీసి దాచాడు!

నువ్వేమి తినాలో.. నువ్వేమి తాగాలో.. నువ్వేమి ఆలోచించాలో నీబాగుకోరి చెపుతామంటే కాదనేసావ్! వాళ్లకు నచ్చినట్టు తుమ్మడం రాదన్నావ్.. వాళ్లకు నచ్చినట్టు దగ్గడం రాదన్నావ్.. వాళ్ళలా పోతపోసినట్టు వుండరా అంటే వుండలేనూ రాత మార్చుకుంటానూ అన్నావ్.. నారాత నేనే రాసుకుంటానూ అన్నావ్.. అందరూ ఎద్దుకి మొక్కితే నువ్వు పొద్దుకి మొక్కావ్..

నా అభిమతం నాదన్నావ్.. వాడి మతం కాదన్నావ్.. వెక్కిరించాడు.. నువ్వు యెర్రగా చూస్తే తప్పయిపోయిందని అన్నాడు.. ఈ చేత్తో క్షమాపణ పత్రం రాసిచ్చాడు.. ఆ చేత్తో పిటీషనూ యిచ్చాడు.. పోలీసులకి బెదరలేదు.. ఆస్పెటిల్ సాక్షం చెల్లలేదు.. కమిటీ కథ ముగిసింది అంది.. వాడు భయపడ్డాడు.. భంగపడ్డాడు.. వొకపక్క కోర్టుకెక్కాడు.. మరోపక్క కుర్చీకి బావురుమన్నాడు.. మేమంతా మీ వానరసైన్యం అని, యిలా అయితే రామరాజ్యాన్ని నిలబెట్టలేమన్నాడు.. ముగిసిన కథ మళ్ళీ మొదలయి మొదటికొచ్చింది.. కోర్టులు తీర్పివ్వకముందే కొరడాదెబ్బలకి మంత్రిగారి అర్జీల మీద అర్జీలు..


శాంతిభద్రతల సమస్య.. సంఘవిద్రోహుల సమస్య.. తీవ్రవాద సమస్య.. కులోన్మాద సమస్య.. సమస్యల తీవ్రతని గుర్తించిన రాణీగారు ఆదేశాలు.. ఆజ్ఞలు.. వీసీ తలారయ్యాడు.. మూటాముల్లె తీసి పడేసాడు.. నిన్నూ నీ నలుగురు నేస్తాలని బహిష్కరించాడు!

మీరంతా గుంపుగా తిరగకూడదన్నాడు! బహిరంగప్రదేశాల్లో తిరగకూడదన్నాడు! ఒంటరిగా మీకు మీరే వొక జైలు కావాలన్నాడు! వర్సిటీలో నివాసం వుండరాదన్నాడు! చెట్టుకింద పిట్టలయ్యారు! ఎండనక వాననక పగలనక రాత్రనక వెలిలో చలిలో వున్నారు! ఆగక, ఆందోళన చెయ్యకూడదన్నాడు! ఆకలికి అరవకూడదన్నాడు! యిదే కాప్ తీర్పన్నాడు! అదే సాంఘీక బహిష్కారం అన్నాడు! సరే అని సిద్ధమైపోయారు.. మనకి వెలి కొత్త కాదుగా? వూరిలో వెలి! బడిలో వెలి! గుడిలో వెలి! పేరుపెద్ద వూరుదిబ్బ అయిన హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ నట్టనడుమన వెలి! వెలి వాడ! మనమున్న చోటల్లా వెలివాడే! చలికీ పులికీ దొరకనివాడు మనలో యెవడు అన్నావ్! నేస్తం జ్వరంతో వుంటే మనము యిలాగే చచ్చిపోవాలా అని బెంగపడ్డావ్! అమ్మవాళ్ళకి డబ్బులు పంపలేదని బాధపడ్డావ్! ఫెలోషిప్ రాని ఫెలోస్ అయిపోయారు మీరు! ఏడు నెలలు ఎండబెట్టారు! యిప్పుడు మీడియాకి మంచి ఫుటేజి.. గొప్ప రేటింగ్.. యాడ్స్‌తో యిన్కం పెరిగింది.. ఒక్క నా కొడుకూ మంచు ముద్దలైనప్పుడు రాలే.. నువ్వు మాంసపు ముద్దవైతే తప్పు! అంత గుట్టుగా అంచెలంచెలుగా చెండుకు తిన్నారని ఆగేవా? వాడొక బంటు.. వాడొక బానిస.. వాడొక కీ యిస్తే తిరిగే మరబొమ్మ.. కుర్చీకి కాళ్ళొత్తే వాడెవడయినా వాడొక తలారి.. తలారి పనేంటి? తలలు తియ్యడమే! పది తలలు రాలినట్టే పదకుండో తల! వాడి లెక్కలు వాడివి! తల నువ్వు తీసేది యేమిటి! నా తల నేనే తీసుకుంటానన్నావ్! యింత విషమిమ్మన్నావ్! లేదంటే నా వురితాడు నాకివ్వు అన్నావ్! ఎప్పటిలాగే మళ్ళీ మెడలో ఉరితాడు వేసుకున్నావ్.. ఉసురు తీసుకుంటావని అనుకోలేదని నీ నేస్తగాళ్ళు దొంత ప్రసాదు, చెముడుగుంట శేషయ్య, పెద్దపూడి విజయ్, వేల్పుల సుంకన్న వెక్కి వెక్కి యేడుస్తున్నార్రా.. నువ్వు చుక్కల్లో కలిస్తే చూడరా.. ఉరికి ఉమన్న గది వాడుకున్నానని క్షమాపణలు అడిగావు, చావడానికి చోటుకూడాలేని నీ లోలోపలి ఖాళీతనమేమిటో.. నిన్ను కమ్మేసిన శూన్యమేమిటో బోధపడినట్టు వుమన్న శూన్యంలోకి చూస్తున్నాడు చూడు.. ఏయస్ఏ ని నీ కుటుంబమన్నావ్.. క్షమిస్తారని యెంత నమ్మకంరా నీకు? రోజుకూలి చేసి రోజూ నీకు అన్నం పెట్టి చదివించిన అమ్మ నువ్వు ఆత్మహత్య చేసుకోలేదని హత్య చేసారని అర్థం చేసుకుంది, కడుపు తీపికి పేగులు తెగేలా యేడుస్తోందిరా.. తమ్ముడూ చెల్లీ నమ్మకమిచ్చే నువ్వు లేక బితుకుబితుకుమంటున్నార్రా..నువ్వన్నట్టు 'గాయపడకుండా నిజంగా ప్రేమించడం చాలా కష్టం అయింది' రా..'నన్ను నేను చంపుకోవడానికి యెవరూ బాధ్యులు కారు' అని భలే మర్యాదలు పాటించావులే! విష సర్పాలకు పాలు పోసినట్టు లేదూ నీ మంచితనం? నీ హత్యకు నువ్వే కారణం అని యెంత అబద్ధం ఆడావురా?! నిజం తెలిసిన నేనే కాదు, లోకం మొత్తం నిన్ను క్షమిస్తుంది లే! నిన్ను వురితీసిన చోట నీ స్థూపం రాబోయే తరాలకు చెప్పాల్సిన పాఠమేదో చెపుతుందిలే! సైన్సు రచయితగా నీ రచనలు చదివే అదృష్టం మాకు లేకపోయినా– నీవు నడిచిన తోవ యెరుకనిచ్చి రేపటి చరిత్ర చెద పట్టకుండా కొత్తతరానికి యివ్వాల్సిన ఆయుధమేదో యిస్తుందిలే!

చివరిగా నీవన్న నీ మాటతో గొంతులో గొంతు కలిపి.. జై భీమ్!




# స్త్రీలు స్వయంపోషకులు కావాలి



సిద్ధాంతాన్ని బాగా జీర్ణించుకున్నాం, తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం అని చెప్పుకుంటున్నారు కానీ వారికి తెలిసో తెలియకో కుల వివక్షతను పాటిస్తూనే ఉన్నారు. నా చిన్నప్పుడు పార్టీ ముమ్మరంగా ఉద్యమాలు నడుపుతున్నప్పుడు చాలా చక్కని సంస్కరణలు ప్రవేశపెట్టారు. వర్ణాంతర వివాహాలు, కులమత ప్రసక్తి లేకుండా జరిగేవి. ఇప్పుడు అలా లేదు. వామపక్షీయులు కూడా తమ కులంలో వారినే పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. పిల్లలు అడుగుతున్నారని గుళ్ళకు తీసుకెళ్ళి పెళ్ళి చేస్తున్నారు. లక్షలకు, లక్షలు కట్నాలు డిమాండ్ చేయడం, ఏవైతే వద్దంటున్నామో అవి కూడా పార్టీలో ప్రవేశించాయి. ఒకప్పటి భావాలు ఇప్పుడు లేవు. అందుచేత కులం గురించి పట్టించుకుని కుల సమస్యపై నిజాయితీగా పనిచేయాలి.

ఇప్పుడు రచయిత్రిగా పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నాను. ఇప్పుడు వస్తున్న పత్రికలు వ్యాపార దృష్టితో నడిపిస్తున్నారు. దానిలో బాగా పేరున్న రచయితలు, రచయిత్రుల రచనలనే ప్రచురిస్తున్నారు. ఎవరైనా రాయగా, రాయగా ప్రసిద్ధులవుతారు, పేరు వస్తుంది. కథాంశాలు బాగుంటాయి, సమాజానికి పనికి వస్తాయి. నేను ఎస్.సి.ని అవడం, స్త్రీ అవడం చేతనే నేను వ్రాసిన వ్యాసాలు, కథలు పంపితే పత్రికల్లో వేసుకోవడం లేదు. మీరు సామాజిక స్పృహతో రాస్తారు అంటారు. అయినా కథలు పంపితే వేసుకోవడం లేదు ఎందుకండీ. ఎవరూ ప్రచురించడం లేదు, ఏం చెయ్యాలి?

అందరూ ఒక్కసారిగా రంగనాయకమ్మ, సీతాదేవి కాలేరు. నాలాంటి వారికి అవకాశం లేదు. అదే పెద్ద బాధ. 'పొలిమేర' పేరుతో ఒక నవల రాసి సంవత్సరం అయింది. దళిత సమస్యల మీద, మతం మార్చుకోవడం, దాని సమస్యలు, అలాగే చదువుకున్న వాళ్ళు తమ జాతికి అందుబాటులో ఉండి సహాయపడుతున్నారా? అనే అంశాల చుట్టూ రాశాను. కానీ ఎవరైనా ప్రచురిస్తారని నమ్మకం లేదు. అందుకే పంపలేదు. "భూమిక" లాంటి స్త్రీల పత్రికలు ఇంకా చాలా రావాలి. మాతృక, మానవి చాలవు, ఇంకా రావాలి. అప్పుడే స్త్రీల సమస్యలు వెలుగులోకి వస్తాయి. అవి చదివి సాటి స్త్రీలు తమ స్థానం తెలుసుకుని ముందుకు పోగలుగుతారు.

స్త్రీల రిజర్వేషన్ బిల్లు విషయానికి వస్తే ప్రతి రాజకీయ పార్టీ వాళ్ళు తాము అధికారంలోకి వస్తే బిల్లును పాస్ చేస్తాం అంటున్నారు, కానీ ఎవ్వరూ చేయడం లేదు. 1975లో నేను ఏలూరులో నల్లజర్ల పంచాయతీ సమితి కార్యాలయంలో మహిళా దినోత్సవం రోజున ఒక తీర్మానం పెట్టాను. వెనుకబడిన వర్గాలు ఎవ్వరైనా సరే స్త్రీలు కూడా ఈ వర్గానికి చెందుతారు, వెనుకబడిన వర్గానికి ఏ విధంగా రిజర్వేషన్ ఇస్తామో, అలాగే స్త్రీలకు కూడా ఇవ్వాలని తీర్మానం పెట్టాను. అది ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. స్త్రీల రాజకీయ రిజర్వేషన్ బిల్లు సంవత్సరాలుగా నలగడమే కానీ ఇంకా రాలేదు. నిజానికి, స్త్రీలకు 50% రిజర్వేషన్లు ఉండాలి.

స్త్రీలపై హింస పెరుగుతోంది. ఇప్పుడు వేగవంతమైన జీవితం ఉంది. జనానికి ధన వ్యామోహం ఎక్కువైంది. మీడియా ప్రభావం చాలా ఉంది. సినిమా, టీవీ సీరియల్స్ హింసను ఎక్కువగా చూపిస్తున్నాయి. ఈజీగా డబ్బు సంపాదించడం కోసం హత్యలు చేస్తున్నారు. స్త్రీలను ఎలా దోచుకోవచ్చో చూపిస్తున్నారు. ఈ ప్రభావం యువతరం మీద పడుతోంది.

స్త్రీని దోపిడీ చేయగల వస్తువుగా వాడుకుంటున్నారు. తన్నుకోవడం, పొడుచుకోవడం లాంటి వాటిని ఆనందంగా చూస్తున్నారు. వీటిని అరికట్టే పనిని ప్రభుత్వాలు చేయడం లేదు. వారికి ఓట్ల రాజకీయాలు తప్ప ప్రజల సమస్యలు పట్టడం లేదు. ప్రజల కోసం పాటుపడుతున్నామని ప్రచారం చేస్తున్నారు, కానీ వారి దృష్టి అంతా ఓట్ల మీదే ఉంది. సమాజంలో జరుగుతున్న ఈ ఘోరాలు, హత్యలు, దొంగతనాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఇందులో వారి అనుచరగణం కూడా ఉంటారు.

నేను ఎక్కువగా ఆలోచించేది స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్య వరకట్నం గురించి. ఇది ఇంకా ఇంకా ఎక్కువ కావడానికి చదువుకున్న స్త్రీలు కూడా కారణం. ఉదా:%-% డాక్టర్ చదువుకున్న ఒక అమ్మాయి పెళ్ళి చేసుకోవాలంటే ఇంకో డాక్టర్‌ను, అతను మగాడ్కె పుట్టి, డాక్టర్ అయి ఉంటే మాత్రం 50 లక్షల కట్నం ఎందుకు ఇవ్వాలి? ఆత్మగౌరవం ఉండనక్కరలేదా? అనేక విధాలుగా సంపాదించి తల్లిదండ్రులు అల్లుళ్ళను కొనుక్కోవడం ఏమిటసలు? సంసార జీవితం కోసం ఇన్ని డబ్బులు పోసి కొనుక్కోవాలా? లక్షలు పోసి భర్తలను కొనుక్కోనక్కరలేదని ఆలోచించే ఆడపిల్లలు రావాలి.

ప్రేమించి పెళ్ళి చేసుకున్నవాడు కూడా వరకట్నం కోసం భార్యను హింసిస్తున్నాడు, చంపుతున్నాడు. స్త్రీలు స్వయం పోషకులు అయిననాడు, లొంగిపోకుండా ఉన్ననాడు ఈ సమస్య తీరిపోతుంది. మనకు నచ్చినవాడు, కట్నం తీసుకోనివాడు ఎప్పుడ్కైతే ఎదురుపడతాడో అప్పుడే చేసుకుందాం అనే గట్టి నిర్ణయం అమ్మాయిల్లో ఉండాలి. నేను తల్లిగా ఆలోచించాను. నా కొడుకులకు కట్నం అడగలేదు. నా కూతురికి ఇవ్వలేదు. వర్ణాంతర వివాహమే చేశాను. నా కూతురు బ్యాంక్‌లో పనిచేస్తుంది. ఎన్నో లక్షలు సంపాదిస్తుంది కదా మళ్ళీ కట్నం ఎందుకు? పైసా కట్నం ఇవ్వను అన్నాను. అది ఒప్పుకొన్నాక పెళ్ళి జరిగింది. వర్ణాంతరం తప్పకుండా ఉండాలని నా అభిప్రాయం.

ప్రతి మనిషి జీవితంలో కూడా జ్ఞాపకం పెట్టుకునేవి ఉంటాయి. కొన్ని ఆనందం కలిగించేవి, కొన్ని తృప్తిని కలిగించేవి,

మరికొన్ని అసంతృప్తిని కలిగించేవి ఉంటాయి. నా బాల్యంలో, విద్యార్థి జీవితంలో నాకు మంచి ఎక్స్‌పోజర్ ఉంది. విభిన్న ప్రదేశాలకు, విభిన్న కుటుంబాలకు ఎక్స్‌పోజ్ అయ్యాను. దర్శి చెంచయ్య గారు, మా అన్నయ్య మంచి మిత్రులు. వాళ్ళ ఇంట్లో ఉండి చదువుకున్నాను. వాళ్ళింట్లో క్రమశిక్షణతో పెరగడం అనేది చాలా గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. మా అన్నయ్య రాజమండ్రి జైలులో ఉండేవాడు. నేను పాటలు బాగా పాడేదాన్ని. మహీధర రామ్మోహనరావు గారి ఇంట్లో ఉండి కూడా చదివాను. వారింట్లో కమ్యూనిస్ట్ సాహిత్యమే కాకుండా గురజాడ, చలం, గోపీచంద్ పుస్తకాలుండేవి. బాగా చదివేదాన్ని. సాహిత్యంలోని లోటుపాట్లు, మంచి చెడ్డలు విశ్లేషించి చెప్పేవారు. అన్నీ అర్థమయ్యే అవకాశం కలిగింది. వాళ్ళింట్లో పెరగడం గొప్ప అవకాశం, అదృష్టంగా భావిస్తున్నాను. ఇవన్నీ నా మనసులో మంచి జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి.





## ఇంటి నిర్మాణం కోసం భారీ వృక్షం నరికివేత

**రాజేంద్రనగర్, మే19 (జనం సాక్షి) :**


అసలే ఎండాకాలం ఏ కాస్త సమయం దొరికిన చెట్ల నీడల్లో సేద తీరాలని భావించే ఈ రోజుల్లో సొంత స్వలాభం కోసం తన ఇంటి ఎదుట నిర్మాణంలో భాగంగా ఓ భారీ వృక్షం అడ్డు వస్తుందని ఏకంగా దానిని నరికేశాడు. ఈ సంఘటన మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తిరుమల హిల్స్ కాలనీ లో చోటు చేసుకుంది. సర్వే నెంబర్ 87,119 ప్లాట్ నెంబర్ 56 తిరుమల హిల్స్ కు చెందిన మహమ్మద్ ఇక్బాల్ ఖాన్ అనే వ్యక్తి తిరుమల హిల్స్ కాలనీలో తాను ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఎవరిని లెక్క చేయకుండా తానే నియంతగా వ్యవహరిస్తున్నాడని కాలనీవాసులు వాపోయారు. ప్రకృతి విరుద్ధంగా చెట్టు నరికి వేయడం పై స్థానిక తిరుమల హిల్స్ మాజీ అధ్యక్షుడు పి. అవినాష్ మణికొండ మున్సిపాలిటీలో నీడనిచ్చే చెట్టుని నరికి వేయడంపై మున్సిపల్ కమిషనర్‌కు ,అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని లికితాపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. అలాగే అతను నిర్మిస్తున్న ఇంటి నిర్మాణంలో 185 గజాల స్థలంలో 220 గజాలు అక్రమ నిర్మాణం చేపడుతున్నారని దీనిపై హైకోర్టు లో కూడా పెండింగ్ కేసు నడుస్తుందని అతనికి ఏమాత్రం విద్యుత్ సరఫరా లేదని అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్నారని దానిని వెంటనే రద్దు చేయాలని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

## మాపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

- కౌన్సిలర్లు జి. శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, పత్తి ప్రవీణ్ కుమార్

**రాజేంద్రనగర్, మే19 (జనం సాక్షి) :**

కౌన్సిలర్లు డబ్బులకు అమ్ముడుపోయారని మాపై లేనిపోని అపవాదులు చేస్తే సహించేది లేదని వాటిని ఆధారాలతో సహా నిరూపించాలని అదే నిజమైతే మేము కౌన్సిలర్లు గా పార్టీకి రాజీనామా చేస్తామని కౌన్సిలర్లు జి. గంగిడి శివారెడ్డి, పత్తి ప్రవీణ్, గోపాల సునీత లు మాజీ వైస్ చైర్మన్ జి.వెంకటేష్ యాదవ్ పై సవాల్ విసిరారు.ఆదివారం గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీ లో మాజీ వైస్ చైర్మన్ జి. వెంకటేష్ యాదవ్ అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు డబ్బులకు అమ్ముడుపోయారని పలు వార్త పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము భారాస ప్రభుత్వంలో ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడినామని మమ్ము నమ్ముకున్న ప్రజలకు ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ లోని 6 గ్యారంటీలు ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా చేయాలని కాంగ్రెస్ పార్టీలోకి చేరామన్నారు. వైస్ చైర్మన్ జి. వెంకటేష్ యాదవ్ నాపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఆయన నార్సింగి మున్సిపాలిటీలో ని హెచ్ఎండిఎ లేఔట్ లో 300నుండి 303,306,311,313 నుండి 315 వరకు గల సర్వే



నంబర్లలో హెచ్ఎండిఏ ఫైల్ నెంబర్ 3030/ ఎంపి2/ హుడా/91లో 1608 గజాల స్థలం కబ్జా చేసి ఆ స్థలం ప్రహరీ కోసం మున్సిపాలిటీలో రూ.10 లక్షల నిధులు కేటాయించి, టెండర్ పెట్టించి, పనులు నిలిపివేసి స్థలం కబ్జా చేశాడని, నార్సింగి సర్వే నంబర్ 302,303,305 ల లో రెడ్డి బలిజ, దర్జిలలో 1500 గజాల స్థలం కబ్జా చేశాడని, అలాగే గత భారాస ప్రభుత్వం లో స్మశాన వాటికలు అభివృద్ధి జరుగగా నార్సింగి లో మాత్రం అభివృద్ధి జరగక వైస్ చైర్మన్ అడ్డుకున్నారని వివరించారు. అలాగే గండిపేట మండలం విల్లా స్పేస్ గేటెడ్ కమ్యూనిటీ లో ఇండ్లు లేని 16 ప్లాట్ లకు ఇంటి నంబర్లు అక్రమంగా ఇప్పించి అక్రమార్జనే ధ్యేయంగా వ్యవహరించాడని మాపై అసత్య ఆరోపణలు చేసిన మాజీ వైస్ చైర్మన్‌ని నిరూపించి తీరాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఉషారాణి, దుర్గేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైలారం శ్రీనివాస్, కిరణ్ లు పాల్గొన్నారు.

## మర్రిచెట్ల శివాలయం క్రాస్ రోడ్ జలమయం

**ఇబ్బంది పడ్డ జనం...**

**ఎల్బ్ నగర్ మే 19 (జనం సాక్షి ) :**

అకాల వర్షం కారణంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వర్షపు నీరు నిలిచి ఇబ్బందికరంగా ఉందని కాలనీ వాసులు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ద్రుష్టి కి తీసుకోని వచ్చారు. సంబంధిత జిహెచ్ఎంసి ఏ.ఈ నరేందర్ తేజ ను నిలిచిన వర్షపు నీరును తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడంతో వర్షపు నీరు నిలిచిన కాలనీలలో వర్షపు నీరు పోయే విధంగా సంబంధిత సిబ్బందితో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వర్షం నీటి సమస్య ఎక్కడ ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేసారు.

**మధురానగర్‌లో వైన్స్ షాప్ వద్ద ఓ యువతి హల్‌చల్ చేసింది. మద్యం కొనేందుకు వెళ్లిన తన భర్తపై వైన్ షాప్ సిబ్బంది దాడిచేయడంతో తన స్నేహితులతో కలిసి ప్రతీకారం తీర్చుకున్నది. అడ్డుకోబోయిన పోలీసులపై కూడా దాడిచేసిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది**

## నిలువెత్తు నిజాయితీకి ప్రతిరూపం పుచ్చలపల్లి సుందరయ్య

**రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్**


**శేరిలింగంపల్లి, మే 19 (జనంసాక్షి) :**

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ఓవైపు నిరంతరం పాటుపడుతూనే... తాడిత పీడిత ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన మహోన్నత నేత పుచ్చలపల్లి సుందరయ్య అని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ పేర్కొన్నారు. ఈ మేరకు సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఈ ప్రభాకర్ నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి సాగర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భక్తులతో కలిసి సాగర్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య అంటేనే నిజాయితీకి నిలువెత్తు రూపం అని, తన కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి సమాజ శ్రేయస్సు కోసం, శ్రమ దోపిడీకి గురవుతున్న తాడిత పీడిత ప్రజల స్వేచ్చ కోసం నిర్విరామంగా కృషి చేశారని వివరించారు. తాను ప్రజా ఉద్యమంలో పనిచేస్తున్నందున సమాజాన్నే తన కుటుంబంగా భావించి పిల్లల్ని సైతం ఆయన వద్దనుకోవడం సుందరయ్య ఔన్నత్యానికి తార్కానంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ అభివర్ణించారు. నిజానికి సుందరయ్యది ఓ పెద్ద పలుకుబడిన కుటుంబం అని, అయినప్పటికీ భూస్వామ్య వ్యవస్థకు, దురతనానికి ఆయన ఎప్పుడు బానిస కాలేదని, చిన్నతనం నుండి తన ఇంట్లోనే ప్రశ్నించడం మొదలు



పెట్టిన మహానేత అని వారు కొనియాడారు. మహిళలను చిన్న చూపు చూడడం, కూలీలకు వేరుగా భోజనం పెట్టడం, కొన్ని వర్గాలను అంటరాని వారిగా భావించడం సుందరయ్యకు సుతరాము ఇష్టముండేది కాదు. నాటి స్వాతంత్ర పోరాటంలో క్రియాశీల పాత్రను పోషించిన పుచ్చలపల్లి సుందరయ్య హంగు ఆర్భాటం లేని మతాంతర వివాహాన్ని ఆయనలోని ఒక గొప్ప అభ్యుదయ కోణమని వారు పునరుద్ఘాటించారు. ప్రతి భారతీయుడు పుచ్చలపల్లి సుందరయ్య భావజాలాన్ని అలవర్చుకోవడంతోపాటు నిరాడంబరత, అంటరానితనం, శ్రమ దోపిడి, స్వార్థం వంటి దుష్ట గుణాలను విడిచిపెట్టి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఆర్. సాంబశివరావు, శ్రీనివాస్, శేరిలింగంపల్లి ఏరియా కన్వీనర్ శోభన్, కృష్ణ, రవీందర్, అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆ మోడ్రన్ ఫ్యామిలీలో భార్య, ఇద్దరు పిల్లలు మిస్సింగ్

**విగ్రహాలను ఎత్తికెళ్లిన దుండగులు భర్త విగ్రహాన్ని మిగిల్చారు**

**జూబ్లీహిల్స్/ హైదరాబాద్, మే19 (జనం సాక్షి) :**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన బొమ్మలను దుండగులు ఎత్తుకెళ్లారు. 2021లో జూబ్లీహిల్స్‌లోని నార్నె రోడ్డులో ఒక మోడ్రన్ ఫ్యామిలీ విగ్రహాలను జీహెఎంసీ ఏర్పాటు చేసింది. భార్య, భర్త.. వాళ్ల ఇద్దరు పిల్లలు.. కుటుంబమంతా సరదాగా షాపింగ్‌కు వెళ్లివస్తున్న థీమ్‌తో విగ్రహాలను ఏర్పాటుచేశారు. చూసేందుకు ఎంతో ముచ్చటగా ఉన్న ఆ విగ్రహాలు అందర్నీ ఆకర్షించేవి. చాలామంది ఆ స్పాట్‌లో ఫోటోలు తీసుకునేవారు. అయితే ఆ చక్కటి కుటుంబంపై ఎవరి కన్ను పడిందో ఏమో.. భర్తను వదిలేసి భార్య, ఇద్దరు పిల్లల్ని ఎత్తుకెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అంత పెద్ద విగ్రహాలను తీసుకెళ్తుంటే ఎవరూ చూడలేదా, అసలు సీసీ కెమెరాలు ఏమయ్యాయి అంటూ కొందరు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. బొమ్మలను కూడా వదలరా అంటూ మరికొందరు ప్రశ్నిస్తున్నారు. భర్తను వదిలేసి.. కూతు, కొడుకుతో కలిసి భార్య షాపింగ్‌కు వెళ్లినట్టుందంటూ ఇంకొందరు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.

# అభివృద్ధిని చేతల్లో చేసి చూపిస్తా..!

## మాటలు చెప్పడం నాకు తెలీదు

### రాజకీయ పార్టీలకతీతంగా లబ్ధి చేకూరుస్తా

### ప్రజల చెంతకే.. మీ శీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం రూరల్ ,మే 19 (జనంసాక్షి)**
ఖమ్మం రూరల్: ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా తాను ఉంటానని.. మాటలు చెప్పడం కాదని.. అభివృద్ధి అంటే ఏంటో చేతల్లో చేసి చూపుతానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గోళ్ళపాడు, తీర్థాల , మద్దివారి గూడెం, పోలిశెట్టి గూడెం తదితర గ్రామాల్లో మీ చెంతకే శీనన్న కార్యక్రమం పేరుతో పర్యటించారు. తొలుత రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి దేవాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో పర్యటించారు.మంత్రి దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యల్లో కొన్ని.. రెడ్డిపల్లి..: గుట్టపై ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి. కొత్తగా కరెంట్ స్తంభాలు వేయాలి. కాలనీలో సీసీ రోడ్లు పోయాలి.పల్లెగూడెం: బుడగ జంగాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి. డ్రెయినేజీ సమస్య లేకుండా చూడాలి. పోలేపల్లి, గోళ్లపాడు..: వీధుల్లో సీసీ రోడ్లు పోయాలి. పక్కా ఇల్లు లేని వారికి.. ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలి. నేనెప్పుడూ ప్రజలతోనే ఉంటా..తాను ప్రజల మనిషినని.. ఎప్పుడూ జనంతోనే మమేకమవుతూ ఉంటానని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. వరుసగా అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు రావడం వల్ల అన్ని గ్రామాల పర్యటన చేపట్టడం ఆలస్యమైందని అన్నారు. కోడ్ ముగిశాక పల్లెల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా పేదలకు లబ్ధి కలిగేలా చూస్తామని అన్నారు. ప్రజల దీవెనలతోనే పాలేరు ఎమ్మెల్యే గా గెలిచానని, రాష్ట్ర మంత్రి అయ్యానని అన్నారు. శీనన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ.. అండగా నిలుస్తానని అభయమిచ్చారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, రామ్మూర్తి నాయక్, శ్రీనివాస రావు, భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కూర్మా రావు, మద్ది కిషోర్ రెడ్డి, విజయ్ రెడ్డి, సురేష్ నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### రామయ్యా.. నేనున్నానయ్యా

### పద్మశ్రీ దరిపల్లికి.. మంత్రి పొంగులేటి అభయం

"సారూ.. మా ఫంక్షన్ హాల్ అనుమతి విషయంలో మున్సిపల్ ఆఫీసోళ్లు బాగా ఆలస్యం చేస్తన్నరు. మీరే చూడాలి.." అంటూ పద్మశ్రీ దరిపల్లి రామయ్య రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి విన్నవించగా... మంత్రి వెంటనే స్పందించి నేనున్నా.. అంటూ అభయమిచ్చారు. ఆదివారం రెడ్డిపల్లి లో ప్రజలతో మంత్రి సమావేశమవగా.. అక్కడికి వనజీవి రాగా.. "పెద్దాయనా.. రండి. ఇలా కూర్చోండి. మీ సమస్య ఏమున్నా నే పరిష్కరిస్తా. నువ్వేమీ దిగులు పడకు. అంటూ.. భరోసా ఇచ్చారు. ఆరోగ్యం ఎలా ఉంది..అంటూ ఆప్యాయంగా పలకరించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో అధికారులు సంతకం చేయాల్సి ఉందని రామయ్య కుమారుడు కనకయ్య, కోడలు సుధారాణి మంత్రికి వివరించగా.. తప్పక పని చెపిద్దాం, జాప్యం లేకుండా చూద్దాం అని అభయం ఇచ్చారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడిన వ్యక్తిని అని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం తీసుకొస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వార్ వన్ సైడ్, తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రుల వైపు ఉంటుందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా గత ప్రభుత్వం మీద పోరాడిన వ్యక్తి, ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, చకిలం రాజేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, సిపిఎం నాయకులు మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి, అంజద్ అలీ, ధరావత్ వీరన్న నాయక్, సురేష్ రావు, కాకి కృపాకర్ రెడ్డి, కక్కిరేణి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే: సుందరయ్యకు ఘన నివాళి!

### దేశంలో విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలి - సుందరయ్య 39వ వర్ధంతి సభలో నున్నా

**ఖమ్మంటౌన్,మే19(జనంసాక్షి):**
స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన దక్షిణ భారత కమ్యునిస్ట్ ఉద్యమ నిర్మాత,పేదల పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి జరిగింది. మొదట సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవజోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ, సామరస్య జీవనాన్ని కాపాడటమే సుందరయ్య మనమిచ్చే నిజమైన నివాళ్ళి అవుతుందని అన్నారు. వర్గరహిత సమాజం సాధించటం అంత సులభమైన పని కాదని, అనేక ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. పార్టీ విధానం పట్ల వినయ విధేయతలు, నిరాడంబర జీవితం, ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండటం వలన సుందరయ్య అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడయ్యాడని అన్నారు. ప్రజల మనిషిగా, ప్రజల కోసం చివరి వరకూ జీవించి ప్రజా పోరాటాలకు ప్రాధాన్యత నివ్వడంతోపాటు, సామాజిక పోరాటాలకు, సేవా కార్యక్రమాలకు కూడ అంతే ప్రాధాన్యతను సుందరయ్య ఇచ్చాడని అన్నారు. శ్రమను గౌరవించే సమాజం ఏర్పాటుకు అవిరళ కృషి చేసారని, స్త్రీలను కించపర్చడం, కులాధిక్యత భావాలను ఉపయోగించుకొని దళితులను, బలహీనవర్గాలను పీడిరచే చర్యలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పార్టీని, కార్యకర్త లను కాపాడుకోవటంలో వివిధ ఎన్నికల సందర్భంగా వచ్చిన ప్రతికూల ఫలితాలలో సైతం కార్యకర్తలను నిలబెట్టడంలో సుందరయ్య కీలకపాత్ర పోషించారన్నారు. మార్క్సిజం పట్ల ఎంచుకున్న లక్ష్యం పట్ల సుందరయ్య స్పష్టతతో వుండి ఉద్యమాన్ని నిర్మాణం చేశారన్నారు. పార్టీని, ప్రజా సంస్థలను, సంఘాలను పోరాట కార్యక్రమాలతో పాటు, ప్రజాసంక్షేమం, సేవా కార్యక్రమాలు చేయాలని, సుందరయ్య చూపిన బాటలో పయనం చేయాలని కోరారు. ప్రస్తుతం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని అట్టి విధానాలపై పోరాటమే అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య కు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, అదే పద్ధతిలో ప్రజల జీవన ఆర్థిక ప్రమాణాలు పెరగడం లేదని, పరువు ఆత్మ హత్యలు ఇటీవల పెరిగాయని, దేశంలో నేరాలు, ఘోరాలు పెరిగాయని మోడీ ప్రభుత్వం వీటిపై దృష్టి సారించకుండా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీల సంక్షేమానికి ఏర్పాటు చేసుకున్న ఉద్యోగాల రిజర్వేషన్ ఎత్తి వేసే దానికి కుట్ర చేస్తుందని ప్రైవేటీకరణ జరిగితే రిజర్వేషన్ లు పోయే ప్రమాదం వుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తూ దళితులపైన, మైనార్టీలపైన దాడులు చేస్తున్నదని అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ప్రతి రోజూ పెరుగుతున్నా వాటిని అదుపు చేయటంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించటమే మనం సుందరయ్యకిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, పార్టీ రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, పి.ర%ఖ%్సీ, నందిపాటి మనోహర్, నాయకులు బొడపట్ల సుదర్శన్, మెరుగు రమణ, పామర్తి వాసు, మాచర్ల గోపాల్, డాక్టర్ సి.భారవి, నాదెండ్ల శ్రీనివాస్, బివికె మేనేజ్ మెంట్ వై.శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు, యస్.కె.అఫ్జల్, మల్లెంపాటి వీరభద్రరావు, రఫీ, ఆర్‌టిసి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశంసించే గొంతును కాదు, ప్రశ్నించే గళాన్ని పంపండి

**నల్గొండటౌన్, మే 19 (జనంసాక్షి):**

నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బిట్స్ పీలానీ లో చదువుకొని గోల్డ్ మెడలిస్ట్ నైనా నేను అమెరికా లో పెద్ద పెద్ద కంపెనీల లో ఉద్యోగాలు చేస్తూ వాటిని వదులుకొని, ఇక్కడి ప్రజలకు తన వంతు సేవలు అందించాలని వచ్చానని వరంగల్, ఖమ్మం, నల్గొండ ప్రజలు ఆత్మ గౌరవం కోసం రైతులను చెప్పులతో కొట్టమన్నవారికి తగిన సమాధానం చెప్తారు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిందని ఐదు నెలలైనా వాటి మాట మరిచిందని ఇటువంటి సమయంలో ఆ హామీల అమలకు ప్రతిపక్షం చాలా బలంగా ఉండాలని అందుకే ప్రశంసించే గొంతును కాకుండా ప్రశ్నించే గళాన్ని పంపాలని, పట్టభద్రులను కోరుతున్నానని విజ్ఞులు సమాజం గురించి ఆలోచించే శక్తి కలిగిన పట్టభద్రులు లైకులు వ్యూస్ ల కోసం చూసేవారిని బ్లాక్ మెయిల్ చేసే వారిని కాకుండా నిరుద్యోగుల కోసం యువత కోసం పట్టభద్రుల కోసం పనిచేసే వారిని గుర్తించి పంపాలని కోరారు. నేను ఎమ్మెల్సీగా గెలిస్తే తన వేతనం తో నిరుద్యోగుల అవసరాల కొరకు నిధి ఏర్పాటు చేస్తానని ఏమ్మెల్సీ కోతాను నిరుద్యోగ యువత కోసం వెచ్చిస్తానని తెలియజేశారు.కావున ఎన్నికల్లో పట్టబద్రు లంతా బ్యాలెట్ లోని మూడవ సంఖ్య తన పేరు పక్కన ఒకటో అంకె(1) వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఇంకా ఈ సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్,రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సక్కయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కొండూరు సత్యనారాయణ,పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి,విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున,అంబటి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 8 వరకు ప్రజావాణి ఉండదు

**నల్లగొండ బ్యూరో,మే19,(జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసినప్పటికీ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జూన్ 8 వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని కలెక్టర్ దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు.పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు,అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్,కౌంటింగ్ వంటి కారణాలతో కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 8 వరకు నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధించినందున జూన్ 8 వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని ఆమె స్పష్టం చేశారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి ప్రతి సోమవారం ఫిర్యాదులు సమర్పించేందుకు నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

## కేటీఆర్ పర్యటన ను విజయవంతం చేయాలి

### రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కేటీఆర్ ప్రచారం

### బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, మే19(జనంసాక్షి)**
ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, నిర్వహించనున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని లోక్ సభలో పార్టీ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ కార్యకర్తలను, నాయకులను, పట్టభద్రులను కోరారు. ఉదయం 10 గంటలకు ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించి, సింగరేణి జేకే గ్రౌండ్స్ లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం క్లబ్ లో జరిగే నియోజకవర్గ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, పట్టభద్రుల నుద్దేశించి మాట్లాడతారని చెప్పారు. తర్వాత సాయంత్రం 4 గంటలకు ఖమ్మం ఎస్బిఐటి కాలేజ్ లో జరిగే ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించిన పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, దిశా నిర్దేశం చేస్తారని నామ నాగేశ్వరరావు తెలిపారు. బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్య లో రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నామ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యా వంతుడు రాకేష్ రెడ్డి అన్నారు. సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయాల్లో కి వచ్చిన రాకేష్ రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. యువతలో, విద్యావంతుల్లో మంచి పట్టు ఉండడంతో కేసీఆర్ రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. ప్రజా సేవ కోసం ఎంతో ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన్ని గెలిపించి, చట్ట సభల్లో కొట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. ఎంతో కష్ట పడి చదువుకుని పైకి వచ్చిన ఆయనకి పేదింటి కష్టాలు తెలుసన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, అన్ని రంగాల్లో ని పట్టభద్రుల సమస్యలు తెలుసని నామ పేర్కొన్నారు.

## పట్టభద్రులు ప్రశ్నించే గొంతును గెలిపించుకోవాలి: కేటీఆర్



**ఆలేరు మే 19(జనం సాక్షి) :**
వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని, ఆలేరులో ఇమ్మడి నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో ,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మెల్సీ పట్టభద్రుల సన్నాహక సమావేశంలో బారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో సుమారు 11, వేల మంది పట్టబద్రులు ఉన్నారని వారందరూ ప్రశ్నించే గొంతును శాసనమండలికి పంపాలని కోరారు. ఓటు వేసే ముందు పార్టీతోపాటు అభ్యర్థి మనస్తత్వాన్ని చూడాలన్నారు. ఇప్పటివరకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ విజయం సాధించిందని బారాస ప్రభుత్వంలో అనేక గుడులు, ప్రాజెక్టులు కట్టామని మెడికల్ కాలేజీలు ప్రారంభించామని రైతులకు సకాలంలో రైతుబంధువు, అందించామని కెసిఆర్ కిట్టు అందించామని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి బస్సు సౌకర్యం తప్ప ఇంకేమీ అమలు చేయలేదని ,కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలా ఉండేదో మీరే చూశారని ఇకనైనా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఒకవైపు చదువుకున్న గోల్డ్ మెడలిస్ట్ వ్యక్తి ,మరోవైపు బ్లాక్ మెయిలర్ పోటీలో ఉన్నారని ఓటు వేసే ముందు ఆలోచించి ఓటు వేయాలని పట్టణం కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ , గుండాల మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి ,ఆలేరు నియోజకవర్గం యూత్ నాయకుడు వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో

## పర్యటనకు కెటిఆర్ రాక

**ఖమ్మంటౌన్,మే 19 (జనంసాక్షి):**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారుశాసనమండలికి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ విచ్చేస్తున్నారు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా విద్యావంతులు, ఉత్సాహవంతులు ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.కేటీఆర్ తన పర్యటనలో భాగంగా ఉదయం ఇల్లందు పట్టణానికి చేరుకుని పట్టభద్రులతో సమావేశమవుతారుఅటు తర్వాత మధ్యాహ్నం, కొత్తగూడెం క్లబ్ కు చేరుకుని పట్టభద్రులతో సమావేశమవుతారుసాయంత్రం ఖమ్మంలో ,పట్టభద్రులతో జరిగే సమావేశానికి హాజరవుతారు.

## జనంసాక్షి కథనానికి స్పందన..

### డ్రైనేజీ మరమ్మత్తులు చేసిన అధికారులు..

### జనంసాక్షి పత్రికకు ధన్యవాదాలు తెలిపిన వార్డు ప్రజలు..

**కోదాడ,జనంసాక్షి:**
జనంసాక్షి కథనానికి అధికారులు స్పందించారు.అనంతగిరి మండలం గొండ్రియల గ్రామంలోని 11వ వార్డులో డ్రైనేజీ ఉన్నప్పటికీ మరమ్మతులు చేయకపోవడంతో పూడిపోయింది.దీంతో ఇండ్లలో వాడే వ్యర్థపునీరు రోడ్డుపై నిలవ ఉండడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయమై అ వార్డు ప్రజలు జనంసాక్షి పత్రికకు విషయం తెలియజేయడంతో జనంసాక్షి శనివారం గొండ్రియల 11 వ వార్డు ప్రజలను పట్టించుకోరా అంటూ కథనాన్ని ప్రచురించింది.ఈ కథనానికి ఆ గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో నాగేశ్వరావు స్పందించారు.ఆదివారం సెలవు దినము అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి,గ్రామ పంచాయతీ సిబ్బందితో డ్రైనేజీ మరమ్మతులు చేపట్టి,నీరు డ్రైనేజీ పైపు ద్వారం గుండా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.సమస్యపై స్పందించిన అధికారులకు,జనంసాక్షి పత్రికకు వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# విపణి



## ఎఫ్అండ్ఓపై ఎందుకింత మోజు..?

### నష్టాలు వస్తున్నా తగ్గని చిన్న మదుపరులు

### తగిన పరిమితులు నిర్దేశించాలి

### ఆర్థిక నిపుణుల సూచన

**ఢిల్లీ:** దేశంలో పొదుపు మొత్తాలు ఎఫ్అండ్ఓ (ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్) ట్రేడ్‌లోకి వెళ్తున్నాయని, దీనిపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోందని కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారుడు వి.అనంత నాగేశ్వరన్ అన్నారు.

ఎఫ్అండ్ఓ ట్రేడ్‌లను అర్థం చేసుకోవటానికి ఎంతో మార్కెట్ పరిజ్ఞానం, అనుభవం కావాలని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సీఈఐఐ వార్షిక వ్యాపార సదస్సు 2024లో ఆయన మాట్లాడారు. ఏ దేశం అయినా ఆర్థికంగా శరవేగంగా అభివృద్ధి చెందటానికి ముందుగా ఆర్థిక సేవల రంగం విస్తరిస్తుంది, అదే ఒక్కోసారి పెద్ద సమస్యలను తెచ్చిపెట్టవచ్చు- అని వివరిస్తూ, 1997-98 నాటికి 'ఆసియా సంక్షోభాన్ని' ఉదహరించారు. ఎఫ్అండ్ఓ ట్రేడింగ్ లావాదేవీల పరిమాణం మనదేశంలో అత్యధికంగా నమోదవుతున్నాయని గొప్పగా చెప్పుకుంటున్నాం, కానీ ఇది మంచిదా? చెడా? అనేది ప్రశ్నార్థకం- అన్నారాయన. దేశంలో ప్రజల పొదుపు మొత్తాలు, ఉత్పాదక రంగాలకు తరలివెళ్లి స్థిరమైన వృద్ధి సాధనకు వీలు కల్పించాల్సిన బాధ్యత ఆర్థిక సేవల రంగంపై ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే ఎంతో మందికి ఎఫ్అండ్ఓపై తగినంత అవగాహన ఉందని అనుకోలేం, మరీ చిన్న మదుపరులకు (రిటైల్ ఇన్వెస్టర్స్) సైతం ఎఫ్అండ్ఓ ట్రేడ్‌లు చేసే అవకాశం కల్పించటం అవసరమా? అని ఆలోచించాలి- అన్నారు. గత కొంతకాలంగా దేశంలో ప్రజల పొదుపు మొత్తాలు తగ్గిపోతున్నాయి. గత మూడేళ్ల కాలంలో దాదాపు రూ.9 లక్షల కోట్ల మేరకు పొదుపు మొత్తాలు తగ్గిపోయి, 2022- 23 నాటికి రూ.14.16 లక్షల కోట్లకు పరిమితం కావటం గమనార్హం. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి. 2022-21లో రూ.64,084 కోట్లుగా ఉన్న మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, 2022-23 నాటికి రూ.179 లక్షల కోట్లకు పెరిగాయి. ఇదే కాలంలో ఈక్విటీ షేర్లు, డిబెంచర్లలో పెట్టుబడులు సైతం రూ.1.07 లక్షల కోట్ల నుంచి రూ.2.06 లక్షల కోట్లకు పెరిగాయి.

గత వారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సైతం ఎఫ్అండ్ఓలో రిటైల్ మదుపర్లు ఎక్కువగా ట్రేడ్ చేయటంపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల కుటుంబాల్లో ఆర్థిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. అంతకు ముందు సెబీ ఛైర్మన్ మాధవి పురి బచ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించటం గమనార్హం. గత ఏడాదిలో సెబీ అధ్యయనం ప్రకారం 45.24 లక్షల మంది చిన్న మదుపర్లలో కేవలం 11 శాతం మంది మాత్రమే ఎఫ్అండ్ఓ విభాగంలో లాభాలు ఆర్జించారు. కొవిడ్-19 నాటి నుంచి ఎఫ్అండ్ఓ విభాగంలో ట్రేడ్ చేసే రిటైల్ మదుపరుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2018-19 నాటికి ఈ విభాగంలో ట్రేడ్ చేసే రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య దాదాపు 7 లక్షలు కాగా, ఆ తర్వాత ఈ సంఖ్య 35- 40 లక్షలకు పెరగడం గమనార్హం. అందుకే నియంత్రణ సంస్థలు, ఆర్థిక నిపుణులు ఈ విషయంలో తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకరకంగా 'హెచ్చరిక'లు చేస్తున్నట్లే అనుకోవాలి.



## అత్యంత పొట్టి మహిళతో ది గ్రేట్ ఖలీ..

'ది గ్రేట్ ఖలీ'గా పేరుపొందిన వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ (డబ్ల్యూడబ్ల్యూఈ) స్టార్ దలీప్ సింగ్ రానా.. ఇటీవల ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళగా రికార్డు సృష్టించిన జ్యోతి అమ్గేని కలిశారు. ఈ వీడియోను ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. వీడియోలో జ్యోతి ఆమ్గేను ఖలీ ఒంటి చేత్తో సరదాగా పైకి ఎత్తగా.. ఆమె చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. వీరిద్దరూ ఇలా ఒకే చోట కనిపించడం చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 'వారిద్దరూ చాలా సరదాగా ఉన్నారు..' 'ఇలా చూస్తుంటే సంతోషంగా ఉంది' అంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీడియో ఇప్పటి వరకూ 92 మిలియన్ల వీక్షణలు, రెండు మిలియన్లకు పైగా లైక్‌లు పొందింది. 1993 డిసెంబర్ 6న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించిన జ్యోతి ఆమ్గే 62.8 సెంటీమీటర్ల ఎత్తు మాత్రమే పెరిగింది. ఆమె ఎత్తు 2 ఏళ్ల పిల్లల కంటే తక్కువ. దీంతో ప్రపంచంలోనే అతి పొట్టి మహిళగా రికార్డును పొందారు. 2012లో రియాలిటీ టీవీ షో బిగ్ బాస్‌లో ఆమె అతిథిగా కనిపించి అలరించారు.

## శరవేగంగా పెరుగుతున్న ఏఐ వినియోగం


**ఆఫీసుల్లో పెరుగుతున్న**

**వినియోగంప్రపంచ సగటు 75 శాతం,**

**మనదేశంలో 92 శాతం..**

**మైక్రోసాఫ్ట్, లింక్‌డిన్ 2024 వర్క్‌ట్రెండ్**

**ఇండెక్స్ నివేదిక**



హైదరాబాద్

మనదేశంలో ఏఐ (కృత్రిమ మేధ) వినియోగం శరవేగంగా పెరుగుతోంది. కార్యాలయాల్లో అధిక శాతం ఉద్యోగులు ఈ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమర్థంగా సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. దాదాపు 92 శాతం మంది నిపుణులు తమ కార్యాలయాల్లో ఏఐని వినియోగిస్తున్నట్లు తాజాగా 'మైక్రోసాఫ్ట్, లింక్‌డిన్ 2024 వర్క్ ట్రెండ్ ఇండెక్స్' నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో ప్రపంచ సగటు 75 శాతం మాత్రమే కావటం గమనార్హం. ఏఐ వినియోగం వల్ల సమయం ఆదా అవుతుందని, సరికొత్త సేవలు ఆవిష్కరించే అవకాశం కలుగుతోందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అదే సమయంలో ఏఐ సామర్థ్యాలు ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు సులువుగా లభిస్తున్నాయి.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే ఏ వ్యాపార సంస్థకైనా ఏఐ వినియోగం తప్పనిసరి అని, తాము పనిచేసే కంపెనీలు ఏఐని విస్తృత స్థాయిలో వినియోగించాల్సిన అవసరం ఉందని 91 శాతం మంది స్పష్టం చేశారు. తాము పనిచేస్తున్న సంస్థలకు ఏఐ ప్రణాళిక, దూరదృష్టి లేదని 54 శాతం ఉద్యోగులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. మరోపక్క ఉద్యోగుల్లో 72 శాతం మంది తమ సొంత ఏఐ టూల్స్‌ను తాము పనిచేసే చోట వినియోగిస్తున్నారు. సృజనాత్మకత, అధికోత్పత్తి దీనివల్ల సాధ్యమవుతున్నట్లు ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు.

**అన్వేషణ పెరిగింది..**

లింక్‌డిన్ జాబ్ పోస్టింగ్స్‌లో ఇటీవల కాలంలో ఏఐ ప్రస్తావన అధికంగా ఉంటోంది. ఇటువంటి ఉద్యోగాలు 17 శాతం పెరిగినట్లు ఈ నివేదిక పేర్కొంది. ఏఐ సామర్థ్యాలు ఉన్న ఉద్యోగుల కోసం కంపెనీలు అన్వేషిస్తున్నట్లు, అదే విధంగా ఏఐని అధికంగా వినియోగిస్తున్న కంపెనీలు సమర్థులైన ఉద్యోగులను ఆకర్షిస్తున్నట్లు వివరించింది. ఏఐ సామర్థ్యాలు లేని ఉద్యోగులను తాము ఉద్యోగాల్లోకి తీసుకోవటం లేదని దేశంలోని 75 శాతం కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ సగటు 66 శాతం మాత్రమే కావటం గమనార్హం. తగినంత అనుభవం లేకపోయినా.. ఏఐ సామర్థ్యాలు ఉంటే చాలు- అనే రీతిలో కంపెనీలు వ్యవహరిస్తున్నాయి. ఏఐ నైపుణ్యం ఉన్న అభ్యర్థులను తగినంత అనుభవం లేకపోయినా ఉద్యోగాల్లోకి తీసుకుంటామని 80 శాతం కంపెనీలు తెలిపాయి. కోపైలెట్, చాట్‌జీపీటీ వంటి ఏఐ సామర్థ్యాలను సంపాదించిన లింక్‌డిన్ సభ్యుల సంఖ్య గత ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా 142 శాతం పెరిగింది. అదేవిధంగా లింక్‌డిన్ కోర్సులను వినియోగించుకొని ఏఐ నైపుణ్యాలు సాధించిన నాన్-టెక్నికల్ అభ్యర్థుల సంఖ్య 160 శాతం పెరిగింది.

**ప్రభుత్వ సంస్థల్లోనూ..**

మనదేశంలో ఏఐ పవర్ యూజర్లలో 90 శాతం మంది తమ రోజును ఏఐ టూల్స్‌తో ప్రారంభిస్తున్నారు. రేపటి కోసం ఈరోజే సిద్ధం అయ్యే వారి సంఖ్య 91 శాతం ఉండటం ప్రత్యేకత. ఏఐ పవర్ యూజర్లకు శిక్షణ, ఇతర కార్యకలాపాల్లో ప్రాధాన్యం లభిస్తోంది. కంపెనీల్లో సీఈఓ నుంచి ప్రాజెక్టు మేనేజర్ల వరకూ ఏఐ నైపుణ్యాలున్న ఉద్యోగులతోనే చర్చిస్తున్నారు.

బీఎఫ్ఎస్ఐ, ఆరోగ్య సేవలు, ఐటీఈఎస్, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ఎండీ ఇరినా ఘోష్ వివరించారు. ఏఐ టూల్స్, శిక్షణ, సంబంధిత అంశాలపై దృష్టి కేంద్రీకరించే వ్యాపార సంస్థలు సమీప భవిష్యత్తులో అధిక వృద్ధి నమోదు చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగుల నైపుణ్యాలను, వ్యాపార సంస్థల సామర్థ్యాన్ని కృత్రిమ మేధ ఎంతగానో ప్రభావితం చేస్తున్నట్లు లింక్‌డిన్ హెడ్ (ట్యాలెంట్ అండ్ లెర్నింగ్ సొల్యూషన్స్) రుచీ ఆనంద్ అభిప్రాయపడ్డారు. ఏఐ నైపుణ్యాలకు గత ఏడాదితో పోల్చితే గిరాకీ 17 శాతం పెరిగినట్లు తెలిపారు. కార్యాలయాల్లో జనరేటివ్ ఏఐ వినియోగం గత ఆరు నెలల్లోనే రెట్టింపు అయినట్లు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లింక్‌డిన్ సభ్యులు తమ ప్రొఫైళ్లు, బయోడేటాలకు ఏఐ నైపుణ్యాలను అధికంగా జోడిస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఏఐ నైపుణ్యాలు సంపాదించాలనుకునే అభ్యర్థుల కోసం 'కోపైలెట్ ఫర్ మైక్రోసాఫ్ట్ 365' లో కొత్త సామర్థ్యాలను జోడించినట్లు, అంతేగాక 50 లెర్నింగ్ కోర్సులు ప్రారంభించినట్లు వెల్లడించారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.40 | ₹ 5.42 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹66,750 (22 క్యారెట్లు) | ₹72,820 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹66,900 (22 క్యారెట్లు) | ₹72,980 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹90,700

## అందుకే భారత్‌తో వాణిజ్య బంధం తెగిపోయింది: పాక్



ఇస్లామాబాద్: పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాక్ దిగుమతులపై భారత్ అధిక సుంకాలు విధించడం ప్రారంభించిందని ఆ దేశ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దర్ తెలిపారు.అందుకే ఇరు దేశాల మధ్య వాణిజ్య బంధం నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆ దేశ నేషనల్ అసెంబ్లీకి శనివారం ఆయన రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు."పుల్వామా ఘటన తర్వాత పాక్ నుంచి వచ్చే దిగుమతులపై 200 శాతం సుంకం విధించాలని భారత్ నిర్ణయించింది. కశ్మీర్ బస్సు సేవలను నిలిపివేసింది. సరిహద్దు వెంట వాణిజ్య కార్యకలాపాలను ఆపేసింది" అని ఇషాక్ పేర్కొన్నారు. భారత్ సహా పొరుగు దేశాలతో పాక్ ఎదుర్కొంటున్న సవాళ్లేంటని ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా సమాధానం ఇచ్చారు. భారత్‌తో వాణిజ్య సంబంధాలను పునరుద్ధరణ విషయంలో పాక్ (%ఘునెఅర్ఘుఅ%) వ్యాపార వర్గాలు ఆతృతగా ఉన్నాయని మార్చిలో లండన్‌లో జరిగిన ఓ సమావేశంలో ఇషాక్ అన్నారు. అనంతరం భారత్‌తో వాణిజ్యాన్ని పునరుద్ధరించే ప్రణాళికలేవీ లేవని ఆయన కార్యాలయం మరో ప్రకటన విడుదల చేయడం గమనార్హం. కిర్గిజ్‌స్థాన్లో విదేశీ విద్యార్థులపై మూకదాడులుపుల్వామా ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే విధానానికి స్వస్తి పలకాలని భారత్ డిమాండ్ చేస్తోంది. తద్వారా ఇతర సమస్యల పరిష్కారానికి సానుకూల వాతావరణాన్ని కల్పించే బాధ్యత పాక్‌పైనే ఉందని స్పష్టం చేస్తూ వస్తోంది. దాయాది దేశం మాత్రం ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు తీసుకోవడం లేదు. పైగా తమ భూభాగం నుంచి ఉగ్రకార్యకలాపాలు కొనసాగడం లేదంటూ వితండవాదం చేస్తోంది.

## ఎయిర్‌లైన్స్ లాభాల్లో బిగ్ జంప్..

### ఉద్యోగులకు 8 నెలల జీతం బోనస్..



ప్రముఖ విమానయాన సంస్థ సింగపూర్ ఎయిర్‌లైన్స్ రికార్డు స్థాయిలో లాభాలు నమోదు చేసింది. అంచనాలకు మించి లాభాలు నమోదు చేయడంతో తన సిబ్బందికి బంపర్ ఆఫర్ అందించాలని నిర్ణయించింది.

ఎనిమిది నెలల జీతాన్ని బోనస్‌గా ఇవ్వనున్నట్లు ప్రకటించింది.కరోనా మహమ్మారి కారణంగా దాదాపుగా అన్ని ఎయిర్‌లైన్ సంస్థలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత పరిస్థితులు అనుకూలించి.. చైనా, హాంకాంగ్, జపాన్, తైవాన్ దేశాల సరిహద్దులు పూర్తిగా తెరచుకోవడమే తిరిగి సంస్థ లాభాల బాట పట్టడానికి కారణం అని సింగపూర్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో విమానయాన సంస్థ రికార్డు స్థాయిలో 1.98 బిలియన్ డాలర్ల వార్షిక నికర లాభాన్ని నమోదు చేసింది. దీంతో మార్చి ముగిసే సమయానికి ఎయిర్‌లైన్ నికర ఆదాయం 24 శాతం పెరిగి 2.7 బిలియన్ డాలర్లకు చేరింది. ప్యాసింజర్లకు సౌకర్యవంతమైన ప్రయాణ వసతుల్ని కల్పించడంతో పాటు తమ ఉద్యోగుల మెరుగైన పనితీరే ఈ వృద్ధికి కారణమని కంపెనీ పేర్కొంది. అందుకే లాభాల్లో కొంత భాగాన్ని ఉద్యోగులకు బోనస్ రూపంలో చెల్లించనున్నట్లు సంస్థ ప్రకటించింది. గత సంవత్సరంలో ఏకంగా 36.4 మిలియన్ల మంది ప్రయాణికులకు సేవలు అందించినట్లు తెలిపింది. ఇలా కంపెనీ ఆర్జించిన లాభాలను బోనస్ రూపంలో ఉద్యోగులకు ఇవ్వడం ఇదేం తొలిసారి కాదు. గతంలో దుబాయ్ ఎమిరేట్స్ కూడా ఇలానే 20 వారాల జీతాన్ని బోనస్‌గా అందించింది.

## ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో మంటలు..

### బెంగళూరులో ఎమర్జెన్సీ ల్యాండింగ్




బెంగళూరు: బెంగళూరు నుంచి కొచ్చికి బయలుదేరిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం శనివారం రాత్రి కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ఇంజిన్‌లో మంటలు చెలరేగడమే అందుకు కారణం. 179 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. బెంగళూరు విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే సిబ్బంది మంటల్ని గుర్తించారు. వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారమిచ్చారు. దీంతో ఎయిర్‌పోర్టులో అత్యవసర ఏర్పాట్లు చేశారు. రాత్రి 11:12 గంటల సమయంలో విమానం సురక్షితంగా ల్యాండయ్యింది. మంటల్ని చూసిన ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురైనట్లు ప్రత్యక్ష సాక్షి తెలిపారు. ఎలాంటి ప్రమాదం లేదని భరోసా ఇస్తూనే సిబ్బంది ఎమర్జెన్సీ ఏర్పాట్లు చేశారని వెల్లడించారు.ఎట్టకేలకు రన్‌వేపై క్రాష్ ల్యాండ్ అయిన విమానం నుంచి ప్రయాణికులు ఓపెన్ ఎగ్జిట్ ద్వారా బయటకు వచ్చారు. ఈ క్రమంలో కొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. అప్పటికే ఫైరింజన్లు, అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. విమానం ఆగిన వెంటనే మంటలను ఆర్పారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా ప్రయాణికులను రన్‌వే నుంచి ఎయిర్‌పోర్టు లోపలికి తీసుకెళ్లారు. జరిగిన ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విచారం వ్యక్తం చేసింది. నియంత్రణా సంస్థలతో కలిసి దర్యాప్తు చేస్తామని తెలిపింది. మంటలు చెలరేగడానికి గల కారణాలను తెలుసుకుంటామని పేర్కొంది. శుక్రవారం ఢిల్లీ నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఎయిరిండియా విమానంలోనూ ఇదే తరహా ఘటన జరిగింది. ఏసీలో మంటలు రావటంతో వెంటనే ఢిల్లీ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండయ్యింది.

# జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం



Tollywood actress of Race Gurram and Salaar fame Kranthi Balivada (3rd from Left), flanked by (L-R) Dr G Satish Kumar, President; Srinivas Gupta, ST; Jyothi Katta, VP & Sanngittha Segu, BNI Galaxy Chapter; unveiling the coveted 'Best Chapter Award' received by BNI Galaxy at a glittering ceremony at Park Hyatt, today.

## బీఎన్ఐ గెలాక్సీకి 'బెస్ట్ చాప్టర్ అవార్డు'

### సినీ నటి క్రాంతి బలివాడ చేతుల మీదుగా అందజేత

**హైదరాబాద్:**

అత్యుత్తమ పనితీరు కనబరిచిన బీఎన్ఐ గెలాక్సీ 'బెస్ట్ చాప్టర్ అవార్డు' ను అందుకుంది. బీఎన్ఐ హైదరాబాద్ రీజియన్ లో ప్రామిసింగ్ చాప్టర్ బీఎన్ఐ గెలాక్సీ. బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ లో నిర్వహించిన వేడుకల్లో బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ జీ సతీష్ కుమార్‌కు రేస్ గుర్రం, సలార్ ఫేమ్ నటి క్రాంతి బలివాడ ఈ అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎన్ఐ వేడుకలలో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. మీలో ప్రతి ఒక్కరూ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఇది అంత సులభమైన ప్రయాణం కాదన్నారు. దీనికి అంకితభావం, నిబద్ధత, పట్టుదల అవసరమన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అది తెచ్చే సంతృప్తి అపారమైనదన్నారు. భారతదేశ వృద్ధిలో భాగం కావడం, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు అందించడం గొప్ప విషయం అన్నారు. ఒకప్పుడు వర్ధమాన వ్యాపారవేత్తనని, కానీ విధి నన్ను టాలీవుడ్కి నడిపించిందని తెలిపారు. అప్పటి నుంచి ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా బీఎన్ఐ గెలాక్సీ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరిన్ని విజయాల కోసం కృషి చేయడానికి ఇది స్ఫూర్తిని ఇస్తుందన్నారు. గ్రూపు ఐకమత్యంతో ముందుకు వెళ్లడానికి, వ్యాపారాలను తదుపరి స్థాయికి తీసుకు వెళ్లడానికి ఇది ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. నాలుగేళ్ల నుంచి ఈ బీఎన్ఐ గెలాక్సీ నడుస్తుందన్నారు. ఇందులో యాభై మంది వ్యాపారులు నెట్వర్కింగ్ కార్యక్రమాల ద్వారా తమ వ్యాపారాలకు సహకరించుకుంటున్నారని తెలిపారు. పదిహేను వేల రెఫరల్లను మార్పిడి చేసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ బీఎన్ఐ గెలాక్సీ బీఎన్ఐ హైదరాబాద్లో మెరుస్తున్న ఒక నక్షత్రం అన్నారు. ఈ గ్రూప్ సభ్యుల అంకితభావం విశేషమైన విజయాలకు పేరంగాంచిందన్నారు. ఈ అవార్డు సభ్యుల కృషి, సహకారానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## సేవా ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

**బిసేవా ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు శ్రీనివాస్**

**శంకరపట్నం,మే19(జనంసాక్షి):** శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సేవా ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు జనగాం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ తెలంగాణ స్టేట్ బాడీ మీటింగ్ నిర్మల్ జిల్లా లో హోటల్ మానస్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సమావేశంలో సభ్యులను నియామకం చేసినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా నుండి నరహరి మహేందర్ రెడ్డి, జనగాం శ్రీనివాస్, కలకుంట్ల మహేందర్ రావు, స్టేట్ బాడీ కీ నియామకమైనట్లు తెలిపారు. శ్రీ అఖిలభరత అయ్యప్ప సేవా ట్రస్ట్ ద్వారానే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెలడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, విగ్నేష్ రాజు, కళ్యాణ్, సాగర్, స్వామి, శ్రీను, శ్రీకాంత్, రాజిరెడ్డి, రమణారెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పండ్లు పంపిణీ



**ముస్తాబాద్ మే 19 (జనంసాక్షి):** గంభీరావుపేట్‌లో మా అభాగ్యుల వృద్ధాశ్రయంలో బిజెపి ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ పుట్టినరోజు సందర్భంగా పండ్ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఓబిసి మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న బిజెపి సీనియర్ నాయకులు గున్నాల రమేష్ గౌడ్ బిజెపి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రైలు కింద పడి వ్యక్తి మృతి

**జమ్మికుంట,మే19 (జనంసాక్షి):** జమ్మికుంట, బిజిగిరి రైల్వే స్టేషన్ల మధ్య ఆదివారం ఉదయం 7:40 గంటలకు ముం 35- 40 సంవత్సరాల వయసుగల ఒక గుర్తుతెలియని పురుషుడు ఏదో ఒక గుర్తు తెలియని ఎగువ రైలు బండి క్రింద పడి మరణించి ఉంటాడని మంచిరాల రైల్వే హెడ్ కేంసారం సంపత్ తెలిపారు. మృతుని ఒంటిపైన నలుపు రంగు నైట్ ప్యాంటు శవం వద్ద నీలి వర్ణం ఫుల్ షర్ట్ క్రీమ్ కలర్ కట్ డ్రాయర్, కట్ డ్రాయర్ అంచు పైన ఎం.ఆర్.జి. రెడ్ అని వ్రాసి కలదని ఎడమ చేయి దండ రెక్క కింద ఒక పుట్టుమచ్చ కలదని నలుపు రంగు వెంట్రుకలు పిల్లి గడ్డం కలిగి ఉన్నాడని చామన చాయ దేహము కలదు అని ఇతని వద్ద అడ్రస్ ఆధారాలు ఏమి లేవు అని మంచిర్యాల ఎస్ ఐ ఉత్తర్వు ప్రకారం ఈ కేసును దర్యాప్తు చేస్తున్నానన్నారు. సరైన మరణ కారణము తెలియదని ఇట్టి శవము జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గది యందు భద్రపరచ బడినదని ఇతని గురించి ఆచూకీ తెలిసేంతవరకు వాట్సాప్ గ్రూపులో షేర్ చేయ గలరని ఇతని గురించి తెలిసినవారు ఈ ఫోన్ నెంబర్లకు(83285 12176, 94908 71784) తెలియజేయగలరని మంచిరాల రైల్వే హెడ్ కానిస్టేబుల్ కేంసారం సంపత్ కోరారు .

## పూసాల ఐకెపి సెంటర్లో వడ్లు మాయం

**సుల్తానాబాద్,మే 19(జనంసాక్షి) :**



పూసాల ఐకెపి సెంటర్ లో తనకు సంబంధించిన వరి ధాన్యం దాదాపు 5 క్వింటాళ్ల వరకు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితుడు కలవల రాజేందర్ తెలిపాడు. గత నాలుగు రోజులుగా ఐకెపి సెంటర్ పూసాల గ్రామంలో వర్షం పడడంతో కాంట కాలేదని రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తన యొక్క వరి ధాన్యాన్ని దాదాపు ఐదు క్వింటాళ్ల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన నష్టాన్ని అధికారులు తక్షణమే విచారణ జరిపించి న్యాయం చేయాలని కల్వల రాజేందర్ కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

సుల్తానాబాద్(జనంసాక్షి): 2024-25 విద్యా సంవత్సరానికి గాను గర్రెపల్లి ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘు నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపిసి,సిఈసి,ఎంఈసి వంటి నాలుగు గ్రూపులలో ఒక గ్రూపుకు 40 చొప్పున మొత్తంగా 160 సీట్లు కలవు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాల బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.

# తడిసిన వడ్లన్నీ కొనాల్సిందే

- ఖరీఫ్ రైతు భరోసా ఇప్పుడిస్తే... యాసంగి రైతు భరోసా ఎప్పుడిస్తారు ?
- రూ.500 బోనస్,రైతుభరోసా,రుణమాఫీలపై కాంగ్రెస్ మాట మారుస్తోంది
- మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు వ్యాఖ్యలు.



**కరీంనగర్ బ్యూరో, మే 19 (జనంసాక్షి):** అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని తాలు, తరుగు, తేమ పేరిట రైతాంగాన్ని వేధించొద్దని , ఖరీఫ్ రైతు భరోసా సహాయం ఇప్పుడు ఇస్తే , యాసంగి రైతు భరోసా సహాయం ఎప్పుడిస్తారని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు ప్రశ్నించారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను రైతు కండ్ల ముందే దోచుకుంటున్నారని తాలు, తరుగు, తేమతో కొనుగోలు పంటపై కోతలు విధిస్తున్నారని అలాంటి అంశాలతో సంబంధం లేకుండా వడ్లను కనీస మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ నేడు అందుకుభిన్నంగావ్యవహరిస్తుం దని రైతులను నిలువు దోపిడీ చేస్తుంటే చోద్యం చూస్తుందని, కాంగ్రెస్ సర్కార్ రైతుల పట్ల కపట ప్రేమ ను ప్రదర్శిస్తుందన్నారు. తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లన్నీ కొనాలంటే ప్రభుత్వంపై పడుతున్న వందల కోట్ల భారం పడుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం జంకుతున్నదన్నారు. వందలకోట్ల నిధులకే భయపడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ అమలు కోసం వేలకోట్ల రూపాయలు ఎక్కడినుండి తీసుకువస్తుందనీ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీని ఎవరు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. డిసెంబర్ కల్లా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ వడ్లకు 500 బొనస్ , ఎకరాకు 15 వెలు రైతు భరోసా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మొండి చెయ్యి చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని దుయ్యబట్టారు. రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం గత పదేళ్లుగా కట్టుబడి పని చేసిందన్నారు. రైతులకు వివిధ రకాల ఎరువుల కోసం ఎకరాకు 30 వేల ఎరువుల సబ్సిడీ, ప్రతి రైతుకూ ఆరు వేల కిసాన్ నిధి, నాణ్యమైన విద్యు త్తు, పంటలకి మద్దతు ధర పదేళ్లలో 50% పెరుగుదల , రామగుండం ఎరువుల కర్మాగారం 6500 కోట్ల తో పునరుద్ధరించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మాటమీద నిల్చోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఎప్పటిలోగా అమలు చేస్తారో సమాధానం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుబాల శ్రీనివాస్, కన్న కృష్ణ , బండ రమణారెడ్డి, పవన్, సత్యనారాయణ, కటకం లోకేష్ , పర్వతాల మల్లేశం, గుంజేటి శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి ఎస్ఐ తీరు సరికాదు

**- మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు**

**ఏఎస్ఐ నిలదీత.. రూరల్ సీఐ, ఎమ్మెల్యేకు ఫిర్యాదు**



**ఎడపల్లి (జనంసాక్షి) :** ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తీరుపై ఆదివారం ఎడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జైతాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడి ప్రేమ వ్యవహారంలో యువతి మిస్సింగ్ కేసులో ఎస్సై అనుసరించిన తీరుపై కాంగ్రెస్ నాయకులు ఎడపల్లి స్టేషన్ కు వచ్చి అక్కడ విధులు నిర్వహించే ఏఎస్ఐను నిలదీశారు. జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ ఎల్లయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ పాల్ద భాస్కర్ రెడ్డి, సాయి రెడ్డి, ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్, సంజయ్ లు ఎడపల్లి స్టేషన్ కు వచ్చి ఎస్ఐ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాధ్యతగల ఎస్సై స్థాయిలో ఉండి ఫోన్ చేసినప్పుడు లేకపోవడంతో పాటు తప్పుడు కేసులు బనాయిస్తా అంటూ బెదిరిస్తున్నారని వారు స్పష్టం చేశారు. వివిధ హోదాలో ఉండి తాము పరిచయం చేసుకున్నప్పటికీ మళ్లీ మీరెవరు అంటూ అనడంతో పాటు ప్రజలకు సరైన రీతిలో సేవలు అందించడంలో ఎస్సై విఫలమయ్యారని వారు స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనం దొంగతనం జరిగిందని, దొంగిలించిన వ్యక్తిని స్వయంగా పట్టించినప్పటికీ లాభం లేకుండా పోయిందన్నారు. అక్రమ వ్యాపారాలు చేసే వారి నుండి దండిగా దండుకుంటున్నాడని అయినప్పటికీ తాము కేవలం ప్రజల కోసం ఎస్సైని సంప్రదిస్తే సరైన రీతిలో సమాధానం ఇవ్వకపోవడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిస్సింగ్ కేసు విషయంలో ఎస్ఐ చెప్పినట్లుగానే తాము వెతకడానికి మహారాష్ట్రకు వెళ్లడం జరిగిందని అక్కడినుండి ఫోన్ చేస్తే ఎస్సై స్పందించిన దాఖలాలు లేవని జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ స్పష్టం చేశారు. మండలంలో వివిధ హోదాలో ఉన్న నాయకులకు సైతం ఎస్సై సరైన రీతిలో వ్యవహరించడం లేదని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తీరుపై బోధన్ రూరల్ సీఐ నరేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకొని రూరల్ సీఐ నరేష్ కుమార్ కు ఫోన్ చేసి మిస్సింగ్ కేసు విషయం చూడాలని అన్న వెంటనే ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు రూరల్ సీఐ చేరుకున్నప్పటికీ సిఐ వచ్చిన తర్వాత ఎడపల్లి ఎస్సై రావడం కోసం మెరుపు. ఏది ఏమైనా ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తీరుపై మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనేది మాత్రం వాస్తవం.

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు**

కాగా కడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తీరుపై మండల కాంగ్రెస్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎడపల్లి మండలంలో విధులు నిర్వహించాలంటే ఎస్సై తీరు మార్చుకోవాలని లేకుంటే ఎక్కడికైనా బదిలీ చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

## వేములవాడలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయండి

**కరీంనగర్-తిరుపతి ప్రతిరోజు రైలు సర్వీస్ నడపండి**

**దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరిన డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్**

**వేములవాడ ,మే19(జనంసాక్షి)** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారు కొలువై ఉన్న వేములవాడ పట్టణానికి నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వీరితో పాటు వేముల వాడ పరిసర ప్రాంతాల నుండి నిత్యం వేలాది మంది భక్తులు వారణాసి, తిరుపతి, షిర్డీ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్తారని, వీరికి తోడు వేలాది సంఖ్యలో ప్రయాణికులు నిత్యం ముంబయి, భీవండీ, సూరత్, ఢిల్లీ వంటి మహా నగరాలకు ప్రయాణాలు చేస్తుంటారని ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం కరీంనగర్ లో ఉన్న మాదిరిగానే వేములవాడలోనూ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ రైల్వే అధికారులను కోరారు. ఈ మేరకు ఆదివారం వేములవాడ పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్(కమర్షియల్) బస్వరాజు కు వినతిపత్రం అందజేశారు. వేములవాడ నుండి సుదూర ప్రాంతాలకు వెళ్లే భక్తులు, రైల్వే ప్రయాణికులు రిజర్వేషన్ సదుపాయం అందుబాటులో లేక సమయానికి టిక్కెట్లు దొరక్క ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రయాణా లను వాయిదా వేసుకుం టున్నారని, అదే వేముల వాడలో రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తే ఇక్కడి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని లేఖలో పేర్కొన్నారు. అలాగే



కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుండి నిత్యం వేలాది సంఖ్యలో వెంకన్న భక్తులు తిరుమల తిరు పతికి వెళుంటారని, ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి వారానికి రెండుసార్లు మాత్రమే రైల్ సర్వీస్ అందుబాటులో ఉంటుందని, దీంతో బెర్త్ లు దొరక్క భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజూ తిరుపతికి రైల్ సర్వీస్ నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా తన అభ్యర్థనపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని, పై రెండు విషయాలను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.





## వాకర్స్‌కు ఉచిత వైద్య శిబిరం

**సుల్తానాబాద్,మే 19(జనంసాక్షి) :** అపోలో రీచ్ సుల్తానాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ కు దాదాపు 25 మందికి కొలెస్ట్రాల్ తో పాటు షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.సుల్తానాబాద్ అపోలో రిచ్ బ్రాంచ్ ఇంచార్జ్ దొడ్ల శశి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.దొడ్ల శశి మాట్లాడుతూ అపోలో రిచ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని, వైద్య పరీక్షల నిమిత్తం ప్రజలందరూ మా యొక్క బ్రాంచ్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు.

## సిరిసిల్ల జిల్లా గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తోట ధర్మేందర్ నియామకం

**ముస్తాబాద్ మే 19 (జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా గల్ఫ్ కాంగ్రెస్ (టీపీసీసీ ఎన్నారై సెల్ గల్ఫ్ డివిజన్) అధ్యక్షుడిగా తోట ధర్మేందర్ ను నియమిస్తూ టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈమేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట ధర్మేంద్ర మాట్లాడుతూ నాకు సహకరించిన గల్ఫ్ రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గల్ఫ్ లో ఉన్న వారికి ప్రతి ఒక్కరికి వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం గానీ ప్రభుత్వం కలుపు కార్మికుల కోసం పనిచేయాలి అన్నారు. రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, టీపీసీసీ ఇంటర్నేషనల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, మహిపాల్, జంగ రాజు, సంతోష్, రాజశేఖర్, పాల్గొన్నారు...





## అ'పూర్వ' సమ్మేళనం

**వేములవాడ, మే 19 (జనం సాక్షి)** వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభ వాలు నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. పూర్వపు ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్నేహితులను కలిస్తే మానసిక ప్రశాంతత కలుగుతుందని, అప్పటి జ్ఞాపకాలు గుర్తొస్తాయని,సరదాగా గడిపితే మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, శ్రీని వాస్, లక్ష్మణ్ ,సుధాకర్ ,పూర్వ విద్యార్థులు ప్రవీ ణ్ , గంగరాజు , అజయ్, విజయ్, కరుణాకర్ ,రాం ప్రసాద్, మహేందర్, శ్రీలత, మనిషా, శిరీష, మాధవి, మమత, నవీన్ ,శ్రీనివాస్ ,అరుణ్ కుమార్, మురళి, సాగర్, ప్రదీప్ తదితరులు ఉన్నారు



## విజేతలకు బహుమతులు అందజేత

**పెగడాపల్లి ప్రీమియర్ లీగ్ విజేత ఛాలెంజర్స్ లెవన్.. ట్రోఫీని, నగదును అందించిన మున్సిపల్ చైర్మన్**

**బోధన్ (జనంసాక్షి):** బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో ఈనెల రెండవ తేదీ నుండి ప్రారంభమైన పెగడాపల్లి ప్రీమియర్ లీగ్ ఆదివారం నిర్వహించిన తుది పోరులో విజేతగా ఐలాపూర్ కు చెందిన ఛాలెంజర్స్ 11 జట్టు విజయం సాధించారు. వీరిలో ఛాలెంజర్స్ 11 విన్నర్ గా పెగడపల్లి టీం రన్నర్ గా గెలవడం జరిగింది. విన్నర్ ప్రైస్ 25,555 రూపాయలు, రన్నర్ ప్రైజ్ 12,222 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, కౌన్సిలర్ శరత్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాధిక పోత రెడ్డి, సహకార సంఘం చైర్మన్ దోనకంటి రాజరెడ్డి, ఎంపీటీసీ జయశ్రీ భూమారెడ్డి, వీడిసి చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంటె రాజు, గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, మద్ది సుదర్శన్, మోహన్, రాజు, మేడి రవి, గణేష్ చారి, నరేష్, ప్రసాద్, సన్నిత్ రెడ్డి, ఆకాష్, సతీష్, ముజీబ్, సవేందర్, విజయ్ రెడ్డి, భరత్ రెడ్డి కృష్ణ, ఎజాజ్, అనిల్ రెడ్డి, రవి. శ్రీను, గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి, వేణు, మద్ది సాయిలు. లక్ష్మారెడ్డి, రాంబాబు, లక్ష్మణ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**బోధన్(జనంసాక్షి) :** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ, యువకులకు ఆదర్శంగా నిలుస్తూ వారిని ప్రోత్సహిస్తూ వారి వెన్నంటే ఉంటున్న దొడ్ల రవీందర్ రెడ్డి ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. యువత పక్కదారి పట్టకుండా వారికి క్రీడలపై మక్కువను పెంచుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలపై యువకులకు ఆసక్తి కనబరిచ విధంగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీ యమన్నారు. మున్ముందు దొడ్ల రవీందర్ రెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మున్సిపల్ చైర్మన్ తుమ్ పద్మ ఆకాంక్షించారు. పెగడాపల్లి గ్రామంలో నిర్వహించిన దొడ్ల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, కౌన్సిలర్ శరత్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాధిక పోత రెడ్డి, సహకార సంఘం చైర్మన్ దోనకంటి రాజరెడ్డి, ఎంపీటీసీ జయశ్రీ భూమారెడ్డి, వీడిసి చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంటె రాజు, గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, మద్ది సుదర్శన్ పాల్గొన్నారు.

**కులగణన, బీసీ రిజర్వేషన్ల తర్వాతే**

## స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

**బిసి సంక్షేమ సంఘం డిమాండ్**



**జగిత్యాల బ్యూరో , మే 19,(జనం సాక్షి)** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య గారి పిలుపు మేరకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 48 శాతానికి పెంచుతామన్న హామీ నెరవేర్చాలని కుల గణన చేపట్టి బిసి లకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేదంటే ఎన్నికలను అడ్డుకుంటామని కులగణనపై ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు. మరియు బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు జరపాలని 13 బీసీ సంఘాలు మరియు 30 కుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం పెంచాలని 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాలు, డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ కరోనా కలకలం

వేరియంట్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అయితే, వేగంగా పెరుగుతున్న ఇన్ఫెక్షన్ కారనంగా సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని మరోసారి విజ్ఞప్తి చేసింది. సీడీసీ నివేదిక ప్రకారం.. ఏప్రిల్ 14 నుంచి 27 వరకు అమెరికాలో దాదాపు 25శాతం కేసులకు కేపీ.2 సబ్ వేరియంట్ కారణంగా పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా కరోనా జేఎన్.1, కేపీ.1, కేపీ.2 ఉప వేరియంట్లు విస్తరిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రస్తుతం సింగపూర్‌లో మూడింట రెండువంతుల కంటే ఎక్కువ కేసులు కేపీ.1, కేపీ.2 వేరియంట్ కేసులున్నాయి. ఈ వేరియంట్ ఒమిక్రాన్‌ను పోలి ఉంటుంది. వేగంగా సోకుతుందని పరిశోధకులు పేర్కొన్నారు. వ్యాక్సిన్ ద్వారా శరీరంలో ఉత్పత్తయిన యాంటీబాడీలను సైతం తప్పించుకుంటాయని తెలిపారు. సీడీసీ డేటా ప్రకారం ఫ్లిర్ట్ వేరియంట్.. కేజీ.1.1, కేపీ.2 వేరియంట్లు ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. రెండు వారాల వ్యవధిలో ఈ వైవిధ్యం కారణంగా సంక్రమణ కేసులలో చాలా వేగంగా పెరుగుదల ఉందని గుర్తించారు. అమెరికాలోని యేల్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ మేగాన్ ఎల్ మాట్లాడుతూ ఫ్లిర్ట్‌లో కొన్ని ఆందోళనకరమైన లక్షణాలు కనిపించాయని నివేదికలో పేర్కొన్నారు. స్పైక్ ప్రోటీన్‌లో మార్పులు ఉన్నాయని.. ఇవి సులభంగా మానవ శరీరంలోకి ప్రవేశించి ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతాయి. మీడియా నివేదికల ప్రకారం.. సింగపూర్‌లో కొవిడ్ కొత్త వేవ్ కనిపిస్తున్నది. మే 5 నుంచి 11 వరకే 25,900 కంటే ఎక్కువగానే కేసులు రికార్డయ్యాయి. ఈ క్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి ఒంగ్ యే కుంగ్ ప్రజలు మరోసారి మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు. కొవిడ్ కొత్త దశ ప్రారంభంలో ఉన్నామని.. కేసులు నిరంతరం భారీగా పెరుగుతున్నాయని.. వచ్చే రెండు, నాలుగు వారాల్లో ఇది మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని మరోసారి మాస్కులు ధరించడం అలవాటు చేసుకోవాలని, తద్వారా వైరస్‌ని నియంత్రించవచ్చన్నారు. జూన్ నెలాఖరు వరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం కొనసాగించాల్సిన ఉందన్నారు. కొత్త వేరియంట్ ఫ్లిర్ట్ కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. ఇప్పటి వరకు 250 వరకు కేసులు నమోదయ్యాయని తెలుస్తున్నది. మహారాష్ట్రలోనే కేపీ.2కి చెందిన 91 కేసులను గుర్తించారు. రాష్ట్రంలోని కరోనా కేసుల పెరుగుదలనుసూచిస్తుంది. మే 15 వరకు పూణేలో అత్యధికంగా 51 మందికి ఈ కొత్త వేరియంట్ సోకింది. 20 కేసులతో థానే రెండో స్థానంలో ఉంది. అమరావతి, ఛత్రపతి సంభాజీనగర్ జిల్లాల్లో ఒక్కొక్కటి ఏడు కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా.. సీడీసీ నిపుణుల లెక్కల ప్రకారం.. సెప్టెంబర్ 2023 నుంచి కేవలం 22.6శాతం వరకు మాత్రమే వయోజనులు వ్యాక్సిన్ పొందారు

# 160 సిక్స్‌లు



సన్‌రైజర్స్ హైదరాబాద్ చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్ చరిత్రలోనే సింగిల్ ఎడిషన్ టోర్నీలో 160 సిక్స్‌లు బాదిన జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నిలిచింది. ఈ క్రమంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) రికార్డును అధిగమించింది. 157 సిక్స్‌లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న ఆర్‌సీబీని సన్‌రైజర్స్ హైదరాబాద్ వెనక్కి నెట్టింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో ఉప్పల్ వేదికగా ఆదివారం జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 14 సిక్స్‌లు బాదిన సన్‌రైజర్స్ ఓవరాల్‌గా 160 సిక్స్‌ల మార్క్‌ను అందుకుంది. అభిషేక్ శర్మ 6 సిక్స్‌లు బాదగా.. రాహుల్ త్రిపాఠి రెండు, నితీష్ కుమార్ రెడ్డి మూడు, హెన్రీచ్ క్లాసెన్ రెండు, అబ్దుల్ సమద్ ఓ సిక్సర్ కొట్టారు.

ఈ జాబితాలో సన్‌రైజర్స్ హైదరాబాద్(160) తర్వాత ఆర్‌సీబీ(157), సీఎస్‌కే(145-ఐపీఎల్ 2018), సర్రే టీమ్ (144- టీ20 బ్లాస్ట్ 2023), కేకేఆర్(143-కేకేఆర్(ఐపీఎల్ 2019) జట్లు వరుసగా కొనసాగుతున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఓ సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా అభిషేక్ శర్మ నిలిచాడు. తాజా సీజన్‌లో అతను 41 సిక్స్‌లు బాదాడు. హెన్రీచ్ క్లాసెన్ 33 సిక్స్‌లు కొట్టగా.. డేవిడ్ వార్నర్(ఐపీఎల్ 2016), ట్రావిస్ హెడ్ 31 సిక్స్‌లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.





# హైదరాబాద్ ఘన విజయం!

- ఆడుతూ పాడుతూ... అలవోకగా గెలిచిన సన్ రైజర్స్
- విజయంతో ఐపీఎల్-17 లీగ్ దశ ముగించిన సన్ రైజర్స్
- పంజాబ్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో విజయం
- 215 పరుగుల లక్ష్యాన్ని మరో 5 బంతులు మిగిలుండగానే అందుకున్న కమిన్స్ సేన

ఐపీఎల్ 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. పంజాబ్ కింగ్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానానికి చేరింది. రాజస్థాన్ రాయల్స్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో ఓటమిపాలైతే సన్‌రైజర్స్ రెండో స్థానాన్ని కైవసం చేసుకోనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 214 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(45 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీతో రాణించగా.. అథర్వ టైడ్(27 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 46), రిలీ రోసో(24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 49) తృటిలో అర్థ శతకాలు చేజార్చుకున్నారు.
చివర్లో జితేశ్ శర్మ(15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో టీ నటరాజన్ రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, విజయ్‌కాంత్ వియాస్కంత్ తలో వికెట్ పడగొట్టారు.
అనంతరం లక్ష్యచేధనకు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 19.1 ఓవర్లలో 6 వికెట్లకు 215 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మ(28 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 66), హెన్రీచ్ క్లాసెన్(26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42 ) సత్తా చాటారు. రాహుల్ త్రిపాఠి(18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33), నితీష్ కుమార్ రెడ్డి(25 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 37) కీలక ఇన్నింగ్స్ ఆడారు.
పంజాబ్ కింగ్స్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షల్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. శశాంక్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్ తలో వికెట్ పడగొట్టారు.

**ఆరంభంలోనే బిగ్ షాక్..**
215 పరుగుల భారీ లక్ష్య చేధనకు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. అర్ష్‌దీప్ సింగ్ వేసిన తొలి బంతికే డేంజరస్ ట్రావిస్ హెడ్(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన రాహుల్ త్రిపాఠితో కలిసి అభిషేక్ శర్మ చెలరేగాడు. రాహుల్ త్రిపాఠి సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. హాఫ్ సెంచరీ దిశగా సాగుతున్న అతన్ని హర్షల్ పటేల్ ఔట్ చేశాడు.
దాంతో పవర్ ప్లేలో సన్‌రైజర్స్ 2 వికెట్లకు 84 పరుగులు చేసింది. క్రీజులోకి నితీష్ కుమార్ రెడ్డి రాగా.. అభిషేక్ శర్మ 21 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం మరింత దూకుడుగా ఆడిన అతన్ని శశాంక్ సింగ్ బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన హెన్రీచ్ క్లాసెన్ సైతం తనదైన శైలిలో ధాటిగా ఆడగా.. నితీష్ కూడా బ్యాట్‌కు పని చెప్పాడు. అయితే హర్షల్ పటేల్ బౌలింగ్‌లో నితీష్ కుమార్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే షెహ్‌బాజ్ అహ్మద్(3) అర్ష్‌దీప్ సింగ్ ఔట్ చేయగా.. నిలకడగా ఆడుతున్న హెన్రీచ్ క్లాసెన్‌ను హర్‌ప్రీత్ బ్రార్ క్లీన్ బౌల్డ్ చేశాడు. చివరి ఓవర్‌లో సన్‌రైజర్స్ విజయానికి నాలుగు పరుగులు అవసరమవ్వగా.. సన్వీర్ సింగ్ బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## శివాలెత్తిన ప్రభ్‌సిమ్రాన్

పదిహేడో సీజన్ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు శివాలెత్తిపోయారు. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించారు. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రాన్ సింగ్(69) అర్ధసెంచరీ బాదగా.. రీలే రసువో (49), అథర్వ తైడే(46) విధ్వంసం సృష్టించారు. ఆఖర్లో కెప్టెన్ జితేశ్ శర్మ(32 నాటౌట్) మెరుపు బ్యాటింగ్‌తో జట్టు స్కోర్ రెండొందలు దాటించాడు. దాంతో, పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 214 రన్స్ కొట్టింది.


## 200+

ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సార్లు 200 ప్లస్ రన్స్ చేసిన జట్టుగానూ సన్‌రైజర్స్ గుర్తింపు పొందింది. ఈ సీజన్‌లో మొత్తం 6 సార్లు 200 ప్లస్ రన్స్ చేసిన సన్‌రైజర్స్, ముంబై ఇండియన్స్(2023), కేకేఆర్, ఆర్‌సీబీ సరసన నిలిచిందిఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 214 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(45 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీతో రాణించగా.. అథర్వ టైడ్(27 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 46), రిలీ రోసో(24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 49) తృటిలో అర్థ శతకాలు చేజార్చుకున్నారు.



## సాత్విక్‌కు థాయ్‌లాండ్ ఓపెన్ ట్రోఫీ కైవసం

భారత స్టార్ డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి మరో టైటిల్ ఖాతాలో వేసుకున్నారు. ఈ జోడీ థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్లో అద్భుత విజయంతో ట్రోఫీని ముద్దాడింది. ఆదివారం చైనా జంట చెన్ బో యాంగ్, లీ యితో హోరాహోరీగా జరిగిన టైటిల్ పోరులో సాత్విజ్ ద్వయం గెలుపొందింది. శనివారం జరిగిన సెమీస్‌లో సాత్విక్ చిరాగ్‌లు 30 నిమిషాల్లోనే ప్రత్యర్థిని మట్టికరిపించారు. చైనీస్ తైపీ ద్వయం మింగ్ చీ, టాఅంగ్ కీవీను 21-11, 21-12తో ఓడించారు. ఫైనల్లోనూ సాత్విక్ జోడీ చాంపియన్ ఆటతో చెలరేగింది. వరుస సెట్లలో జోరు చూపించిన సాత్విక్ - చిరాగ్‌లు 21-15, 21-15తో చెన్, లీ జోడీని చిత్తు చేశారు. దాంతో, ప్యారిస్ ఒలింపిక్స్ ముందు కొండంత ఆత్మవిశ్వాసాన్ని పోగు చేసుకున్నారు.



## క్రికెటర్ల జీవితాలంటే అంత చులకనా?
### స్టార్ స్పోర్ట్స్‌పై రోహిత్ శర్మ ఆగ్రహం..

రోహిత్ శర్మ.. బీసీసీఐ అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన మాటలను రికార్డ్ చేయవద్దని చెప్పినా స్టార్ స్పోర్ట్స్ వినలేదని, తన ప్రైవసీకి భంగం కలిగేలా ప్రసారం చేసిందని మండిపడ్డాడు. స్నేహితులు, సహచర ఆటగాళ్లతో సరదాగా జరిపే సంభాషణలను రికార్డ్ చేయడం ద్వారా ఆటగాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్లేయర్లకు ప్రైవసీ లేకుండా పోయిందని రోహిత్ శర్మ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యూస్ కోసం ఇలాంటి పనులు చేస్తే ఏదో ఒక రోజు అభిమానులు, క్రికెటర్లు, క్రికెట్ మధ్య ఉన్న విశ్వాసం దెబ్బ తింటుందని హెచ్చరించాడు. 'క్రికెటర్లకు ప్రైవసీ లేకుండా పోయింది. ట్రైనింగ్ లేదా మ్యాచ్ జరిగే రోజుల్లో సహచర ఆటగాళ్లు, స్నేహితులతో సరదాగా మాట్లాడుతున్న మాటలను రికార్డ్ చేస్తున్నారు. ఇది ఆటగాళ్ల గోప్యత, స్వేచ్ఛను హరిస్తోంది. నా మాటలను రికార్డ్ చేయవద్దని స్టార్ స్పోర్ట్స్‌ను కోరినప్పటికీ.. నా ప్రైవసీకి భంగం కలిగించే విధంగా ఆ వీడియోను ప్రసారం చేశారు. ప్రత్యేకమైన కంటెంట్, వ్యూస్‌ల కోసం ఇలాంటి పనులు చేస్తే ఏదో రోజు ఆటగాళ్లు, అభిమానులు, క్రికెట్ మధ్య ఉన్న విశ్వాసాన్ని దెబ్బ తీస్తోంది.'అని రోహిత్ శర్మ ఆవేదన వ్యక్తం చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్ ప్రారంభానికి ముందు రోహిత్ శర్మ.. తమ మాటలను రికార్డ్ చేయవద్దని బ్రాడ్‌కాస్టర్ కెమెరామెన్‌కు సూచించాడు. తన ముంబై రంజీ టీమ్ మేట్స్‌తో రోహిత్ శర్మ సరదా మాట్లాడుతుం డగా.. బ్రాడ్‌కాస్టర్ కెమెరాలు రోహిత్‌ను చూపించే ప్రయత్నం చేసాయి.దాంతో ఆగ్రహానికి గురైన రోహిత్ శర్మ ఆడియో మ్యూట్‌లో పెట్టాలని కెమెరామెన్‌కు సూచించాడు. . ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఆ జట్టు అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌తో రోహిత్ శర్మ మాట్లాడిన మాటలు ప్రకంపనలు సృష్టించాయి. ముంబై ఇండియన్స్ టీమ్ పేరును ప్రస్తావించకుండా ఆ జట్టును ఉద్దేశించి రోహిత్ శర్మ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'అన్నీ ఒక్కొక్కటిగా మారిపోతున్నాయి.

# సుజాత ఇంటర్ నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండు

- స్విమ్మింగ్ పూల్‌లో పడి విద్యార్థి మృతిని మర్చిపోయారా?
- స్కూల్ గేట్ ఎదురుగా ధర్నా దిగిన తల్లిదండ్రులు, గ్రామస్తులు
- మాకు న్యాయం చేయాలని డిమాండ్
- ఈ కేసులో విద్యాశాఖ అధికారులు, పోలీసులు కూడా నిర్లక్ష్యం




**మొయినాబాద్ మే 19 (జనం సాక్షి) :** నాగిరెడ్డి గ్రామ రెవెన్యూలో పరిధిలో ఉన్న సుజాత ఇంటర్ నేషనల్ స్కూల్‌లో గత పదిరోజుల క్రితం సమ్మర్ క్యాంప్ సందర్భంగా స్విమ్మింగ్ పూల్‌లో పడి చనిపోయిన సురంగల్ గ్రామానికి చెందిన గాండ్ల శివ శౌర్య విద్యార్థి మరణానికి కారణమైన స్కూల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమని తల్లిదండ్రుల వాపోయారు. ఆదివారం విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్కూల్ గేట్ ఎదురుగా బైఠాయించి మాకు న్యాయం చేయాలి అంటూ ధర్నాకు దిగారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ మా కొడుకు మృతికి కారణమైన ఈ స్కూల్‌లో ఎవ్వరూ అడ్మిషన్ తీసుకోవద్దని, మా కొడుకు స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే చనిపోయాడు అంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా విద్య అధికారులు, పోలీసులు స్పందించకపోవడం భాదాకరం అన్నారు. ఈ స్కూల్‌పై జిల్లా విద్యా అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# సుందరయ్య ఆశయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- సిపిఎం నాయకులు

**తాండూరు మే 19( జనంసాక్షి) :**
దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ భారత పార్లమెంట్ కు సైకిల్ పై వెళ్లిన మొట్ట మొదటి ప్రతిపక్ష నేత సుందరయ్య అని తన జీవితం మొత్తం నిరడంబరంగా గడిపిన వ్యక్తి సుందరయ్య అన్నారు. అదే విదంగా అగ్రకులంలో పుట్టి దళిత, బహుజనుల కోసం చివరి వరకు పోరాటం చేసి, కుల వివక్షను రూపు మాపడం కోసం సహపంక్తి భోజనాలు చేయించి,భూమి లేని పేదలకోసం కూలి సంఘం పెట్టి తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి సైరాన్ ఊదిన వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అన్నారు. సింహపూరి (నెల్లూరు)నుండి బయలుదేరి దేశ రాజకీయాలను ప్రజల కోసం ఏమి చేయాలో చెప్పిన నేత సుందరయ్య, కడదాకా సిపిఎం పార్టీ కోసం పేద ప్రజల కోసం పోరాటం చేసిన దక్షిణ భారత దేశ కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ సుందరయ్య అన్నారు.కామ్రేడ్ సుందరయ్య ఆశయల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్, యు.బుగ్గప్ప,లాలప్ప,రాములు, అంజిలప్ప ,నరేష్, అమృతప్ప, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.






## ఈటలను కల్సిన రైల్ వే బోర్డు మెంబర్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి

**ఎల్బినగర్ మే 19(జనం సాక్షి) :** సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంట్ ఎలక్షన్‌లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, సెంట్రల్ మినిస్టర్ జి. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌ను రాష్ట్ర బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ రైల్వే మెంబర్, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు గోగి రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ ఉపాధ్యక్షులు కంచి ప్రభాకర్, దాసోజు దయాకర్ చారి కలవడం జరిగిందిఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఈటల రాజేందర్‌ను శాలువతో కప్పి సన్మానించారు.

## లారీ ఢీ కొనడంతో వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్, మే 19 (జనం సాక్షి) :**
బైక్ నడిపిస్తున్న వ్యక్తిని వెనుక నుంచి లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున ఆరాంఘర్ నుండి మెహదీపట్నం వైపు బైక్ పై వెళ్తున్న వ్యక్తిని అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 150 వద్ద వేగంగా లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతడు బీహార్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తిని పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సమాజసేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం


- పేదప్రజల ఆకలి తీర్చడం అభినందనీయం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మే 19 (జనంసాక్షి) :**
సమాజసేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో వేసవి ఉచిత నిత్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు ఎండాకాలంలో మజ్జిగ రాగి అంబలి దాహం తీర్చడానికి మంచి కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ప్రారంభించిన ఉచిత నిత్య అన్నదాన కార్యక్రమం చాలా మంది ఊర్లో కెళ్ళి ఆకలితో ఉన్నవాళ్ళకు ఆకలి తీర్చడానికి దోహదపడుతుందన్నారు. ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సంఘాలకు ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఇదే కాకుండా స్కూల్ పిల్లలకు టెస్ట్ బుక్కులు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న ఈ సంఘాలకు నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సప్న పరిమల్ ,సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, కర్ణం పురుషోత్తం రావు, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు మరియు కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, ఆర్యవైశ్య వాసవి ఇంటర్నేషనల్ ఫెడరేషన్ సభ్యులు రొంపల్లి సంతోష్ కుమార్, ఆర్యవైశ్య అధ్యక్షులు శ్రీనివాస్



కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం**
నియోజకవర్గ పరిధిలో ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం కారణంగా వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని బెన్నూర్ గ్రామానికి చెందిన అనుమప్ప (68) మరియు జుంటుపల్లి గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ (35) కోనింటి లక్ష్మప్ప (28) అనే రైతు కూలీల మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అందాల్సిన రూ.6 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆర్డీవో కు సూచించారు. వీలైనంత త్వరలో ప్రభుత్వం నుంచీ ఆర్థిక సహాయం అందించేట్లు కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.



## ఆన్‌లైన్‌లో బెట్టింగ్..
### ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

**హైదరాబాద్ :** తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో ఆన్‌లైన్ లో బెట్టింగ్‌ను ఎంచుకున్నాడు. బెట్టింగ్‌కు కావాల్సిన డబ్బులను అప్పులు చేయగా, తిరిగి రాకపోవడంతో పూర్తిగా నష్టపోయిన ఓ బాధితుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా గుండ్లపోచం పల్లి ప్రాంతానికి చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి(35) ప్రైవేట్ జాబ్ చేసుకుంటున్నాడు.
తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడ్డాడు. దానికి కావాల్సిన డబ్బులు తెలిసిన వారి వద్ద అప్పులు చేసి ఆన్‌లైన్‌లో పెట్టడంతో తిరిగి రాలేదు. దీంతో మనస్థాపానికి గురైన విజయ్ తన ఇంట్లో బెడ్‌రూంకు గడియ పెట్టుకొని ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**ఇబ్రహీంపట్నం, మే 19(జనం సాక్షి) :**
లారీ వెనుక నుండి ద్విచక్రవాహనాన్ని ఢీకొనదంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి, గ్రామానికి చెందిన బట్టు శ్రీరాములు (45) ఇంజాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఆదివారం నగరం నుండి కోదాస్ పల్లిలోని తన అక్క వద్దకు వెళుతుండగా.. రంగాపూర్ గ్రామం దాటినాక లోయపల్లికి వెళ్లే రోడ్డు వద్దకు చేరుకోగానే వెనక నుండి లారీ వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## యాలాల మండలంలో పిడుగుపాటుకు ముగ్గురు మృతి

- మృతి చెందిన రైతు కుటుంబాలను ఆదుకోవాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత అయ్యగాళ్ల భీమయ్య



**తాండూరు మే 19(జనంసాక్షి ) :**
వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో పిడుగుపాటుకు గురై ముగ్గురు మృతి చెందారు. మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మప్ప(45), మంగలి శ్రీనివాస్ (30)బెన్నూరు గ్రామానికి చెందిన గొల్ల వెంకప్ప(60) తమ పొలంలో పొలం పనులు చేస్తుండగా.. పిడుగుపాటుకు గురై మృతి చెందారు. మరొకవైపు..పిడుగుపాటుకు మృతి చెందిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ భీమయ్య, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే పిడుగుపాటుకు ముగ్గురు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైతు కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని వివరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
20 మే 2024

# పార్లమెంటు ఎన్నికల్లో మెదక్‌ది ప్రత్యేకత

- త్రిముఖ పోరులో గెలుపు ఎవరిదో ?
- 1980లో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కంచుకోటకు బీటలు
- మెదక్ పార్లమెంట్ గెలుపుపై ఎవరి ధీమా వారిది!



**సంగారెడ్డి ప్రతినిధి, మే 20 (జనం సాక్షి) :** మెదక్ పార్లమెంట్ ప్రముఖ పోరులో విజయం ఎవరు సాధిస్తారొనని పార్లమెంటు పరిధిలో నినాయకులు, ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. తెలంగాణలోని 16 పార్లమెంట్ నియోజకవర్గాలు ఒక ఎత్తైతే.. ఆ ఒక్క నియోజకవర్గం మరో ఎత్తు. ఒక ప్రధాని, ఒక ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహించిన ఆ నియోజకవర్గంలో ఈ సారి ఎలాగైనా గెలవాలని మూడు పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేశాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు ఆ తర్వాత బీఆర్‌ఎస్‌కు కంచుకోటైన ఆ నియోజకవర్గం మధ్యలో ఒకసారి బీజేపీని ఆదరించింది. దీంతో మూడు పార్టీలు ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాయి.

తెలంగాణకు హైదరాబాద్ రాజధాని అయితే.. తెలంగాణ రాజకీయానికి మెదక్ కేంద్రం. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సొంత జిల్లా కావడంతోపాటు.. మలివిడత ఉద్యమానికి ఊపిరిలూదిన మెదక్ జిల్లాలో సత్తా చాటాలని ప్రధాన పార్టీలు వ్యూహాలు రచించాయి. ఇక ఇదే పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 1980లో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించారు. కేసీఆర్ కూడా 2014లో మెదక్ ఎంపీగా గెలిచి ఆ తర్వాత రాజీనామా చేశారు.

### తొలుత కాంగ్రెస్, ఆ తర్వాత బీఆర్‌ఎస్ హవా

1952లో ఏర్పడిన మెదక్ లోక్‌సభ నియోజక వర్గంలో 9 సార్లు కాంగ్రెస్ పార్టీయే గెలిచింది. ఇక తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న తర్వాత 2004 నుంచి బీఆర్‌ఎస్ పార్టీ హవా కొనసాగుతోంది. 1999లో బీజేపీ.. 2004లో అప్పటి టీఆర్‌ఎస్ తరపున టైగర్ నరేంద్ర ఎంపీగా ఎన్నికయ్యారు. ఈ విధంగా ప్రస్తుతం పోటీపడుతున్న మూడు పార్టీలు కూడా గతంలో మెదక్ పార్లమెంట్ స్థానంలో ప్రభావం చూపిన సందర్భాలు ఉండటంతో ఈ సారి అన్ని పార్టీలు మెదక్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ముఖ్యంగా గులాబీ బాస్ కేసీఆర్, సీనియర్ నేత హరీశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం కావడంతో మెదక్‌లో విజయం ఆ ఇద్దరికీ సవాల్‌గా మారింది.

### ఓటమి సానుభూతి కలిసొచ్చేనా?

ఇదే సమయంలో బీజేపీ కీలక నేత రఘునందన్ రంగంలోకి దిగడం.. ఆయనకు ఉద్యమ చరిత్రతోపాటు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో వ్యక్తిగత పరిచయాలు ఉండటం.. గతంలో ఎంపీగా, మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన సానుభూతి కలిసి వస్తుండటంతో త్రిముఖ పోటీ ఏర్పడింది. ముగ్గురు నేతలు.. మూడు పార్టీలు ఎక్కడా రాజీపడకుండా పోరాడుతూ మాటల యుద్ధంతో విరుచుకు పడుతుండటంతో మెదక్‌లో రోజురోజుకూ హీట్ పెరిగిపోతోంది.

### మహిళా ఓటర్లే ఎక్కువ

నియోజకవర్గంలో మొత్తం 18 లక్షల 12 వేల 858 ఓట్లు ఉండగా, మహిళా ఓటర్లే ఎక్కువ. మొత్తం ఓటర్లలో 9 లక్షల 16 వేల ఓట్లు మహిళలు కాగా, 8 లక్షల 95 వేల ఓట్లు పురుషులు ఉన్నారు. ఇక బీఆర్‌ఎస్‌కు బలమైన సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, నర్సాపూర్, పటానుచెరు, సంగారెడ్డి నియోజకవర్గాలు మెదక్ పరిధిలో ఉన్నాయి. మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగిన ఓటింగ్‌లో బీఆర్‌ఎస్ పార్టీకి 6 లక్షల 68 వేల 797 ఓట్లు వచ్చాయి. ఒక స్థానానికే పరిమితమైన కాంగ్రెస్ 4 లక్షల 18 వేల 211 ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇక బీజేపీ లక్ష 90 వేల 559 ఓట్లు తెచ్చుకోగా, ప్రస్తుతం కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న నీలం మధు పటాన్‌చెరులో బీఎస్‌పీ తరపున పోటీ చేసి 49 వేల ఓట్లు తెచ్చుకున్నారు.

### సిద్ధిపేటతోపాటు గజ్వేల్‌పై ఫోకస్

ఇలా మూడు పార్టీల మధ్య భారీ తేడా కనిపిస్తున్నా.. పార్లమెంట్ ఎన్నికల్లో తొలిస్థానం కోసం ముగ్గురూ తీవ్రస్థాయిలో పోటీ పడుతున్నారు . గతంలో సిద్దిపేట మెజార్టీనే ఎంపీ అభ్యర్థుల భవితవ్యాన్ని తలకిందులు చేసిన సందర్భాలున్నాయి. 2009లో ఎంపీగా విజయశాంతి 6 వేల ఓట్ల ఆధిక్యంతో గెలువగా%%% సిద్దిపేటలో ఆమెకు 60 వేల మెజార్టీ వచ్చింది. లేదంటే అప్పుడు రాములమ్మ ఓడిపోయేదే.

### ఓటర్లు ఆదరించేది ఎవరినో?

ఇలా మూడు పార్టీలు తగ్గేదేలే అన్నట్లు పోటీ పడుతుండటంతో మెదక్‌లో ముక్కోణ పోటీ కనిపిస్తోంది. గత నాలుగు ఎన్నికల్లో విజయాలు సాధించిన బీఆర్‌ఎస్ క్షేత్రస్థాయి బలం, బలగంతో తీవ్రంగా పోరాడుతుండగా, రాష్ట్రంలో అధికార బలంతో కాంగ్రెస్, కేంద్రంలో తామే అధికారంలోకి వస్తామనే ప్రచారంతో బీజేపీ విజయం కోసం ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో మోడీ చరిష్మా కొనసాగుతుండడంతో బిజెపి గెలుపు నల్లేరు మీద నడక అని విశ్లేషకులు చెబుతున్నారు. ఓటర్లు ఎవరిని ఆదరిస్తారో గాని.. మెదక్‌లో పార్లమెంట్ పోరు మాత్రం హైటెన్షన్‌గా మారుతోంది.

# కిషన్‌రెడ్డి, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పి తీరాలి

- ఆగస్ట్ 15 రైతురుణమాఫీ తప్పక చేస్తాం
- అప్పుడైనా తప్పుడు మాటలు బంజేయాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ సవాల్




**హైదరాబాద్, మే 19 (జనంసాక్షి) :** ఆగస్ట్ 15 నాటికి రైతుల రుణమాపికి రాష్ట ముఖ్యమంత్రి కసరత్తు చేస్తున్నారని, ఎన్నికల కోడ్ ఉందని తెలిసి కూడా పదే, పదే రుణమాఫీ గురించి , ధాన్యం కొనుగులు గురించి రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమంజసమని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి, రైతు వ్యతిరేఖ పార్టీలు ఒక్కటై బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు రైతుల అలిగం కోసం నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ మాట్లాడుతుంటే యావత్ తెలంగాణ సిగ్గుపడుతోందని, పదేండ్లలో ప్రశ్నించే గొంతుల మెద కత్తి పెట్టి ప్రభుత్వాన్ని నడిపారని, కేటీఆర్‌కు ఇవ్వాళ ప్రజలు గుర్తుకొచ్చారా? అని ధ్వజమెత్తారు. రైతుల పండించిన పంటను అడ్డగోలు కొనుగోలు తో రక్తం తాగిన బీఆర్‌ఎస్ నాయకులు ఇవ్వాళ రైతుల గురించి మాట్లాడితే రైతులు ఉరికించి కొడుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్యం వచ్చాక రాష్ట ముఖ్యమంత్రి అలోచన తో పౌర సరఫరాల మంత్రి పర్యవేక్షణలో కొనుగోలు పారదర్శంగా అవినీతి కి అవకాశం లేకుండా జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి గురించి ఏనాడు అయినా బిజెపి ఎందుకు స్పందిందని, కేంద్రమంత్రులు వచ్చి కితాబు ఇచ్చారని ఎద్దవా చేశారు. మేడిగడ్డ అవినీతి లో బిజెపి, బీఆర్‌ఎస్ పార్టీల ప్రమేయం ఉందన్నారు. ప్రభుత్యం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని, ప్రజాఅభివృద్ధికి ఆటంకంగా మారాయని, రైతు రుణమాఫీ చేశాక కేటీఆర్, కిషన్ రెడ్డి క్షమాపణలకు సిద్దంగా ఉండాలని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వ ఆలోచన చేస్తోందన్నారు. రైతును రాజును చేసింది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. పట్టాభద్రుల ఎన్నికల్లో బిజెపి, బీఆర్‌ఎస్‌కు ఓటు అడిగే నైతికత లేదన్నారు. నిరుద్యోగుల ఉసురుతో బీఆర్‌ఎస్ పార్టీ ఆగమైందన్నారు. త్వరలో తెలంగాణ లో రైతు రాజ్యంకు పునాది పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పది ఏళ్లు అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మల్లన్న గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కోరం కనకయ్య



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 19 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గార్లమండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశం లో ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఉప ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గార్లలోని కృష్ణతర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న బ్యాలెట్ పత్రం లో క్రమసంఖ్య 2 నెంబర్ గ్రాడ్యుయేట్స్ అందరూ 1 నెంబర్ ప్రాధాన్యత ఇవ్వలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధనియకుల రామారావు, పి ఏ సి ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,జడ్పీటీసి ఝాన్సీ, ఎంపీపీ బట్టు నాగరాజు,జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, మహబూబాద్ జిల్లా నాయకులుకట్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, మాజీ ఎంపీపీ వెంకట్ లాల్,సీనియర్ నాయకులు మండా రాము, శీలంశెట్టి ప్రవీణ్, చిలకబాబు, పాష, మోతిలాల్, హతిరం, ఈర్య, వీరస్వామి, లింగస్వామి, వెంకన్న, బోస్, హరి, మాణిక్యరావు, వెంకటేశ్వర్లు, గుడిచుట్లానవీన్ యాదవ్ టిపిసిసి సోషల్ మీడియా గార్లమండల కోఆర్డినేటర్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నృత్యంలో రాష్ట్రస్థాయి బహుమతి అందుకున్న దారం మన్వితరాజ్



**స్టేషన్ ఘన్పూర్ , మే 19 (జనం సాక్షి) :** శ్రీ చంద్ర కళా నిలయం శిల్పారామం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించి నటువంటి నృత్యంజలి-2024 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన దారం రాజు- మౌనశ్రీ దంప తుల కూతురు దారం మన్విత రాజ్ రాష్ట్ర స్థాయిలో మెమొంటోతో పాటు సర్టిఫికెట్ అందుకున్నారు. చంద్ర కళా నిలయం, శిల్పారామం వారిసంయుక్త ఆధ్వర్యం లో ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించినటువం టి నృత్యంజలి-2024 కార్యక్రమం లో భాగంగా గురు సంతోష్ పెరుమాండ్ల ఆధ్వర్యంలో 86 మంది విద్యార్థులచే పేరిణి,ఆంధ్రనాట్యప్రదర్శన అద్భుతంగా నిర్వహించారు. అందులో భాగంగా స్టేషన్ ఘన్పూర్ చెందిన 25 మంది విద్యార్థులు శ్రీ చంద్ర కళా నిలయం వారు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం నేర్చుకున్న మొదటిఅంశాన్ని (మూషిక వాహన సాంగ్) ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి న మయూరి ఆర్ట్స్ అధినేత శ్రీమతి మయూరి రాధా చేతులమీదుగా దారం మన్విత రాజ్ తోపాటు కాసాని చర్విక, బాలగాని వంశిక లకు సర్టిఫికేట్, మెమొంటో అందించారు. ఈ కార్యక్రమంలో జనగామ, ఆలేరు , బచ్చన్నపేట, స్టేషన్ ఘనపూర్ చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. నృత్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారుల ను పలువురు అభినం దించారు.

# బీసీ గురుకుల జూనియర్ కాలేజీల ప్రవేశపరీక్ష ఫలితాలు వెల్లడి

- సీట్ల భర్తీ ప్రక్రియ ఈనెల 20 నుంచి ప్రారంభం
- తెలంగాణ మహాత్మా జ్యోతిబా పులే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు



### అందుబాటులో ఉన్న సీట్లు

ఎంపిసీలో 8624, బైపిసిలో 6463, ఎంఇసిలో 484, సిఇసిలో 2676, హెచ్ ఇసిలో 229 సీట్లు, ఒకేషనల్ కోర్సులు 273 సీట్లు. ఇందులో బాలికల కోసం 9841, బాలుర కోసం 8635, ఒకేషనల్ కోర్సులు 273 సీట్లు

**హైదరాబాద్, మే 19 (జనంసాక్షి) :** తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను ఆన్ లైన్ https://mjpabcwreis.cgg.gov.inలో అందు బాటులో ఉంచామని తెలంగాణ మహాత్మా జ్యోతిబా ఫులే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాల్లో ఏప్రిల్ 28న నిర్వహించిన ప్రవేశ పరీక్ష లో మెరిట్ సాధించిన విద్యార్థులు తమకు అలాట్ చేసిన కాలేజీల్లో ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ లోగా రిపోర్ట్ చేయాలని సైదులు గారు పేర్కొన్నారు. బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఎంపిసీలో 8624, బైపిసిలో 6463, ఎంఇసిలో 484, సిఇ సిలో 2676, హెచ్ ఇ సిలో 229 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇందులో బాలికల కోసం 9841, బాలుర కోసం 8635 కేటాయించగా, ప్రత్యేకంగా వృత్తి విద్యా కోర్సులు - అగ్రికల్చర్, క్రాప్ ప్రొడక్షన్ (ఏసీపీ)లో 19 సీట్లు, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ (సీజీటీ) 11 సీట్లు, కంప్యూటర్ గ్రాఫిక్స్, యానిమేషన్ (సీజీఏ)లో 35 సీట్లు, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టీ) 76 సీట్లు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీహెచ్‌డబ్ల్యూ)లో 92 సీట్లు, ఫిజియోథెరపీ (పీటీ)లో 12 సీట్లు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ (పీఎస్‌టీటీ)లో 9 సీట్లు, టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (టీఅండ్ హెచ్)లో 19 సీట్లు కలిపి మొత్తం 273 సీట్లు భర్తీ చేస్తామన్నారు. బీసీ గురుకుల జూనియర్ కాలేజీ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులందరూ వెబ్ సైట్ లో తమ ఫలితాలు సరిచూసుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య అందించే లక్ష్యంతో పనిచేస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని అందుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు.

# వైద్యురాలి నిర్లక్ష్యం ఖరీదు నాలుగు లక్షలు !

- డెలివరీ కోసం వచ్చిన మహిళ మృతి
- వైద్యం వికటించడంతో మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ
- అందుబాటులో లేని లేడీ డాక్టర్








**ఆర్మూర్, మే 10 ( జనం సాక్షి):** ఆర్మూర్ పట్టణంలో వైద్యురాలు నిర్వాకం వల్ల బాలింత మృతి చెందిన ఘటన ప్రాంత ప్రజలను వారం రోజుల ఒక్కసారిగా హడలెత్తించింది. బాలింత మృతితో బాధిత బంధువులు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నానా హంగామా చేశారు. బాలింత మృతికి కారణమైన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్న బాధిత బంధువులు ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు.బాలింత మృతికి డాక్టర్ల అసోసియేషన్ ఓ నిండు ప్రాణానికి నాలుగు లక్షలకు వెలకట్టి ముడుపులు చెల్లించినట్లు దుమారం రేపుతుంది. అసలు ఏం జరిగింది. పట్టణంలోని శ్రీ తిరుమల హాస్పిటల్లో పిట్ల సుమలత(25) అనే బాలింత వైద్యురాలు శ్రీదేవి వడ్లమూడి నిర్వాకం వల్ల వారం రోజుల క్రింద ప్రాణాలను కోల్పోయింది. వైద్యురాలు సుమలత ఆరోగ్యం బాగాలేదని నార్మల్ డెలివరీ కాకుండా సర్జరీ చేసి డెలివరీ చేయాలని చెప్పడంతో బంధువులు సరేనన్నారు.మగ బిడ్డ పిల్లల ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బాధితురాలు కడుపులో మంటగా ఉందని చెప్పగా వైద్యురాలు అనస్తేషియా డాక్టర్ ని కాదని తానే మత్తుమందు ఇవ్వడంతో మృతురాలు హార్ట్ బీట్ పెరిగి గుండెపోటుతో చనిపోయిందని మృతి రాలి బంధువులు ఆరోపించారు.

### పోలీసులది ప్రేక్షక పాత్రే..

శ్రీ తిరుమల ఆసుపత్రిలో బాలింత మృతి చెందిందని తెలియగానే అదే రోజు అర్ధరాత్రి నుండే అవాంఛనీయ ఘటన జరగకుండా పోలీసులు హాస్పిటల్ ముందు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతి చెందిన నిండు ప్రాణానికి సరైన న్యాయం చేయాలంటూ పోలీసుల ముందే రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యులు, డాక్టర్ అసోసియేషన్ సభ్యుల మధ్య రాజీ కుదరక వారు వెళుతున్న వాహనాన్ని ఆపి నాన రభస చేశారు. అదే సమయంలో ఏసిపి, సీఐ, ఇద్దరు ఎస్ఐలు, మహిళా కానిస్టేబుళ్లు ఎటువంటి వాగ్వాదం చోటు చేసుకోకుండా పనిచేశారు.ఓ నిండు బాలింత ప్రవేట్ హాస్పిటల్ లో ప్రాణం కోల్పోయిన పోలీసులది కూడా ప్రేక్షక పాత్రే అయినట్లు కనిపిస్తుంది.ఇట్టి విషయంలో బాధిత కుటుంబ సభ్యుల నుండి ఎటువంటి ఫిర్యాదు రాకపోవడం, నాలుగు లక్షల రూపాయలకు డాక్టర్లు ఓ నిండు ప్రాణానికి వెలకట్టడం కారణంగా నిలుస్తున్నాయని పలువురు అనుకుంటున్నారు.పోలీసులు గట్టి బందోబస్తు మాట సరైనదేనైనా, ఓ నిండు ప్రాణం కళ్ళ ముందు కోల్పోయిన దానిపై నిజనిజాలు తీర్చాల్సిన బాధ్యత ఎవరు తీసుకోవాలని అనేది ప్రశ్నగా మిగిలింది.

### అందుబాటులోకి రాని లేడీ డాక్టర్

శ్రీ తిరుమల హాస్పిటల్ డాక్టర్ శ్రీదేవి బాలింత మృతి ఘటన తర్వాత అందుబాటులోకి రాకపోవడం కొసమెరుపు.ఈ ఘటన నిర్వాకంపై ప్రాంత ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. వరుసగా పలుమార్లు వెళ్లి అడిగిన డాక్టర్ లేదనే సమాధానం చెప్పడం జరిగింది.మరి ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు ఎవరు బాధ్యత వహిస్తున్నారో తెలియ రాలేదు. తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతి అన్నట్లుగా ఆ లేడీ డాక్టర్ తీరు పలువురిని ఆశ్చర్యపరుస్తుంది.

### పోస్టుమార్టం చేస్తే ఏమైందో తెలిసేది

శ్రీ తిరుమల హాస్పిటల్ లో గర్భిణి మృతికి ప్రాథమిక విచారణ చేసి అట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్ తెలిపారు.సాధారణ నొప్పి ఇంజక్షన్ ఇస్తే ఎలా చనిపోయిందని అడగగా పోస్టుమార్టం చేస్తే నిజా నిజాలు ఏమిటో తెలిసేవని వారు చెప్పారు.సంబంధిత డాక్టర్ కాకుండా స్టాఫ్ నర్స్ ఇంజక్షన్ ఇచ్చారని బంధువులు ఆరోపించాలని అడుగగా హాస్పిటల్ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకోవాలని వివరణ ఇచ్చారు.



- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370